
ఆంధ్రజ్యోతి

www.andhrajyothy.com



నిజామాబాద్


20 బుధవారం 9 ఆగస్టు 2017



పోచంపాడుకు..
సీఎం రాక నేడే

- రాత్రి 9గంటలకు పోచంపాడు చేరుకోనున్న సీఎం కేసీఆర్
- సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి నుంచి నేరుగా గెస్ట్‌హౌస్‌కు రానున్న ముఖ్యమంత్రి
- హడావిడిగా ఏర్పాట్లు చేస్తున్న జిల్లా అధికారులు
- సీఎం బస కోసం ఎస్సారెస్పీ గెస్ట్‌హౌస్ ముస్తాబు
- పోలీస్ బందోబస్తు ఏర్పాటు

7



ఎస్సారెస్పీ వద్ద సభాస్థలిలో సిద్ధమవుతున్న వేదిక

ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు బుధవారం రాత్రే జిల్లాకు చేరుకోనున్నారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని ఫాంహౌస్ నుంచి రోడ్డు మార్గం ద్వారా రాత్రి 9గంటలలోపు ఎస్సారెస్పీ అతిథి గృహానికి చేరుకోనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ మేరకు అధికారులు హడావిడిగా ఏర్పాట్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి బస కోసం గెస్ట్‌హౌస్‌ను ముస్తాబు చేస్తున్నారు. ఆ ప్రాంతంలోని అన్ని రోడ్లు, పరిసరాల ను చదును చేస్తున్నారు. పోలీసు బందోబస్తును సైతం కట్టుదిట్టం చేశారు. కాగా.. గురువారం బహిరంగ సభ ముగియగానే సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్‌లో నేరుగా హైదరాబాద్‌కు వెళ్లి.. అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉంది. ఈనెల 11న ఉప రాష్ట్రపతిగా వెంకయ్య నాయుడు బాధ్యతలు స్వీకరించనుండడంతో ఆ కార్యక్రమానికి సీఎం హాజరవుతారని అధికార వర్గాలు తెలిపారు.



పోచంపాడు వద్ద సభా స్థలిలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

సీఎం సభకు భారీ కసరత్తు

- జిల్లాలోనే మకాం వేసిన మంత్రులు ఈటల, పోచారం
- దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అమాత్యులు
- జన సమీకరణపైనే దృష్టి
- నియోజకర్గాల వారీగా ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం -7వ పేజీలో

ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని అయిన శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకం ప్రారంభోత్సవంలో భాగంగా రేపు (గురువారం) పోచంపాడ్ వద్ద నిర్వహించతలపెట్టిన సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభ విజయవంతం కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు భారీ కసరత్తు చేస్తున్నారు. మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి జిల్లాలోనే మకాం వేసి ఏర్పాట్లను పర్యవే క్షిస్తున్నారు. ప్రాజెక్టు పరిధిలోని నియోజకవర్గాల నుంచి భారీ జనసమీకర ణకు ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ మండలాలవారీగా శ్రేణులకు బాధ్యతలు అప్పజెప్పారు. మొత్తంగా సభ విజయవంతం కోసం ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని నేతలంతా సమన్వయంతో పనిచేస్తున్నారు.

దుఃఖ సాగరం



20

నీరు లేక బోసిపోతున్న శ్రీరాంసాగర్ జలాశయం

- ఇప్పటి వరకు వచ్చింది ఒక్క టీఎంసీ మాత్రమే
- మహారాష్ట్రలో వర్షాభావ పరిస్థితులే కారణం
- వరి తడులకు నీటికోసం ఎదురుచూస్తున్న రైతులు
- అదును దాటుతోందని అన్నదాతల ఆందోళన

రాష్ట్రంలోనే..
నెంబర్ వన్

- మూడో విడత హరితహారంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచిన జిల్లా
- మంగళవారం కలెక్టర్ల వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పీ సింగ్
- 80శాతం మొక్కలు నాటి మొదటి స్థానంలో నిలిచినట్టు వెల్లడి
- హర్షం వ్యక్తం చేసిన జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు

20

హరిత హారం

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందిస్తాం

● జుక్కల్ నియోజకవర్గ ఏడీఈ శ్రీనివాస్‌గౌడ్

వ్యవసాయ రంగానికి యాసంగిలో 24 గంటల విద్యుత్‌ను అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జుక్కల్ నియోజకవర్గ ఏడీఈ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. నియోజకవర్గంలోని 6 మండలాల్లో 19వేల 310 వ్యవసాయ రంగ కనెక్షన్లు ఉన్నాయి. ఈ కనెక్షన్లకు యాసంగి నుంచి త్రీఫేజ్ విద్యుత్‌ను 24 గంటల పాటు అందించేందుకు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. దారిద్ర్య రేఖ కింద ఉన్న కుటుంబాలకు రూ.125లకే విద్యుత్ మీటరును అందిస్తున్నామని మంగళవారం 'ఆంధ్రజ్యోతి' కి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఏడీఈ పేర్కొన్నారు.



ఆంధ్రజ్యోతి: వ్యవసాయ రంగానికి 24గంటల పాటు త్రీఫేజ్ కరెంటును ఎప్పటి నుంచి అమలు చేస్తున్నారు?

ఏడీఈ : వ్యవసాయ రంగానికి వచ్చే యాసంగిలో 24 గంటల పాటు విద్యుత్‌ను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. 6 మండలాల్లో 19,310 వ్యవసాయ రంగ కనెక్షన్లు ఉన్నాయి.

ఆంధ్రజ్యోతి: ప్రస్తుతం వ్యవసాయ రంగానికి ఎన్ని గంటల పాటు త్రీఫేజ్ విద్యుత్ నందిస్తున్నారు.?

ఏడీఈ : వ్యవసాయ రంగానికి ప్రస్తుతం 12 గంటల పాటు త్రీఫేజ్ విద్యుత్‌నందిస్తున్నాం. ఉదయం 9 గంటలు, రాత్రి 3 గంటల పాటు విద్యుత్‌నందిస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలో ఎన్ని మండలాలు ఉన్నాయి? ఈ మండలాలలో దారిద్ర్యరేఖకు కింద ఉన్న కుటుంబాలకు రూ.125కు ఎంత మందికి విద్యుత్ కనెక్షన్ అందించారు?

ఏడీఈ : నియోజకవర్గంలోని నిజాంసాగర్, పిట్లం, జుక్కల్, పెద్ద కొడప్గల్, బిచ్కుంద, మద్నూర్ మండలాల్లో ఇప్పటివరకు 1,388 మంది నిరుపేదలు విద్యుత్ కనెక్షన్ కోసం రూ.125 చెల్లించి దరఖాస్తు చేసు కున్నారు. ఈ పథకం ఈ నెల 15వ తేదీ వరకు అమలులో ఉంటుంది.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలో వ్యవసాయ రంగానికి ఎంత మంది విద్యుత్ కనెక్షన్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు?. ఎంతమందికి కనెక్షన్లు ఇచ్చారు?

ఏడీఈ : నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 879 మంది రైతులు దరఖాస్తు చేసుకోగా, 509 మంది రైతులకు కనెక్షన్లు ఇచ్చాం. మరో 370 మందికి కనెక్షన్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాం.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలోని ఆరు మండలాలలో విద్యుత్ అక్రమ కనెక్షన్లు ఎన్ని ఉన్నాయి? ఎన్నింటిని పరిష్కరించారు?

ఏడీఈ : నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 10వేల అక్రమ కనెక్షన్లు ఉన్నాయి. ఇప్పటి వరకు 2వేల కనెక్షన్లను రెగ్యూలరైజ్ చేశాం. మరో 8వేల కనెక్షన్లు రెగ్యూలర్ చేయాల్సి ఉంది.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గ పరిధిలో ఉన్న 22, 33/11కేవీ సబ్‌స్టేషన్‌లలో ఎక్కడెక్కడ పవర్ ట్రాన్స్‌ఫార్మర్‌లను బిగించారు?

ఏడీఈ : నియోజకవర్గంలోని 22 సబ్ స్టేషన్‌లకు గాను నిజాంసాగర్ మండలంలో అచ్చంపేట, మల్లూర్, 33/11కేవీ సబ్ స్టేషన్‌లలో 3.5ఎంవీఏలను బిగించాం.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలో సిబ్బంది కొరత ఏమైనా ఉందా? నియోజకవర్గంలోని గ్రామాల్లో ఎంత మంది విలేజ్ వర్కర్లను నియమించారు?

ఏడీఈ : నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఏఎల్ఎం, జేఎల్ఎం పోస్టులు 50 ఖాళీగా ఉన్నాయి. ప్రస్తుతం నియోజకవర్గంలోని గ్రామాల్లో 26 మంది విలేజ్ వర్కర్లను నియమించడం జరిగింది.

ఆంధ్రజ్యోతి: నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో లోవోల్టేజీ సమస్యలు ఉన్నాయా? లోవోల్టేజీ సమస్యల నివారణకు చర్యలు చేపట్టారా?

ఏడీఈ : నియోజకవర్గంలోని 22 సబ్‌స్టేషన్‌లలో లోవోల్టేజీ సమస్య నివారణకు 1.2 ఐఎంవీఏఆర్‌లను ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గంలోని ఏ సబ్‌స్టేషన్‌లలో కూడా లోవోల్టేజి సమస్య లేదు.

- నిజాంసాగర్

నిజాంసాగర్‌పైనే అన్నదాత ఆశలు!

❖ నీరు లేక వెలవెలబోతున్న నిజాంసాగర్ ప్రాజెక్టు

ప్రాజెక్ట్ వాచ్



నిజాంసాగర్ ప్రాజెక్టు

నిజాంసాగర్: ఖరీఫ్ సీజన్ మరో నెల రోజుల్లోగా ముగియనుండడంతో వరుణుడు కరుణించక వర్షపు మబ్బులు ముఖం చాటేశాయి. దీంతో నిజాంసాగర్ ప్రాజెక్టును నమ్ముకున్న అన్నదాతలకు నిరాశ ఎదురవుతోంది. యాసంగిలో పుష్కలంగా సిరులు పండించుకున్న రైతాంగానికి ఈ యేడాది కన్నీరే మిగులుతుందేనేమోనని నిరాశకు లోనవుతున్నారు. ఖరీఫ్ సీజన్ చివరి మాసంలోలైనా వర్షాలు కురవకపోతే తమ భవితవ్యం ప్రశ్నార్థకంగానే మిగులుతోందని అన్నదాతలు ఆవేదన చెందుతున్నారు. ఉభయ జిల్లాల వరప్రదాయిని అయిన నిజాంసాగర్ గత సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో కురిసిన భారీ వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టులో పూర్తినీటి సామర్థ్యం చేరుకుని, ఎగువ ప్రాంతాల నుంచి అధికంగా వచ్చిన వరద నీటిని మంజీరా నదిలోకి దా దాపు 75టీఎంసీల నీటిని విడుదల చేశారు. యాసంగిలో ఎన్నడు లేని విధంగా నిజాం సాగర్ ప్రాజెక్టు ఆయకట్టు అయిన బాల్కొండ చివరి ఆయ కట్టు వరకు 2లక్షల 8వేల ఎకరాలకు సాగు నీటిని అందించారు. యాసంగిలో ఆయకట్టు రైతాంగం సిరులు పండించుకుని అధిక దిగుబడులు సాధించారు. రైతంగానికి సెప్టెంబరు, అక్టోబరు మాసాలు కలిసి రావడంతో నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి 14 టీఎంసీల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం నిండుగా ఉండాల్సిన ప్రాజెక్టు అడుగంటిన సామర్థ్యంతో బోసిపోతోంది. ప్రస్తుతం నిజాంసాగర్ ప్రాజెక్టులో 1405 అడుగులకు గాను 1380.20అడుగుల నీటి సామర్థ్యం కలిగి ప్రస్తుతం 1.331టీఎంసీల నీ టి నిల్వ ఉంది. నిజాంసాగర్ బ్యా లెన్సింగ్ రిజర్వాయర్ సింగూరు ఎగువ ప్రాంతంలో కూడా వర్షాలు కురవకపోవడం గమనార్హం. ఆ ప్రాజెక్టులో గత సంవత్సరం సెప్టెంబరు, అక్టోబరు మాసాల్లో కురిసిన భారీ వర్షాలకు పూర్తి నీటి నిల్వలు చేరాయి. ప్రస్తుతం సింగూరు ప్రాజెక్టులో 29టీఎంసీలకు గాను 17.753టిఎంసీల నీరు నిల్వ ఉంది. ఆ ప్రాజెక్టు నుంచి ఆందోల్ నియోజకవర్గానికి 75వేల ఎకరాలకు సాగు నీటిని అందిస్తున్నారు.

బ్యాంకులకు వరుస సెలవులు

● 20 రోజుల వ్యవధిలో వారం రోజుల పాటు ● ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు

● అలాగే 25 నుంచి 27 వరకు ● ఆందోళనలో ఖతాదారులు, డిపాజిటర్లు

నందిపేట: బ్యాంకులకు ఈ నెలలో వరుసగా సెలవులు వస్తున్నాయి. కేవలం 20 రోజుల వ్యవధిలోనే రెండు విడుతల్లో సుమారు వారం రోజుల పాటు వరుస సెలవులు రానున్నాయి. సాధారణంగా బ్యాంకులకు వరుసగా రెండు రోజుల పాటు మాత్రమే సెలవులు వస్తాయి. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే మూడో రోజు సెలవు వస్తుంది. ఆర్‌బీఐ బ్యాంకులకు రెండు రోజులకు మించి వరుస సెలవులు రాకుండా చూస్తుంది. కాని ఈ నెలలో 20 రోజుల వ్యవధిలో ఒక విడతలో నాలుగు రోజుల పాటు, మరో విడతలో మూడు రోజుల పాటు బ్యాంకులకు సెలవులు రావడంతో ఖాతాదారులు, డిపాజిటర్లు ముఖ్యంగా వ్యాపారస్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ నెల 12 నుంచి 15 వరకు నాలుగు రోజుల పాటు వరుస సెలవులు వసున్నాయి. బ్యాంకులకు ప్రతీ నెలలో రెండవ, నాలుగవ శని వారాలకు సెలవు. దీని ప్రకారం ఈ నెల 12వ తేదీన రెండో శనివారం కనుక సెలవు. 13న ఆదివారం, 14న కృష్ణాష్టమి, 15న పంద్రాగస్టు. కనుక వరుసగా నాలుగు రోజుల పాటు బ్యాంకులకు సెలవే. గతంలో కృష్ణాష్టమి రోజున బ్యాంకులు పని చేసినప్పటికీ గత ఏడాది ఉద్యోగ సంఘాల వినతి మేరకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించింది. అలాగే ఈ సంవత్సరం సైతం ఈ నెల 14న సెలవు ఇవ్వనున్నట్లు సమాచారం. దీని వలన ఈ నెల 12 నుంచి 15వ తేదీ వరకు వరుసగా నాలుగు రోజుల పాటు బ్యాంకులు మూసి ఉంచనున్నారు. అలాగే ఈ నెల 25 నుంచి 27వ తేదీ వరకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు ఉన్నాయి. ఈ నెల 25వ తేదీన వినాయక చవితి, 26న నాలుగవ ఆదివారం, 27న సండే. దీంతో మూడు రోజుల పాటు బ్యాంకులకు సెలవే. 20 రోజుల వ్యవధిలో సుమారు వారం రోజుల పాటు సెలవులు రావడంతో ఖాతాదారులు ఇబ్బందులు ఎదుర్కొక తప్పదు. అసలే పెద్ద నోట్ల రద్దుతో ఏఈఎంలు పని చేయడం లేదు. పని చేసే చోట పరిమితికి మించి నగదు నిల్వలు ఉండడం లేదు. అలాగే బ్యాంకుల్లో సైతం సరిపడా నగదు ఇవ్వక రైతులు, వ్యాపారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వారం రోజుల పాటు సెలవులు రావడంతో ఖాతాదారులు పరిస్థితి ఏలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుత పరిస్థితులను అధ్యయనం చేసి ఏటీఎంలలో సరిపడా నగదు నిల్వలు ఉంచాలని, అవి సక్రమంగా పని చేసేలా బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.



నందిపేటలోని ఆంధ్రాబ్యాంకు

ఆడపిల్లకు ఒడి బియ్యం పోయడంలో ఆంతర్యం

ఆధ్యాత్మికం



భార్గవ చార్యులు
వేదపండితులు

ప్రతి ఇంట్లో ఆడపిల్లలకు ఒడి బియ్యం పోసే సంప్రదాయం హిందూ సంప్రదాయంలో అనాథిగా వస్తోంది. అత్తాగారింట్లో ఎన్ని అదృష్టాలు, భోగభాగ్యాలు ఉన్న భర్త ఎంత ప్రేమగా చూసుకున్నా పుట్టింటి మీద మమకారం ఆడపిల్లకు ఉంటుంది. ఆడపిల్ల చీరలు, నగదు, ధనం, దీవేనలు, ప్రేమకోరుకుంటుంది. అందుకే మంగళపరమైనవన్ని ఇచ్చి పంపించే ఒడి బియ్యం సంప్రదాయం అనాథిగా ఆచారంగా వస్తోంది. ఈ ఆచారం వల్ల పెళ్లి అయిన తర్వాత ఆడపిల్ల పుట్టింటి మరచిపోకుండా ఇద్దరి అనుబంధాన్ని ఒడిబియ్య సంప్రదాయం కొనసాగిస్తుంది.

-నిజామాబాద్ కల్చరల్

11వ పీఆర్సీని అమలు చేయాలి

● జంగం అశోక్, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



11వ పీఆర్సీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. ఏకీకృత సర్వీస్ రూల్స్‌ను సాధించిన నేపథ్యంలో ఉపాధ్యాయులకు ఫ్యానల్‌గ్రేడ్ ప్రదానోపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్లుగా పదోన్నతులు కల్పించాలి. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి.

-ఆర్మూర్

విద్యుదాఘాతంతో మహిళా రైతు మృతి


గంగు మృతదేహం

నందిపేట: మండలంలోని మారంపల్లి గ్రామ శివారులో మంగళవారం విద్యుదాఘాతంతో గజం అలియాస్ పెర్కిట్ గంగు (56) అనే మహిళా రైతు మృతిచెందింది. గంగు తన కుమారుడు రాజేందర్‌తో కలిసి పొలానికి వెళ్లి, సోయా పంటలో కలుపు తీస్తూ, మూత్ర విసర్జన కోసం పక్కకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృతిచెందింది. పక్క పొలాలకు చెందిన రైతు అడవి పందుల బెడద నుంచి మొక్కజొన్న, పసుపు పంటను కాపాడుకునేందుకు విద్యుత్ తీగెలను అమర్చాడని, తోటి రైతులకు సమాచారం ఇవ్వకపోడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

అమరుల స్ఫూర్తి యాత్రను విజయవంతం చేయాలి


● 11, 12న ఉమ్మడి జిల్లాలో ప్రొ. కోదండరాం పర్యటన ● జేఏసీ జిల్లా చైర్మన్ గోపాల్‌శర్మ


మాట్లాడుతున్న జేఏసీ చైర్మన్ గోపాల్‌శర్మ

ఇందూరు: రాష్ట్ర ప్రభుత్వ అవినీతిని ఎండగట్టేందుకు, అమరుల ఆశయ సాధన కోసం ఈ నెల 11, 12 తేదీల్లో ఉమ్మడి జిల్లాల్లో తెలంగాణ జేఏసీ రాష్ట్ర చైర్మన్ ప్రొ.కోదండరాం ఆధ్వర్యంలో తలపెట్టిన నాలుగో విడత అమరుల స్ఫూర్తి యాత్రను జయప్రదం చేయాలని జేఏసీ జిల్లా చైర్మన్ గోపాల్ శర్మ పిలుపునిచ్చారు. జేఏసీ జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, కేసీఆర్ కుటుంబపాలన సాగిస్తూ, సంక్షేమ పథకాల పేరిట లక్షల కోట్లు అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలకు వాస్తవాలను తెలియజేసేందుకు ఈ నెల 11న ప్రొఫెసర్ కోదండరాం కామారెడ్డి జిల్లా భిక్కనూరు నుంచి కార్ ర్యాలీ ద్వారా కామారెడ్డి చేరుకుని, స్థానికంగా బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు. అక్కడి నుంచి తాడ్వాయి, లింగంపేట్, ఎల్లారెడ్డి మండలాల మీదుగా బాన్సువాడ చేరుకుని సాయంత్రం నాలుగు గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు. 12న బీర్కూర్, పొతంగల్ కోటగిరి, వర్ని మండలాల మీదుగా బోధన్‌కు చేరుకుని స్థానికంగా బహిరంగ సభలో ప్రసంగిస్తారన్నారు. అక్కడినుంచి వివిధ మండలాల్లో పర్యటించి జాన్కంపేట్ మీదుగా నిజామాబాద్ చేరుకుని, కలెక్టరేట్ వద్ద జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారని వివరించారు. ఇందులో ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు, ప్రజాధనంతో అవినీతికి పాల్పడుతున్న తీరును వివరిస్తారని చెప్పారు. ప్రభుత్వంలోని ప్రజాప్రతినిధులుగా ఉన్నవారి అవినీతిని ప్రశ్నిస్తే పోలీస్‌లతో దాడులు సాగిస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబం ల్యాండ్, సాండ్ మాఫియాలకు పాల్పడుతుందని ఆరోపించారు. నేరెళ్ల ఘటనలో పోలీస్‌లు సీఎం కుమారుడు, మంత్రి కేటీఆర్ చేతిలో కీలుబొమ్మలుగా మారి, ఇసుక మాఫియాను అడ్డుకుంటున్నవారిని చితకబాదుతున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరంకుశ పాలన సాగిస్తున్నారా! అనిపిస్తుందన్నారు. నేరెళ్ల ఘటనపై న్యాయవిచారణ జరిపి, దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రతినిధులు భాస్కర్, ఎడ్ల రాము, ఎనిశెట్టి శంకర్, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు స్కూల్ బస్సులట!

● ఆదేశాలిచ్చిన జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారులు


డీటీవో ఇచ్చిన లెటర్

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

పోచంపాడ్ వద్ద ఈ నెల 10న జరుగనున్న సీఎం సభకు పాఠశాల బస్సులను పంపించాలని జిల్లా రవాణా శాఖ అధికారులు ఆదేశించారు. సీఎం కేసీఆర్ వరద కాలువ వద్ద పైలాన్‌ను ఆవిష్కరిస్తున్నందున ఈ బస్సులను పంపించాలని డీటీవో వెంకటేశ్వర్‌రెడ్డి కోరారు. జిల్లాలోని ఆయా పాఠశాలల యాజమాన్యాలు బస్సులనిచ్చి సహకరించాలని కోరారు. అన్ని పాఠశాలల యాజమాన్యాలు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు నిజామాబాద్ పాలిటెక్నిక్ గ్రౌండ్‌కు బస్సులను పంపించాలని కోరారు. ఈ బస్సులకు కావాల్సిన డీజిల్, డ్రైవర్, క్లీనర్ భత్యాలను శాఖ ద్వారానే అందిస్తామన్నారు. బస్సులను పంపి సహకరించాలని ఆయన కోరారు.

సాంఘిక సంక్షేమ గురుకులంలో బహిర్గతమైన అక్రమాలు

● ఇద్దరు అధికారుల సస్పెన్షన్ ● విధుల నుంచి ఒకరి తొలగింపు

ఆర్మూర్: స్థానిక సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో అక్రమాలు బహిర్గతమయ్యాయి. విజిలెన్స్ అధికారులు శనివారం తనిఖీలు చేసి అధికారుల అక్రమాల నివేదికను సమర్పించడంతో గురుకుల పాఠశాలల కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మరొకరిని విధులనుంచి తొలగించారు. 5వ తేదీన నలుగురు విద్యార్థులు మాత్రమే రాగా, అర కిలో కారం వాడినట్లు తేలింది. అంతేగాక వచ్చిన పిల్లలను 12వ తేదీ వరకు పాఠశాలకు రావద్దని తిప్పిపంపారు. ఇదేగాకుండా పలు అక్రమాలు జరిగినట్లు గుర్తించారు. దీంతో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేశారు. గతంలో అక్రమాలు జరిగినట్లు తేలినా చర్యలు తీసుకోకపోవడంతో ఇన్‌చార్జి ఆర్‌సీవోను సస్పెండ్ చేశారు. కేర్‌టేకర్‌ను విధుల నుంచి తొలగించారు. సుద్దపల్లి గరుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌కు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా, కంజెర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌కు ఆర్‌సీవోగా అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఇసుక తవ్వకాలకు అనుమతించొద్దు

● నాళేశ్వర్ గ్రామస్థుల ధర్నా


ధర్నా నిర్వహిస్తున్న నాళేశ్వర్ గ్రామస్థులు

నవీపేట: మండలంలోని నాళేశ్వర్ నుంచి ప్రభుత్వ అనుమతుల పేరిట ఇసుక తవ్వకాలకు అనుమతించొద్దంటూ మంగళవారం గ్రామస్థులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎం.నర్సింగరావు మాట్లాడుతూ, మూడు నెలల కిందట కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజ్ 21 పనులకు సంబంధించి సుమారు రెండున్నర నెలల పాటు గ్రామ శివారులోని ఎస్సారెస్పీ భూముల నుంచి పెద్దఎత్తున ఇసుక తరలించారని, దీంతో పరిసర ప్రాంతాల్లోని సుమారు వందకుపైగా బోర్లు ఎత్తిపోయాయన్నారు. భారీ వాహనాల్లో ఇసుకను తరలించడంతో నాళేశ్వర్‌తోపాటు సమీప గ్రామాల్లోని రోడ్లు పూర్తిగా ధ్వంసమయ్యాయన్నారు. ఇటీవల బోధన్ నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో చేపట్టనున్న డబుల్ బెడ్‌రూం ఇళ్లకు సంబంధించిన కాంట్రాక్టర్ ఇసుక తవ్వకాలకు తమకు అనుమతులున్నాయని పేర్కొంటూ జేసీబీతో వచ్చారని, తాము అభ్యంతరం వ్యక్తం చేయడంతో వెనుదిరిగారన్నారు. అలాగే పదిహేను రోజుల కిందట డీ 50కాలువ ఆధునికీకరణ పనులకు ఇసుక కోసం వచ్చిన కాంట్రాక్టర్‌ను అడ్డగించామన్నారు. భవిష్యత్‌లో నాళేశ్వర్ శివారు నుంచి ఇసుక తవ్వకాలకు అనుమతించొద్దని తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ప్రత్యేక వాహనాల్లో నిజామాబాద్‌లో కలెక్టర్‌ను కలిసేందుకు తరలివెళ్లారు. మాజీ సర్పంచ్ టీ.సాయిరెడ్డి, కారడి లక్ష్మణ్, ఎం.హన్మాండ్లు, సురేష్, మల్లయ్య, పోతన్న, సతీష్, శ్రీనివాస్, భూమయ్య, పోశెట్టి, రవీందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


హలో..హలో..

ఆర్మూర్ పట్టణ అధికారుల ఫోన్ నెంబర్లు

కమిషనర్	9849904276	ఆర్వో	9849981964	ఏసీపీ	9440795404
మేనేజర్	9849981643	టీపీబీవో	9849370736	ఎస్‌హెచ్‌వో	9440795411
డీఈఈ	9849371147	ఏటీవో	8099867771	ఎస్సై	9440795434
ఎంఏఈ	9849981642	ఎస్‌టీవో	9866809387	ఎంపీడీవో	9849900107
టీపీవో	9849981642	సబ్ రిజిస్ట్రార్	9849031470	ఎంఈవో	9440899033

ఇంటర్వ్యూ

క్రమబద్ధీకరణ, ఇళ్ల పర్మిషన్‌లతో రూ.30 లక్షల ఆదాయం



దేవానంద్, టీపీబీవో, ఆర్మూర్

ఆంధ్రజ్యోతి: మున్సిపల్‌లో క్రమ బద్ధీకరణ ఎల్‌ఆర్‌ఎస్ ఇంటి పర్మినెంట్‌లకు ఈ ఎడాది ఎంత ఆదాయం వచ్చింది. ?

అధికారి: మున్సిపల్‌కు ఇంటి పర్మిషన్‌తో పాటు ఎల్‌ఆర్‌ఎస్‌కు ఇంటి పర్మిషన్‌తో పాటు ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా సుమారు 30లక్షల ఆదాయం వచ్చింది.

ఆంధ్రజ్యోతి: ఎల్‌ఆర్‌ఎస్‌కు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

అధికారి:గతంలో 33 ప్రభుత్వం గడువు పొడగింపుతో మరో 85 దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 118 దరఖాస్తులు వచ్చాయి.

ఆంధ్రజ్యోతి: 118 ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తులలో ఎన్ని పరిష్కరించారు. ?

అధికారి: ప్రస్తుతం 407 సర్వే నంబర్‌లోని 40 దరఖాస్తులు కోర్టు వివాదంలో ఉండటంతో ప్రక్కన పెట్టాం.

ఆంధ్రజ్యోతి : ఇంటి అనుమతి కోసం ఇప్పటి వరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయి?

అధికారి : ఇంటి అనుమతి కోసం ఈ ఏడాది 135 వరకు దరఖాస్తులు వచ్చాయి.

ఆంధ్రజ్యోతి : ఇంటి అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఎన్ని రోజులలో అనుమతి ఇస్తున్నారు.?

అధికారి: ఆన్‌లైన్ సిస్టం ద్వారా ఇంటి అనుమతికి దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న నెలలోపు అనుమతి ఇస్తున్నాం.

-ఆర్మూర్ అర్బన్

లెన్స్ స్టోరీ

వృథాగా వాటర్ ట్యాంక్



ఇరువై వార్డులోని బాలాజీ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న వీధిలో వృథాగా ఉన్న వాటర్ ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుకురావాలి. ట్యాంక్‌ను వినియోగంలోకి తీసుక వస్తే కాలనీలో నీటి సమస్యకు ఇబ్బందులు ఉండవని కాలనీ వాసులు కోరుతున్నారు. కనెక్షన్ లేకుండా ఉన్నందుకు కాలనీ వాసులు పక్క వీధి నుంచి నీటిని తీసుకురావలసి వస్తుంది.

-ఆర్మూర్ అర్బన్

హౌసింగ్‌బోర్డు కాలనీలో సమస్యల తిష్ఠ

జర దేఖో!!



ఇదీ.. మురుగు కాలువ దుస్థితి



నివాస గృహాల మధ్య నిలిచిన మురుగు నీరు

- అస్తవ్యస్తంగా మారిన మురికి కాలువ
- డ్రైనేజీ లేక ఇళ్ల మధ్య నిలిచిన మురికి నీరు
- గుంతలమయమైన బీటీ రోడ్డు
- 16 ఏళ్లుగా వసతులు కరువు
- పట్టించుకోని అధికారులు

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో సమస్యలు తిష్టవేశాయి. సుమారు 16సంవత్సరాల క్రితం ఏర్పాటైన హౌసింగ్ బోర్డు కాలనీలో మౌలిక వసతులు కరువయ్యాయి. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడంతో కొన్ని చోట్ల మురికి నీరు రోడ్డుపై ప్రవహించి కాలనీవాసులకు ఇబ్బందిగా మారింది. కాలనీలో మట్టిరోడ్డు గతి. చిన్నపాటి వర్షం కురిసిన బురదమాయంగా మారుతున్నాయి. గతంలో ఒక రోడ్డులో సీసీరోడ్డు వేయగా ప్రస్తుతం మరోక రోడ్డులో సీసీరోడ్డు వేశారు. మిగతావన్ని మట్టి రోడ్లె. గతంలో పలువురు నాయకులు కాలనీని సందర్శించి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినప్పటి నిధులు మంజూరు చేసిన దఖాలాలు లేవు. కాలనీలో అన్ని చోట్ల డ్రైనేజీలు లేకపోవడంతో మురికి నీరు ఇళ్ల మధ్య నిలిచి పందులకు ఆవాసంగా మారింది. కాలనీలో సుమారు 400 కుటుంబాలు నివాసముంటునప్పటికి కాలనీ అభివృద్ధి మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. బస్టాండ్ నుంచి కాలనీకి మూడు రోడ్లు ఉన్నప్పటికిక ఏ ఒక్క రోడ్డు సరిగా లేకపోవడంతో వాహనాదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. కాలనీకి వెళ్లేందుకు 15సంవత్సరాల క్రితం బీటీరోడ్డు వేశారు. ఆరోడ్డు గుంతలు పడి కంకర తేలి వాహనదారులకు నరకప్రాయంగా తయారైంది. జర్నలిస్టు కాలనీ మీదుగా హౌసింగ్ బోర్డు కాలనీకి వెళ్లే రోడ్డు గుంతలు పడడంతో కాలనీ వాసులకు ఇబ్బందులు తప్పడం లేదు. మెన్‌రోడ్డు నుంచి హౌసింగ్‌బోర్డు వైపు వెళ్లే 50ఫీట్ల పెద్దరోడ్డు మట్టిరోడ్డు కావడంతో గుంతలు పడి అసౌకర్యంగా మారింది. ఈ రోడ్డుగుండ నిత్యం వందలాది మంది విద్యార్థులు కళాశాలకు వెళ్తుంటారు. హౌసింగ్‌బోర్డు సమీపంలోనే ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. నిత్యం విద్యార్థులతో రోడ్లు రద్దీగా ఉంటాయి. రోడ్డు బాగా లేకపోవడంతో కాలనీకి రావడానికి ఆటోరిక్షల వారు జంకుతున్నారు. ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం కాలనీని నిర్మించినప్పటికి సరైన రోడ్లు డ్రైనేజీలు నిర్మించకపోవడంతో కాలనీవాసులకు అవస్థలు తప్పడం లేదు. నాయకులు, మున్సిపల్ పాలకవర్గ సభ్యులు ఇకనైనా స్పందించి కాలనీలో సీసీ రోడ్లు వేయించి డ్రైనేజీలు నిర్మించి తమ సమస్యలు దూరం చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి..



కాలనీలో రోడ్లు గుంతల మయంగా ఏర్పడడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఈ మార్గం గుండా వెళ్లాలంటే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే పాలకులు స్పందించి రోడ్లు మరమ్మతులు, రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి. లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలి.

- దత్తు కిరణ్, కాలనీవాసి, ఆర్మూర్

నూతనంగా డ్రైనేజీలను నిర్మించాలి..



హౌసింగ్‌బోర్డు కాలనీలో మురుగు కాలువలు సక్రమంగా లేక మురుగునీరు నిలిచి దుర్గంధం వ్యాపిస్తోంది. దుర్గంధంతో పాటు నిలిచిన మురుగునీరుతో దోమలు వ్యాప్తి చెంది రోగాల బారిన పడుతున్నాం. వెంటనే పాలకులు స్పందించి మురుగు కాలువలు నిర్మించాలి.

- శ్రీకాంత్, కాలనీవాసి, ఆర్మూర్

బోర్గాం(కె) అంగన్‌వాడీ కేంద్రంలో విద్యార్థులకు రాఖీ

మాక్లూర్: మండలంలోని బోర్గాం(కె) గ్రామంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా రాఖీ పౌర్ణిమ వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుభాష్‌చంద్రబోస్, వీఆర్వో ఆనంద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ప్రమీలపాల్గొన్నారు.

ప్రజ్ఞా ఐఐటీ స్కూల్‌లో..

ఆర్మూర్ అర్బన్ : ఆర్మూర్ పట్టణంలోని ఐఐటీ పాఠశాలలో మంగళవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు, విద్యార్థినులు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రజా సంస్థల అధినేత ప్రజ్ఞా గంగామోహన్ హాజరై మాట్లాడారు. అమ్మనాన్నల తర్వాత అంతటి ప్రేమాను రాగాలుండేవి కేవలం సోదర సోదరిమణులేనన్నారు. కలమతాలకు అతీతమైన రాఖీ పౌర్ణమిని ప్రజలందరు సుఖసంతోషాలతో జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వంశీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం ఫత్తేపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులను ఘనంగా సన్మానించారు.పీఆర్టీయూ నూతన అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గోపాల్‌ను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలంటు ఎళ్లవేళలా ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట నర్సయ్య, దోమల శ్రీనివాస్, అశ్వక్‌హైమద్, పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శి జిందం నరహరి పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని వినతి



అధికారికి వినతి పత్రం అందజేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

ఆర్మూర్ అర్బన్: గురుకుల పాఠశాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్మూర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గత నాలుగురోజులు గురుకుల పాఠశాలల సర్వే నిర్వహించామని, గురుకుల పాటశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారు. అరకోర వసతుల మధ్య విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా లేని మూత్రశాలలు, మరుగుదొడ్లు, మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు పడుతున్నారని, భోజనాన్ని కాంట్రాక్టర్‌లకు అప్పజెప్పడంతో నాణ్యత కొరవడే అవకాశం ఉన్నందున శాశ్వత బోధన, బోధనేతర సిబ్బందిని నియమించాలని, నూతన భవనం నిర్మించాలని, మౌలిక వసతులు కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మెమోరాండంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షుడు ఎం. నరేందర్, జి. శ్రీనివాస్, పవన్ కల్యాణ్, శివానంద్, నరేష్ పాల్గొన్నారు.

'చలో పోచంపాడ్‌కు తరలిరావాలి'



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

నందిపేట: ఈ నెల 10న చేపట్టనున్న శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునర్జీవన కార్యక్రమంలో భాగంగా చలో పోచంపాడ్‌కు తరలిరావాలని మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు నక్కల భూమేష్, నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు ఉల్లి శ్రీనివాస్ గౌడ్, సిలిడర్ లింగం, వాకిడి కార్తీక్ రెడ్డి కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 1050 కోట్ల రూపాయలతో చేపట్టే ఈ కార్యక్రమం పూర్తయితే జిల్లాకు పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఎంపీపీలు, జడ్పీటీలు, సొసైటీ చైర్మన్లు, డైరెక్టర్లు, నాయకులు, కార్యకర్తలు, రైతులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ విలేఖరుల సమావేశంలో సర్పంచ్‌లు మీసాల సుదర్శన్, మంగ్లారం ధర్మన్న, వైస్ ఎంపీపీ గంగాధర్, కోఆప్షన్ సభ్యులు ఎండి మజారోద్దిన్, ఎంపీటీసీ సభ్యులు చింత బాల గంగాధర్, డాక్టర్ అహ్మద్‌ఖాన్,వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు

'సింగూరు నుంచి 8 టీఎంసీల నీటిని విడుదల చేయాలి'

మాక్లూర్: అఖిల భారత రైతుకూలీ సంఘం మాక్లూర్ మండల కార్యవర్గ సమావేశం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానాలు చేశారు. నిజాంసాగర్ ఆయ కట్టు కింద రైతాంగం వేస్తున్న పంటలను కాపాడేందుకుగాను నిజాంసాగర్‌లో నీళ్ల లేనందున సింగూరు నీళ్ల వెంటనే 8 టీఎంసీల నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ జీవో 93 ప్రకారం ప్రతీ సంవత్సరం జూలై నెలలో 8.5 టీఎంసీల నీటిని సింగూరు నుంచి నిజాం కాలువలోకి వదలాలి కేసీఆర్ ప్రభుత్వం నీళ్ల వదలటంలేదు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండలశాఖ అధ్యక్షుడు కృష్ణాగౌడ్, సహాక కార్యదర్శి వీరయ్య, ఉపాధ్యక్షుడుశంకర్ గౌడ్, నాయకులు నర్సాగౌడ్, పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన

భీమ్‌గల్: భీమ్‌గల్ మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలో మంగళవారం మీజిల్స్, రూబెల్లా వ్యాక్సిన్‌పై డాక్టర్ అజయ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ నెల 17 నుంచి 23 వరకు 9నుంచి 15 ఏళ్ల వయస్సు గల విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆరోగ్య సిబ్బంది వెంకట రమణ, వినోద్, మారుతి , సావిత్రి, ఉమారాణి, హెచ్‌ఎం రవినాధ్, ఆర్స్‌ఫర్డ్ డైరెక్టర్ యోగేశ్వర నర్సయ్య, బోధన సిబ్బంది తదితరులున్నారు.

హలో..హలో..

నందిపేట్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

తహసీల్దార్	9491036913	వైద్యాధికారి	8897969543	ఎస్ఐ	9440795436
ఎంపీడీవో	9989050838	పశువైద్యాధికారి	9491377744	హౌసింగ్ ఏఈఈ	7799722949
ట్రాన్స్‌కో ఏడీఏ	9440811622	ట్రాన్స్‌కోఏఈ	9440811621	డిప్యూటీ తహసీల్దార్	984842003
ఎంఈవో	9949966300	ట్రాన్స్‌కోఏఈ నూత్‌పల్లి	9440811622	మండల వ్యవసాయాధికారి	8886613133
ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ	9959558287				

‘గత పాలకుల నిర్లక్ష్యం వల్లే జీవంలేని ఎస్సారెస్పీ’



పెర్కిట్‌లో మాట్లాడుతున్న ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్

ఆర్మూర్ రూరల్ : గత పాలకుల నిర్లక్ష్యం మూలంగానే శ్రీరాంసాగర్ ప్రాజెక్టు జీవం లేక కళా తప్పిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని ఎంఆర్ గార్డెన్‌లో మంగళవారం ఆర్మూర్ నియోజక వర్గస్థాయి కార్యకర్తల సమావేశం ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఈటెల రాజేందర్ మాట్లాడుతూ 54 సంవత్సరాల క్రితం శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునాది వేసినప్పటికి ఇంతవరకు పూర్తి స్థాయిలో పంటలకు నీరందించలేదన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం వందలాది చెక్‌డ్యాం నిర్మించడంతో శ్రీరాంసాగర్ లోకి నీరు రాని పరిస్థితి ఏర్పడిందని దీనిని అధిగమించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ రివర్స్ పంపింగ్ ద్వారా ప్రాజెక్టులోకి నీటిని మళ్లించి 14 లక్షల 50 వేల ఎకరాలకు సాగునీరందివ్వాలని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి శ్రీకారం చుట్టాడన్నారు. దీని ద్వారా 14 లక్షల 50 వేల ఎకరాలకు సాగు నీరందుతుందని మంత్రి తెలిపారు. ప్రాజెక్టును అడ్డుకోవడానికి కాంగ్రెస్ నాయకులు కుట్రలు పనుతున్నారని, ప్రాజెక్టులు పూర్తి అయితే తమకు పుట్టగతులుండవన్న భయంతో వారున్నారని మంత్రి అన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయని విధంగా అధికంగా ఆర్మూర్‌కు నిధులు మంజూరు చేశామన్నారు. కరీంనగర్ జిల్లాలో మిడ్ మానేరుకు కాంగ్రెస్ ప్రభుత్వం 2005 సంవత్సరంలో ప్రారంభించి 2014 వరకు 30 శాతం పనులు చేస్తే టీఆర్ఎస్ ప్రభుత్వం మూడేళ్లలో 70 శాతం పనులు పూర్తి చేసిందని , ప్రభుత్వానికి అభివృద్ధి పనులపట్ల ఉన్న అంకిత భావానికి ఇది నిదర్శనమన్నారు. కాంగ్రెస్ నాయకులు సంపాదన పదవి వ్యామోహంలోనే ఉంటారని విమర్శించారు. పోచంపాడ్‌లో నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు ఆర్మూర్ నియోజక వర్గం నుంచి వేలాదిగా తరలి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి కోరారు.

రైతులపై కపట ప్రేమను ఒలకబోస్తున్న పార్టీలు..

ఎన్నికల సమయంలో రైతుల పాటపాడే పార్టీలు రైతులపై కపట ప్రేమను ఒలకబోస్తున్నాయని ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి విమర్శించారు. రైతులపై బుల్లెటు కురిపించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించడం సిగ్గు చేటన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి రివర్స్ పంపింగ్ పనులు పూర్తయితే ఆర్మూర్ నియోజకవర్గంలోని 50 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు సాందన్న, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఉభయ జిల్లాల ఆర్వో బంగారు నవనీత, టీఆర్ఎస్ నాయకులు సంజయ్ సింగ్ బబ్లు, కలిగోట గంగాధర్, సుంకరి రంగన్న, మార గంగారెడ్డి, నందిపేట్, మాక్లూర్ మండలాల పార్టీ అధ్యక్షుడు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మెండోర: ఆంధ్ర పాలనలో తెలంగాణ రైతుల తీవ్రంగా నష్టపోయారని ఆర్థికశాఖ మంత్రి ఈటెల రాజేందర్ అన్నారు. మంగళవారం సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యేలు ప్రశాంత్ రెడ్డి జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ రాజేశ్వర్‌తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 1963లో జవహర లాల్ నెహ్రూ చేత ప్రారంభించబడి 54 సంవత్సరాలు గడిచిన ఆశించిన స్థాయిలో ప్రాజెక్టు అభివృద్ధి చెందలేదన్నారు. ఈ కార్యక్రమానికి భారీగా రైతులు ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి ఈటల

మెండోర: సీఎం కేసీఆర్ పదో తేదిన పునరుజ్జీవన పథకానికి శంకుస్థాపన చేయడానికి పోచంపాడ్‌కు వస్తున్నందున భారీ బహిరంగ సభ ఏర్పాట్లను ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, జీవన్‌రెడ్డి, ఎమ్మెల్సీ రాజేశ్వర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం సభ స్థలిని, సీఎం హెలిప్యాడ్‌కు వెళ్లే దారిని సభ స్థలికి కేసీఆర్ చేరుకునే దారులను కళాకరుల సభా వేదికను, సభ స్థలికి వచ్చే ప్రజలకు ఎటువంటి ఆటంకాలు ఇబ్బంది కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అర్గుల రాధ, చిన్నయ్య, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు నాగంపేట శేఖర్, సామ వెంకట్ రెడ్డి, తెరాస నాయకులు కొండ ప్రకాష్ గౌడ్, దొనకంటి గంగయ్య, నవీన్ గౌడ్, ముస్కు భూమేశ్వర్, ముస్కు పెద్ద సాయరెడ్డి, విద్యాసాగర్, కొడిచర్ల రవి గౌడ్, సావెల్ వెంకటేష్, కట్ట మహేష్, ముప్కాల్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

‘పునరుజ్జీవన సభను విజయవంతం చేయాలి’

ఆర్మూర్ అర్బన్ : మెండోర మండలం పోచంపాడ్ లో ఈ నెల 10న నిర్వహించనున్న పునరుజ్జీవన సభను విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ స్వాతిసింగ్ బబ్లు అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో ఐకేపీ ఆర్పీలతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునర్నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరుకానున్నారని తెలిపారు. రివర్స్‌పంపింగ్‌లో నిజామాబాద్ నిర్మాణ ప్రాంతంలోని 50 ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందన్నారు. సభకు రైతులు, మహిళా సంఘ సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు.

న్యాయమైన కోర్కెలు తీర్చాలని తహసీల్దార్‌కు వినతి

నందిపేట: న్యాయమైన కోర్కెలను వెంటనే తీర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం మండల తహసీల్దార్ ఉమాకాంత్ రావుకు మండలంలోని వీఆర్వోలు వినతి పత్రం అందజేశారు. గ్రామ రెవెన్యూ వ్యవస్థ బలోపేతానికై గ్రామ, గ్రామాన వీఆర్వో కార్యాలయాల భవనాలు నిర్మించాలని, ఫర్నీచర్, స్టేషనరీ సమకూర్చాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా వీఆర్వోలకు డిజిటల్ ల్యాగిన్ ఇవ్వాలని నినాదాలు చేశారు. ప్రతీ మూడు వేల జనాభాకు ఒక రెవెన్యూ గ్రామం ఏర్పాటు చేయాలని, మహిళా వీఆర్వోలకు పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వీఆర్వోలు కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం మండల అధ్యక్షుడు రాజేశ్వర్, సభ్యులు షెఫీ, చిన్నయ్య, రాజేశ్వర్, గంగాధర్, రమేష్, శంకర్, భూమన్న, రాములు తదితరులు ఉన్నారు.

దేగాంలో అమ్మఒడి కార్యక్రమం

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం దేగాం పీహెచ్‌సీలో మహిళ వారం అమ్మఒడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు స్వాతివినూత్న గర్భిణులను పరీక్షించి రక్తపరీక్షలు చేశారు. హిమోగ్లోబిన్ శాతం తక్కువ వున్న వారికి ఐరన్ ఇంజక్షన్‌తో పాటు తాజా ఆకుకూరలు , కూరగాయలు , క్యారెట్ , బీట్‌రూట్‌లను ఆహారంలో తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు నారాయణ, విక్టోరియా, శంకర్, పీహెచ్ఎన్ స్వరూప, ఫార్మసిస్టు పవన్, స్వామి పాల్గొన్నారు.

మార్కజ్ కమిటీ సభ్యులకు చెక్కుల పంపిణీ

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ పట్టణంలోని మార్కజ్ కమిటీ సభ్యులకు ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ పంపిణీ చేశారు. ఆర్మూర్‌లోని ఈద్గ మరమ్మతులకు రూ.13లక్షల పెర్కిట్‌లోని మజీద్ మరమ్మతులకు రూ.6 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. మంగళవారం మంత్రి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే ఆశ న్నగారి జీవన్ రెడ్డిలు పెర్కిట్‌లోని ఎంఆర్ గార్డెన్‌లో మార్కజ్ కమిటీ సభ్యులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్, పెర్కిట్‌కు చెందిన మార్కజ్ కమిటీ సభ్యులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన చౌడేశ్వరి జాతర ఉత్సవాలు

నందిపేట: మండలంలోని చౌడమ్మ కొండూర్ గ్రామంలో రెండు రోజుల పాటు జరిగిన చౌడేశ్వరీ జాతర ఉత్సవాలు మంగళవారం ముగిశాయి. రాఖీ పౌర్ణమి సందర్భంగా మండలంలోని చౌడమ్మ కొండూర్ గ్రామ శివారులో ఉన్న చౌడేశ్వరీ ఆలయంలో సోమవారం జాతర ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. మొదటి రోజులాగే రెండో రోజు సైతం గ్రామస్థులు చౌడేశ్వరీ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగిన జాతర ఉత్సవాలలో తినుబండారాల స్టాళ్లను చిరు వ్యాపారులు నిలిపారు. అలాగే ఆట వస్తువులు, వగైరా వంటివి విక్రయానికి పెట్టారు.ఈ జాతరకు మండలంలోని వివిధ గ్రామాల నుంచే కాకుండా మాక్లూర్, ఆర్మూర్, నవీపేట, నిజామాబాద్ మండలాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీరడి దేవిదాస్, చౌడమ్మ కొండూర్ ఎత్తిపోతల కమిటీ ఛైర్మెన్ డి రాజు, టీఆర్ఎస్ నాయకులు ప్రభాకర్, ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ, యువజన సంఘాల సభ్యులు తదితరులు ఉన్నారు.



చౌడమ్మ కొండూర్ జాతరలో భక్తులు

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి రాఖీ కట్టిన విద్యార్థినులు, ఉద్యోగినులు

ఆర్మూర్ రూరల్ : ఆర్మూర్ మండలం పెర్కిట్‌లోని ఎంఆర్ గార్డెన్‌లో మంగళవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని పురస్కరించుకుని పెర్కిట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు, ఐసీడీఎస్ ఉద్యోగినులు ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డికి రాఖీలు కట్టారు. టీఆర్ఎస్ నాయకులు విద్యార్థినులు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని చాటు కున్నారు. సీడీపీవో ఉషారాణి , సూపర్‌వైజర్లు జకీ రాబేగాం, విజయలక్ష్మీ, పాల్గొన్నారు.

‘గణపతి ఉత్సవాలలో డీజే సౌండ్ బాక్సులకు అనుమతి లేదు’

నందిపేట: గణేష్ నిమజ్జన ఉత్సవాలలో డీజే సౌండ్ బాక్సుల ఏర్పాటుకు అనుమతి లేదని ఎస్ఐ ఏమిరెడ్డి జాన్‌రెడ్డి తెలిపారు. డీజేలు పెడితే వాటిని స్వాధీనం చేసుకొని కోర్టుకు అప్పజెప్పుతామని, నిర్వాహకులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. డీజే వ్యాపారులకు ముందస్తుగా నోటీసులు ఇచ్చామని వెల్లడించారు. ప్రతీ గణేష్ మండపానికి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, ఆ కమిటీ తప్పని సరిగా పోలీస్ స్టేషన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. లౌడ్ స్పీకర్లు పూజా సమయంలో, ఉదయం, సా యంత్రం సమయాల్లో ఉపయోగించుకోవాలని, అర్ధరాత్రి సమయాల్లో వాడి, ఇతరులకు ఇబ్బంది కలిగితే కేసులు నమోదు చేస్తామని వివరించారు. ప్రతీ గణేష్ మండపానికి తగిన రుసుం చెల్లించి ట్రాన్స్‌కో అధికారుల నుంచి కనెక్షన్ పొందాలని కోరారు.

‘జీవో 1030 కింద ప్రతీ ముంపు బాధితుడికి రూ.లక్ష ఇవ్వాలి’

నందిపేట: శ్రీ రాంసాగర్ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ముంపునకు గురైన గ్రామాల బాధితులకు ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున జీవన భృతి ఇవ్వాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేగాం గంగారెడ్డి కోరారు. మంగళవారం నందిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ నిర్మాణంలో 68 గ్రామాలు ముంపునకు గురైనాయని, అప్పటి సమయంలో యాదాది కాలంగా రైతులు నష్టపోకుండా జీవన భృతి ఇవ్వడానికి ప్రభుత్వం రూ.5వేలు ప్రకటించిందని పేర్కొన్నారు. 40యేళ్ల క్రితం 1030 జీవో జారీ చేశారు కనుకా ప్రస్తుతం రూ.లక్ష చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. రివర్స్ పంపింగ్‌ను స్వాగతిస్తున్నామని, సాగు, తాగు, రోడ్లు, విద్య, వైద్య కోసం నిధులు ఇవ్వాలని కోరారు. అంతే కాకుండా నష్ట పరిహారం కొన్ని గ్రామాలకే వచ్చిందని, నిరక్షరాస్యతతో హైకోర్టుకు, లోక్ అదాలత్‌కు వెళ్లలేని గ్రామాలకు పరిహారం రాలేదని రాష్ట్ర కార్యదర్శి దేగాం గంగారెడ్డి తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇవ్వాలని కోరారు. 2002లో నిజామాబాద్‌లో జరిగిన మూడు జిల్లాల టీఆర్ఎస్ మీటింగ్‌లో ఎస్సారెస్పీ బాధితులకు నష్ట పరిహారం రాలేదని ప్రస్తుత సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకువెళితే ఆంధ్ర ప్రభుత్వం ఇచ్చేదేంది తెలంగాణ వస్తే రూపాయికి పది ఇస్తామని చెప్పిన ఆయన మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఎస్సారెస్పీ బాధితుల ఊసెత్తలేదని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి దేగాం గంగారెడ్డి గుర్తు చేశారు. ఈ విలేఖరుల సమావేశంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు పిప్పెర సాయరెడ్డి తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న టీటీడీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి

‘గ్రామాభివృద్ధి కమిటీలను రద్దు చేయాలి’

ఆర్మూర్ అర్బన్ : గ్రామాభివృద్ధి కమిటీ ఆగడాలను మితిమిరి పోతున్నందున గ్రామాభివృద్ధి కమిటీలను రద్దు చేయాలని సామాజిక ప్రజా సంఘాల ఐక్యవేదిక సభ్యులు తీర్మానించారు. ఆర్మూర్ పట్టణంలోని ఆర్అండ్ బి అతిథి గృహంలో వివిధ సంఘాల నాయకులతో కలిసి మంగళవారం రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండి వెంకట్, దళిత ఐక్యసంఘటన జిల్లా అధ్యక్షుడు సావెల గంగాధర్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి జంగం గంగాధర్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జీ మందకుమార్, జాతీయ ఉపాధ్యక్షుడు రవికిరణ్, ఎరుకల వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి ఎల్లయ్య , ఎస్సీ జేఏసీ కన్వీనర్ మామిడి రాజేశ్వర్ హాజరై మాట్లాడారు. ఆర్మూర్ మండలం మంథని గ్రామంలో మంథని, సుర్బిర్యాల్, బాల్కొండ మండలంలోని నాగేపూర్ , చిట్టాపూర్ గ్రామాలలో దళితులను, ఒడ్డెరులను బహిష్కరించారన్నారు. ఎలాంటి రిజిస్ట్రేషన్ లేని వీడీసీ సభ్యులు దళితులు, బీసీలపై పెత్తనం చెలాయించడమేమిటని ప్రశ్నించారు. దళితులు ప్రజా ప్రతినిధులు ఉన్నప్పటికి ఏమి చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో దళిత ఐక్య సంఘటన డివిజన్ అధ్యక్షుడు ఎలిటి కుమార్, కనక నర్సయ్య, మహేష్,ఎరుకల సంఘం అధ్యక్షులు శేఖర్‌ఉన్నారు.

పదాలు కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

టింకు : అరేయ్ బిట్టూ! మా టామీ మీ ఇంటి కన్నా ఎక్కువ ఎత్తు ఎగరగలదు తెలుసా?

బిట్టు : అంత సీను లేదు రా! నేను నమ్మను.

టింకు : చూడు మా టామీ ఎగిరింది. మరి మీ ఇల్లు ఎగురుతుందా?

బిట్టు : !!!!!!!!!!!!







అతి పెద్ద టొమాటో ఫైట్

బ్యునెల్....

స్పెయిన్‌లో చిన్న ఊరు. అక్కడి జనాభా తొమ్మిది వేలే. కానీ, ఆగస్టు నెల చివరి బుధవారం వచ్చిందంటే చాలు రోడ్లన్నీ జనమయం అవుతాయి. ఎక్కడ చూసినా టొమాటోలే కనిపిస్తాయి. 'వరల్డ్ బిగ్గెస్ట్ ఫుడ్‌ఫైట్'గా పిలిచే ఈ వేడుకను తిలకించడానికి ప్రపంచం నలుమూలల నుంచి పర్యాటకులు వస్తుంటారు. 2013లో సుమారు 50 వేల మంది ఈ ఫైట్‌లో పాల్గొనడానికి వచ్చారట. అంత మంది పాల్గొనడం కష్టమని భావించిన నిర్వాహకులు లాటరీ సిస్టమ్‌ను పెట్టి 20 వేల మందిని ఎంపిక చేశారు. ఈ ఫుడ్‌ఫైట్‌కు ఉన్న క్రేజ్ అది.

ఎలా మొదలయింది?

ఈ టొమాటో ఫుడ్‌ఫైట్ సంప్రదాయంగా వస్తోంది. అయితే ఇది ఎలా మొదలయిందీ అనే విషయం కచ్చితంగా తెలియదు. రకరకాల కథనాలు చెబుతుంటారు. 1944-45లో మొదటి సారి ఫుడ్‌ఫైట్ జరిగింది. స్నేహితుల మధ్య ఆహారం కోసం జరిగిన పోరు అని చెబుతుంటారు. ప్రమాదవశాత్తు ఒక లారీ బోల్తా పడటం వల్ల మొదలయిందని అంటుంటారు. అన్నింటికన్నా ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న కథనం ఏమిటంటే ఒక రోజు టౌన్‌లో ఉత్సవాలు జరుగుతున్న సమయంలో సిటీ కౌన్సిల్‌మెన్ పాలనపై అసంతృప్తితో ఉన్న ప్రజలు టొమాటోలతో దాడి చేశారట. ఫుడ్‌ఫైట్ ఎలా మొదలయినా దాన్ని బాగా ఎంజాయ్ చేయడంతో మరుసటి సంవత్సరం కూడా నిర్వహించారు. అలా అది ప్రతి ఏడాది జరుగుతూ వచ్చింది. అయితే ఫ్రాన్సిస్కో ఫ్రాంకో పాలన సమయంలో ఫుడ్‌ఫైట్‌కు ఎలాంటి సంప్రదాయ ప్రాముఖ్యత లేకపోవడంతో ఆ రోజు సెలవును రద్దు చేశారు. అయితే 1970లో ఆయన తరువాత మళ్లీ సెలవును పునరుద్ధరించారు. పట్టణాన్ని రక్షించే దేవతలైన ల్యూయిస్ బెర్ట్రాన్, మారె డి డ్యూ డేల్స్ గౌరవార్థం ఈ పండుగను నిర్వహిస్తున్నారు.




సందడే సందడి

ఉదయం 11 గంటలకు టౌన్ సెంటర్‌లోకి టొమాటోలతో ట్రక్కులన్నీ చేరుకుంటాయి. తరువాత రెండు అంతస్తుల పొడవున్న ఒక పొడవాటి కర్రకు గ్రీజును పూసి సెంటర్లో పాతుతారు. దాన్ని పైకి ఎక్కిన తరువాతే ఫుడ్‌ఫైట్ మొదలవుతుంది. ఫుడ్‌ఫైట్ ప్రారంభానికి సంకేతంగా నీటి ఫిరంగులను ప్రయోగిస్తారు. దాంతో పండుగ మొదలవుతుంది. వేల మంది టొమాటోలతో కొట్టుకోవడం మొదలుపెడతారు. సరిగ్గా ఒక గంట తరువాత ఫైట్ ముగుస్తుంది. అప్పుడు ఎవ్వరూ కూడా టొమాటోలు విసరడం చేయరు. వెంటనే టౌన్‌లోని వీధులన్నీ శుభ్రం చేసే కార్యక్రమం మొదలవుతుంది. పర్యాటకులు దగ్గరలో ఉన్న బ్యునెల్ నదిలో స్నానం చేస్తారు. మొత్తంగా ఫుడ్‌ఫైట్ మరచిపోలేని మధురానుభూతిని అందిస్తుంది.

ఈ ఫుడ్‌ఫైట్‌లో పాల్గొనే వారు కొన్ని రూల్స్ పాటించాలి. అవి...

- పదునైన వస్తువులు, బాటిల్స్ తీసుకెళ్లకూడదు.
- ఇతరుల టీషర్టులు చింపకూడదు.
- టొమాటోలు విసిరే ముందు తప్పకుండా చిదమాలి.
- టొమాటోలను తీసుకొచ్చిన లారీలకు దూరంగా ఉండాలి.

దారి కనుక్కోండి



ఇది నిజం !



థాయ్‌లాండ్‌లో షాపింగ్ చేసినపుడు, బిల్లింగ్ కౌంటర్‌లో మిమ్మల్ని చూసి షాప్ యజమాని 'హాహాహా' అంటే.. అపార్థం చేసుకోవద్దు. ఎందుకుంటే థాయ్‌లో 'హా' అంటే ఐదు అని అర్థం. హాహాహా అంటే 555.

రంగులు వేయండి



టంగ్‌ట్విస్టర్స్

1. I feel a feel a funny feel a funny feel feel I,If I feel a funny feel a funny feel feel I.
2. If a fella met a fella in a field of fitchesCan a fella tell a fella where a fella itches?
3. It's a nice night for a white rice fight.



సూక్తి

ఓడిపోతామనే భయంతో ప్రయత్నించకుండా ఉండటం కంటే ప్రయత్నించి ఓడిపోవడం మేలు.

మీకు తెలుసా?

- పాలను తోడుబెట్టి పెరుగు తయారు చేయడం, వెన్న సేకరించడం వంటి ప్రక్రియలు క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల నాటికే మానవులకు తెలుసు.
- ప్రాచీన కాలంలోనే భారతీయులు పాలతో రకరకాల వంటకాలను తయారు చేసేవారు.

సీఎం బహిరంగ సభకు భారీ కసరత్తు

❖ నిజామాబాద్ జిల్లాలో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి ఈటల, పోచారం



సీఎం సభ ఏర్పాట్లపై ప్రజాప్రతినిధులతో చర్చిస్తున్న డీఐజీ శివశంకర్

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

ఉత్తర తెలంగాణ జిల్లా వరప్రదాయని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద ఈనెల 10న నిర్వహించే బహిరంగ సభ కోసం మంత్రులు, ఎమ్మెల్యేలు భారీ కసరత్తు చేస్తున్నారు. తమ నియోజకవర్గాల నుంచి భారీగా జనాలను తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాలతో పాటు ఇతర ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ మండలవారీగా బాధ్యతలు అప్పగిస్తున్నారు. సీఎం సభ విజయవంతానికి ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రి ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు జిల్లాలో ఉండి ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. 10న పోచంపాడ్ వద్ద నిర్వహించే సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టుపై ఉన్న వరద కాలువ వద్ద ఆయన పునర్జీవ పథకం కోసం నిర్మించిన పైలాన్‌కు శంకుస్థాపన చేస్తారు. అక్కడి నుంచి ప్రాజెక్టు పరిశీలిస్తూ పోచంపాడ్ వద్ద ఏర్పాటు చేసే సభకు చేరుకుంటారు. అక్కడ జరిగే బహిరంగ సభలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతారు. ప్రతిపక్ష ఆరోపణలు, ప్రాజెక్టు రీడిజైన్‌ల తర్వాత నిర్వహిస్తున్న సభ ద్వారా రాష్ట్ర రైతాంగానికి ప్రజలకు పలు అంశాలను సీఎం కేసీఆర్ ప్రస్తావించనున్నారు. ప్రభుత్వం రైతుల కోసం చేపడుతున్న పథకాలను వివరించనున్నారు. ఈ సభకు జనాన్ని ఎక్కువగా నిజామాబాద్, కరీంనగర్ పూర్వ జిల్లాలతో పాటు నిర్మల్ జిల్లా నుంచి ఎక్కువగా తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ జిల్లాలో పోచంపాడ్‌కు దగ్గరగా ఉండటం వల్ల ఎక్కువ మందిని ఇక్కడి నుంచే తీసుకువచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సభకు కావాల్సిన వాహనాలను ఇప్పటికే సమకూర్చారు. ఈ సభ కోసం నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గం పరిధిలో సమావేశాలు నిర్వహించారు. సీఎం సభ ఏర్పాట్లు, సభకు తరలివెళ్లే గ్రామాల ప్రజలపై చర్చించారు. ఆయా మండలాలకు ఇన్‌చార్జిలు పెట్టడంతో పాటు మండల వారీగా తరలించే విధంగా ఏర్పాట్లను చేశారు. నిజామాబాద్, బోధన్‌లో జరిగిన నియోజకవర్గాల సమావేశంలో మంత్రులు ఈటల రాజేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు. నేతలు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఆర్మూర్‌లో జరిగిన సమావేశంలో మంత్రి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి వాహనాల ద్వారా వచ్చే వారికి ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. తమ నియోజకవర్గాలలో ఇచ్చిన టార్గెట్లకు మించి జనాన్ని తరలించే విధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. సీఎం సభకోసం 5లక్షల మందిని తరలించేందుకు నిర్ణయించారు. ఈ సభ కోసం దగ్గరగా ఉన్న జిల్లాల నుంచి ఎక్కువగా తరలించేందుకు ఏర్పాట్లను చేస్తున్నారు. జిల్లా పరిధిలోని బాల్కొండ, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్, బోధన్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డిల నుంచి అత్యధికంగా సభకు వచ్చే ఏర్పాట్లను చేస్తున్నారు. నిర్మల్ జిల్లా పరిధిలో నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల నుంచి, జగిత్యాల జిల్లా నుంచి జగిత్యాల, కోరుట్ల, సిరిసిల్లా జిల్లా వేములవాడ నియోజకవర్గం నుంచి ఈ సభకు ఎక్కువగా వచ్చే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. ఎమ్మెల్యేలకు ఎక్కువగా లక్ష్యాలను కూడా ఇచ్చినట్లు తెలిసింది. వీటితోపాటు జగిత్యాల జిల్లాలోని ధర్మపురి, ఆదిలాబాద్ జిల్లాలోని బోథ్ నియోజకవర్గాల నుంచి ఎక్కువగా తరలిరానున్నారు. వరంగల్ రూరల్, వరంగల్ జిల్లా అర్బన్ నుంచి మాత్రం ఓమోస్తారు జనం వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని జిల్లాల నుంచి ఉదయం 11గంటల వరకు పోచంపాడ్‌కు చేరుకునే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. వాహనాల రూట్‌లతో పాటు నిలిపే స్థలాలను కూడా ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు మండల నేతలకు వివరిస్తున్నారు. దూరంగా ఉన్న వారిని ఉదయమే బయలుదేరే విధంగా ఏర్పాట్లను చేశారు. సీఎం కేసీఆర్ సభ కావడంతో ఎమ్మెల్యేలు, నేతలు సమన్వయంతో ఈ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. వాతావరణం సహకరిస్తే భారీ ఎత్తున ఈ సభకు జనం హాజరయ్యే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు. సభకు ఒకేరోజు సమయం ఉండటంతో ఆయకట్టు పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో ఈ ఏర్పాట్లను పూర్తి చేశారు. సభ ఇన్‌చార్జి ఈటల రాజేందర్ ఎప్పటికప్పుడు ఆయా జిల్లాల ఎమ్మెల్యేలతో మాట్లాడుతూ తీసుకోవల్సిన చర్యలపై చర్చిస్తున్నారు. ఎస్సారెస్పీ వద్ద సభ స్థలిని పరిశీలించడంతో పాటు అధికారులకు పలు సూచనలు చేశారు. వర్షం వస్తే ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. వరద కాలువ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్‌తో పాటు సభస్థలిని పరిశీలించారు. ఈ సభ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ప్రశాంత్‌రెడ్డితో మంగళవారం చర్చించారు.

యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు..

సీఎం సభ కోసం యుద్ధప్రాతిపదికన పోచంపాడ్ వద్ద అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం శంకుస్థాపన చేసే వరద కాలువ పైలాన్ పనులను దాదాపు కొలిక్కి తెచ్చిన అధికారులు అదే రీతిలో ఏర్పాట్లు చేస్తున్నారు. సభ జరిగే ప్రాంతంలో వందల మందిని మొహరించి పనులు చేస్తున్నారు. టెంట్లు వేయడంతో పాటు వాహనాలు నిలిపే స్థలాల వద్ద చదును చేస్తున్నారు. వర్షం వచ్చినా సభకు ఇబ్బంది లేకుండా ఉండే విధంగా కంకర, మట్టిని వినియోగిస్తున్నారు. జేసీ రవీందర్‌రెడ్డి పోచంపాడ్ వద్దనే ఉండి ఈ పనులను పర్యవేక్షిస్తున్నారు. సీఎం సభ అధికారికంగా నిర్వహిస్తుండటంతో జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లను చేస్తోంది. జిల్లాలోని రెవెన్యూ, పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్యం, అగ్నిమాపక శాఖ, పోలీస్, ఇరిగేషన్, రోడ్లు, భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రవాణ, అటవీశాఖతో పాటు ఎస్సారెస్పీ అధికారులు ఈ ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నారు. రెవెన్యూ శాఖ తరపున నిజామాబాద్ ఆర్డీవో వినోద్‌కుమార్‌తో పాటు పది మంది తహసీల్దార్లు, వంద మంది వీఆర్‌వోలను సభస్థలం వద్ద వివిధ పనుల కోసం నియమించారు. వీరితో పాటు ఆయా శాఖల జిల్లా అధికారులను కూడా సీఎం కార్యక్రమంలో పాలుపంచుకునే విధంగా ఆదేశాలు జారీ చేశారు. ఆయా జిల్లా శాఖల హెచ్‌వోడీలు కూడా ఈ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అన్ని శాఖల అధికారులు సీఎం కార్యక్రమానికి అందుబాటులో ఉండాలని నిజామాబాద్ కలెక్టర్ ఆదేశాలు ఇచ్చారు.

భారీ బందోబస్తు..

సీఎం సభ సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. సుమారు 1,500 మంది పోలీసులతో ఈ బందోబస్తు కొనసాగిస్తున్నారు. సీఎం సభకు భారీగా జనం తరలివచ్చే అవకాశం ఉండటంతో ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. ఇప్పటికే కొంతమంది పోలీసులను ఎస్సారెస్పీ వద్ద నియమించారు. సీఎం శంకుస్థాపన చేసే పైలాన్ వద్ద కూడా బందోబస్తును ఏర్పాటు చేశారు. రేంజ్ డీఐజీ శివశంకర్‌రెడ్డి, సీపీ కార్తికేయ ఆధ్వర్యంలో ఈ బందోబస్తు కార్యక్రమాన్ని చేపడుతున్నారు. హైదరాబాద్ రేంజ్ ఐజీ స్టీఫెన్ రవీంద్ర కూడా నేడు జిల్లాకు రానున్నారు. వీరితో పాటు ఇంటలిజెన్స్ అధికారులు కూడా జిల్లాకు చేరుకున్నారు. పోలీసులకు తగు సూచనలు చేస్తున్నారు. భారీ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. సీఎం రాక కోసం పోచం పాడ్ వద్ద సభాస్థలి వద్ద హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. స్టాండ్‌బైగా డిచ్‌పల్లి పోలీస్ బెటాలియన్‌లో కూడా హెలిప్యాడ్‌ను సిద్ధం చేశారు. వాహనాల కోసం పలు ప్రాంతాల్లో ఏర్పాట్లను చేశారు. వీఐపీ వాహనాల కోసం రామాలయం వద్ద ఏర్పాట్లను చేశారు. నిర్మల్ నుంచి వచ్చే వాహనాల కోసం దూద్‌గాం వద్ద వాహనాలను నిలిపేందుకు స్థలాలను ఏర్పాటు చేశారు. నిజామాబాద్, కామారెడ్డి, జగిత్యాల జిల్లాల మీదుగా సభస్థలి చేరుకునే వాహనాల కోసం నెహ్రూనగర్‌కాలనీ, సోన్‌పేట్, పోచంపాడ్ ఎక్స్‌రోడ్ వద్ద పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి సభకు వచ్చేవారు నడిచి వెళ్లే విధంగా రోడ్లను సిద్ధం చేశారు. సీఎం సభ కోసం పోచంపాడ్ వద్ద 80 ఎక రాల విస్తీర్ణంలో ఏర్పాట్లను చేస్తున్నారు. సీఎం ప్రసంగించే బహిరంగ వేదికలో ఎస్సారెస్పీ ఆయకట్టు పరిధిలోని జిల్లాల మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్‌లు, మున్సిపల్ చైర్మన్లు, మేయర్లు, వివిధ కార్పొరేషన్‌ల చైర్మన్లు, ఇతర సీనియర్ నేతలు కూర్చునే విధంగా ఈ ఏర్పాట్లను చేస్తున్నారు. కింది భాగంలో ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, సహకార సంఘాల చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్లు కూర్చునే విధంగా గ్యాలరీలో ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. సభ సజావుగా జరిగే విధంగా మహిళల కోసం ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేస్తున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సభ ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సభాస్థలి వద్ద ఏర్పాట్లను చేస్తున్నామని జిల్లా అధికారులు తెలిపారు.

నిజామాబాద్ జిల్లాకు నేడు సీఎం రాక

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

సీఎం కేసీఆర్ బుధవారం రాత్రే నిజామాబాద్ జిల్లాకు చేరుకోనున్నారు. ఈ విషయాన్ని మంగళవారం అధికారులు ధ్రువీకరించారు. అధికారికంగా సీఎం పర్యటన వివరాలు జిల్లా ఉన్నతాధికారులకు రాకున్నా.. వారికి అందిన సమాచారం ప్రకారం హడావుడిగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం బస చేసే గెస్ట్‌హౌస్ పరిసరాలను చదును చేస్తున్నారు. జిల్లా అధికారులకు అందిన సమాచారం ప్రకారం.. బుధవారం సాయంత్రం 9గంటల ప్రాంతంలో ఎస్సారెస్పీ గెస్ట్‌హౌస్‌కు సీఎం చేరుకునే అవకాశం ఉంది. పోలీసులు, రెవెన్యూ అధికారులు గెస్ట్‌హౌస్‌ను పరిశీలించి నాలుగు సూట్‌లను సీఎం కోసం ముస్తాబు చేస్తున్నారు. సిద్దిపేట జిల్లా ఎర్రవెల్లి నుంచి రోడ్డు మార్గం గుండా సాయంత్రం 6.30గంటలకు బయలుదేరి రాత్రి 8.30 గంటల నుంచి 9గంటలలోపు ఎస్సారెస్పీకి చేరుకునే అవకాశం ఉన్నట్లు అధికారులు తెలిపారు. సీఎంతో పాటు మంత్రులు, అధికా రులు కూడా వస్తారని సమాచారం. సభ కాగానే హెలిక్యాప్టర్ ద్వారా నేరుగా హైదరాబాద్‌కు వెళ్లి అక్కడి నుంచి ఢిల్లీకి వెళ్లే విధంగా ఈ ఏర్పాట్లను చేసినట్లు తెలుస్తోంది. 11న ఉప రాష్ట్రపతిగా వెంకయ్యనాయుడు ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో హాజరయ్యేందుకు 10వ తేదీ సా యంత్రమే సీఎం ఢిల్లీ వెళ్తారని, అందుకోసమే సీఎం కేసీఆర్ బుధవారం రాత్రే నిజామాబాద్ జిల్లాకు రానున్నట్లు అధికారులు తెలిపారు.

సంక్షేమ పథకాలపై పన్ను వేయొద్దని కోరినా కేంద్రం పట్టించుకోలేదు

● రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్

(ఆంధ్రజ్యోతి - నిజామాబాద్)

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై పన్ను వేయొద్దని జీఎస్‌టీ కౌన్సిల్‌కు తమ వాదన వినిపించిన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదని రాష్ట్ర ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ ఆరోపించారు. నిజామాబాద్‌లో మంగళవారం ఆయన మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇది రాష్ట్రాల హక్కులను కాలరాయడమేనని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున 33 అభ్యంతరాలను జీఎస్టీ కౌన్సిల్‌లో ఇచ్చామన్నారు. ఒకటి కూడా పరిగణలోకి తీసుకోలేదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఎరువులు, బీడీ పరిశ్రమ, గ్రానైట్ పరిశ్రమపై పన్నులు పెంచొద్దని కోరామన్నారు. జీఎస్టీ ఎంపవర్డ్ కమిటీ, జీఎస్‌టీ కౌన్సిల్‌లో ప్రభుత్వం తరపున వాదనలు వినిపించినా పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్ర హక్కులకు న్యాయం జరిగే వరకు పోరాడుతామని ఆయన తెలిపారు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నట్లు తాము ఎక్కడా కేంద్రంతో రాజీపడలేదన్నారు. అభివృద్ధి పనులకు మాత్రమే మద్దతు ఇస్తున్నామని తెలిపారు. జీఎస్టీ అమలుపై రాష్ట్రాల అభిప్రాయాలను కేంద్రం పట్టించుకోలేదన్నారు. ఒక్కోక్క రాష్ట్రంలో ఒక్కోక్క పరిశ్రమ ఉందన్నారు. మన రాష్ట్రంలో బీడీ పరిశ్రమపై ఎక్కువ మంది ఆధారపడి ఉన్నారన్నారు. గ్రానైట్ పరిశ్రమ రాష్ట్రంతో పాటు రాజస్థాన్‌లో ఎక్కువగా ఉందన్నారు. జీఎస్టీ 18 శాతం ఉండటం వల్ల ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలపై సుమారు 18 వేల కోట్లకు పైగా భారం పడుతుందన్నారు. దీనిలో సగం వాటా రాష్ట్రానికి వస్తుండగా మిగతా సంగం కేంద్రానికి వెళ్తుందన్నారు. జీఎస్టీ అమలు అయ్యేంతవరకు ఏ వస్తువులకు పెంచుతున్నారు, ఏ వస్తువులకు తగ్గిస్తున్నారో చెప్పలేదన్నారు. తన కొడుకు వివాహం, ప్రస్తుతం సీఎం సభ ఏర్పాట్లలో బిజీగా ఉండటం వల్లనే జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి మంత్రి కేటీఆర్ వెళ్లారన్నారు. ఆ సమావేశానికి ఎవరూ వెళ్లిన ప్రభుత్వ అభిప్రాయం మాత్రమే చెబుతారన్నారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే ఈ విషయాన్ని ఇష్యూ చేస్తున్నారన్నారు. ప్రభుత్వం తరపున ఏ మంత్రి అయినా కేంద్రం పిలిచే సమావేశాలకు వెళ్లవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం ప్రతిపక్షాలు మానుకోవాలన్నారు. జీఎస్టీ వల్ల సంక్షేమ పథకాలకూ పన్నులు కట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు.

పునరుజ్జీవ పథకాన్ని సంవత్సరంలోపు పూర్తి చేస్తాం..
- మంత్రి పోచారం

ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకం పనులను సంవత్సరంలోపు పూర్తి చేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం పోచంపాడ్‌లో జరిగే బహిరంగ సభను ఐదు లక్షల జనంతో నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు కావాలనే ఆరోపణలు చేస్తున్నాయన్నారు. రైతాంగ సమస్యలను పరిష్కరించింది తమ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్, టీడీపీల పాలనలో రైతుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. రాష్ట్రంలో ఒకవైపు కరువు, మరోకవైపు వరద ఉందని మంత్రి అన్నారు. మహారాష్ట్రలో వర్షాలు లేక ఎస్సారెస్పీ ప్రస్తుతం నిండడం లేదన్నారు. గోదావరి ద్వారా ప్రతీ సంవత్సరం 1,600 టీఎంసీలకు పైగా నీళ్లు సముద్రంలో వృథాగా వెళ్తున్నాయన్నారు. బచావత్ ట్రిబ్యునల్‌కు లోబడి కాళేశ్వరం ప్రాజెక్టుకు చేపట్టారన్నారు. ఎస్సారెస్పీ పునర్జీవ పథకం ద్వారా ప్రతీరోజు ఒక టీఎంసీ చొప్పున 60 టీఎంసీల నీటిని తరలిస్తామన్నారు. నిజామాబాద్ జిల్లాతో పాటు ఉత్తర తెలంగాణ జిల్లాలు ఈ పథకంతో సస్య శామలమవుతాయన్నారు. ఈ పథకం పనుల కోసం 1,050 కోట్ల రూపాయలను వెచ్చిస్తున్నామన్నారు. కాళేశ్వరంలోని మెడిగడ్డ వద్ద చేపట్టే ఈ ప్రాజెక్టు ద్వారా మొదట ఎల్లంపల్లి, అక్కడి నుంచి మిడ్‌మానేరుకు ఈ నీటిని తరలిస్తామన్నారు. మిడ్‌మానేరు వద్ద 35 మీటర్ల ఎత్తులో నిర్మాణం చేసి నీటిని ఎత్తి పోస్తామన్నారు. ఈ సమావేశంలో జడ్పీచైర్మన్ దఫేదార్‌రాజు, ఎమ్మెల్యేలు బిగాల గణేష్‌గుప్త, ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీ వీజీగౌడ్, మేయర్ ఆకుల సుజాతతో పాటు పార్టీ నేతలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఈటల

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.

మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రైతులతో సీఎం ముఖాముఖి!

● త్వరలోనే కామారెడ్డి జిల్లా రైతులతో సీఎం కేసీఆర్ సమావేశం ● ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం ● జిల్లాలో 100 రైతు వేదిక భవనాలు


ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: రైతుల సమస్యలు.. పంటలను ఎలా సాగు చేయాలి.. పండించే పంటలకు ఎలాంటి మద్దతు ధర కేటాయించాలి...... ప్రభుత్వం రైతుల సంక్షేమానికి ప్రవేశపెడుతున్న సంక్షేమఫలాలను ఎలా ఉపయోగించుకోవాలని అనే దానిపై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నేరుగా రైతులతోనే చర్చించనున్నారు. రైతులతో సీఎం కేసీఆర్ ముఖాముఖి నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని ఆయా జిల్లాల నుంచి 100 మంది చొప్పున రైతుల జాబితాను ప్రభుత్వం సేకరిస్తోంది. కామారెడ్డి జిల్లా నుంచి వందమంది అనుభవజ్ఞులైన రైతుల జాబితాను వ్యవసాయశాఖ అధికారులు సిద్ధం చేసి రాష్ట్ర వ్యవసాయశాఖ కమీషనర్‌కు పంపించారు. ఈ రైతులతో త్వరలోనే ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖాముఖి నిర్వహించనున్నట్లు సమాచారం. త్వరలోనే ముఖాముఖి తేదీలను ప్రభుత్వం ఖరారు చేసే అవకాశం ఉంది. అదే విధంగా జిల్లాలో 100 రైతు వేదిక భవనాలను నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భవనాల నిర్మాణానికై స్థల సేకరణలో రెవెన్యూ అధికారులు నిమగ్నమయ్యారు.

జిల్లాలో 85శాతం రైతు సమగ్ర సర్వే..

పంట సాగు మొదలు ధరల నిర్ణయం వరకు రైతులను సంఘటితం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న చర్యలకు అనుగుణంగా వ్యవసాయశాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ పాటికే రైతు సమగ్ర సర్వేద్వారా ఒక అంచనాకు వచ్చిన అధికారులు రైతుల సంఖ్య, సాగు విస్తీర్ణం పంటల సాగు వంటి వివరాలకే సమగ్రంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు. జిల్లాలో సమగ్ర సర్వే దాదాపు 85శాతం పూర్తయిందని జిల్లా అధికారులు చెబుతున్నారు. ఆయా వివరాలను మా భూమి, మా పంట యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. రైతు సమగ్ర సర్వే పూర్తి కాగానే వచ్చే సంవత్సరం నుంచి రూ.8 వేల పంట పెట్టుబడి పథకాన్ని ప్రభుత్వం అమలుచేసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

100 మంది రైతుల జాబితా సిద్ధం..

రైతు సమాఖ్యల ఏర్పాటు సన్నాహకంగా సీఎం కేసీఆర్ జిల్లా రైతులతో ప్రత్యేక సమావేశానికి అధికారులు



సీఎం కేసీఆర్ ముఖాముఖికి ఎంపికైన రైతుల జాబితా ఇదే..

ఏర్పాట్లు చేస్తున్నారు. వచ్చే సీజన్ నుంచి 24 గంటల విద్యుత్ సరఫరా, వచ్చే సంవత్సరంలో రూ.8వేల పంట పెట్టుబడుల కోసం క్షేత్రస్థాయిలో పథకాలను పక్కగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులతో నేరుగా చర్చిస్తూ మంచి ఫలితాలు వస్తాయని ముఖ్యమంత్రి భావిస్తున్నారని అధికారులు పెర్కోంటున్నారు. ప్రతీ జిల్లా నుంచి 100 మంది రైతులను ఎంపిక చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాలోని 22 మండలాల్లో 100 క్లస్టరను వ్యవసాయాశాఖ ఏర్పాటు చేసింది. ఈ క్లస్టర్లలోనికి ఒక్కో రైతును ఎంపిక చేసి వందమంది అనుభవజ్ఞులైన రైతుల జాబితాను సిద్ధం చేశారు. రైతులకు సంబంధించిన పూర్తి వివరాలతో జాబితాను రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్‌కు జిల్లా అధికారులు పంపించారు.

ప్రత్యేక కమిటీల ఏర్పాటుకు చర్యలు ..

కామారెడ్డి జిల్లాలో 4,39,618మంది రైతులు ఉండగా, 5,41,524హెక్టార్ల విస్తీర్ణంలో వివిధ రకాల పంటలు సాగవుతున్నాయి. పంటల వారీగా పంట కాలనీలను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. ఇందులో భాగంగానే గ్రామ కమిటీ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీల్లోని వారిని రిసోర్స్ పర్సన్‌లుగా ఏర్పాటు చేసి వారి ద్వారా రూ.8వేల పెట్టుబడి రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ రిసోర్స్ పర్సన్‌లు క్షేత్రస్థాయిలో రైతులు ప్రతీ సంవత్సరం, ఖరీఫ్, రబీలో ఎన్ని పంటలు పండిస్తున్నారో పరిశీలిస్తున్నారు. తర్వాత రైతుల ఖాతాలో పెట్టుబడి డబ్బులు జమ చేయనున్నారు. ఈ పథకం పక్కాగా జరిగితే జిల్లాలోని రైతులకు ఎంతో ఊరట కలుగనుంది.

రైతు వేదిక భవనాల నిర్మాణానికి ఏర్పాట్లు

రైతుల సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు, పంటల సాగుపై శిక్షణకై, పండించిన పంటను, సబ్సిడీ ఎరువులను నిల్వ చేసేందుకు వీలుగా రైతు వేధిక భవ నాలను నిర్మించాలని ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఒక్కో క్లస్టర్ వద్ద రైతు వేదిక భవనాలను నిర్మించాలని ప్రభుత్వం ఇప్పటికే ఆయా జిల్లాల సంబందిత శాఖ అధికారులకు అదేశాలు జారీ చేశారు. 5వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేశారు. ప్రతీ క్లస్టర్‌కు ఒక రైతు వేదిక భవనం ఉండేలా జిల్లాలోని వంద క్లస్టర్లకు వంద భవనాలను నిర్మించనున్నారు. ఒక్కో రైతు వేధిక భవనానికి ప్రభుత్వం రూ.5లక్షలు కేటాయించనుంది. ఈ భవనాల నిర్మాణానికై అర ఎకరం స్థలం ఇవ్వాలంటూ వ్యవసాయాశాఖ అధికారులు కలెక్టర్ ద్వారా రెవెన్యూ శాఖ అధికారులకు లేఖ పెట్టారు. ప్రస్తుతం స్థలం సేకరణలో రెవెన్యూ అధికారులు నిమగ్నమయ్యారు. స్థలాలు ఖరారు కాగానే పూర్తి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తామని కామారెడ్డి జిల్లా అధికారులు తెలిపారు.

కరుణించిన వరుణుడు!

❖ ఎండిపోతున్న పంటలకు జీవం పోసిన చిరు జల్లులు ❖ కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 232.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

ఆంధ్రజ్యోతి-కామారెడ్డి: ఈ సీజన్‌లో ముందస్తుగా తొలకరి పలకరించినప్పటికీ ఆ తర్వాత భారీ వర్షాలు పడలేదు. నెల రోజులుగా వరుణుడు ముఖం చాటేయడంతో రైతులు వేసిన పంటలు ఎండుముఖం పట్టాయి. దీంతో వర్షాలు లేక రైతులు ఆందోళన చెందుతున్న తరుణంలో సోమ, మంగళవారాల్లో కురిసిన వర్షపు జల్లులు రైతుల్లో కొంత ఆశలు రేపాయి. ముఖ్యంగా వాడి పోతున్న ఆరుతడి పంటలకు ఈ జల్లులు జీవం పోసినట్లు అయ్యింది. వరి పంటలు మాత్రం భారీ వర్షాలు కురుస్తే గానీ గట్టెక్కె పరిస్థితి కనబడడం లేదు. కామారెడ్డి జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న జల్లులతో రైతుల్లో ఆశలు నెలకొంటున్నాయి. జిల్లా వ్యాప్తంగా 232.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కాగా అ త్యధికంగా గాంధారి మండలంలో 40.4 మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

22 మండలాల్లో మోస్తరు వర్షపాతం నమోదు..

కామారెడ్డి జిల్లాలో సోమవారం రాత్రి, మంగళవారం ముసురుతో కూడిన వర్షం కురిసింది. జిల్లాలోని 22 మండలాల్లో మోస్తరు వర్షపాతం నమోదైంది. జిల్లా వ్యాప్తంగా 232.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా గాంధారి మండలంలో 40.4. మిల్లీమీటర్ల వర్షం కురిసింది. బాన్సువాడలో 22.8 మిల్లీమీటర్లు, సదాశివనగర్‌లో 25.6 మిల్లీమీటర్లు, బీర్కుర్‌లో 8.4 మిల్లీమీటర్లు, పిట్లంలో 4.2 మిల్లీమీటర్లు, మాచారెడ్డిలో 5.2 మిల్లీమీటర్లు, నిజాంసాగర్‌లో మిల్లీమీటర్లు, ఎల్లారెడ్డిలో 13.6మిల్లీమీటర్లు, నాగిరెడ్డిపేటలో 4.2 మిల్లీమీటర్లు, కామారెడ్డిలో 7.4 మిల్లీమీటర్లు, బిచ్కుందలో 9.0మిల్లీమీటర్లు, మద్నూర్‌లో 8.4మిల్లీమీటర్లు, లింగంపేట్‌లో 34.4మిల్లీమీటర్లు, తాడ్వాయిలో 35మిల్లీమీటర్లు, దోమకొండలో 3.6 మిల్లీమీటర్లు,, జుక్కల్‌లో 10.4మిల్లీమీటర్ల వర్షం కురిసింది.

'ఆరుతడి'కి జీవం..

నెల రోజులుగా ముఖం చాటేసిన వరుణుడు ఎట్టకేలకు కరుణించాడు. జిల్లాలో పంటలు ఎండిపోతున్న తరుణంలో జల్లులు కురవడంతో ఆరుతడి పంటలకు జీవంపోసినట్లు అయింది. జిల్లాలో ప్రధానంగా మొక్కజొన్న, పత్తి, సోయా, పప్పు దినుసుల పంటలను రైతులు అధిక మొత్తంలో వేశారు.. మొక్కజొన్న 32,764 ఎకరాల్లో సాగవుతుందని అంచనా వేయగా ఇప్పటి వరకు 63,226 ఎకరాల్లో రైతులు సాగు చేస్తున్నారు. పత్తి సాధారణ విస్తీరణం 32,360 ఎకరాలైతే ఇప్పటి వరకు 49,781 ఎకరాల విస్తీర్ణంలో సాగవుతున్నాయి.



కామారెడ్డి జిల్లా కేంద్రంలో కురుస్తున్న జల్లులు

భారీ వర్షాలు పడితేనే వరికి ఊపిరి..

జిల్లాలో వేసిన వరి నారు మళ్లు ఎండుముఖం పట్టాయి. ఈ వరి పంటకు చదురు మదురు వర్షాలు మేలు చేకూర్చాలని రైతులు ఆశిస్తున్నారు. భారీ వర్షాలు పడితే గానీ గట్టెక్కే పరిస్థితి ఉండదని రైతులు వాపోతున్నారు. భారీ వర్షాలు పడితే వరి పంటకు మేలు జరుగుతుందని రైతులు తెలిపారు.



'ఆంధ్రజ్యోతి' విజిట్

డిచ్‌పల్లి రైల్వేస్టేషన్


డిచ్‌పల్లి రైల్వేస్టేషన్‌లో..
సమస్యల కూత

● యూనివర్సిటీ, బెటాలియన్ ఉన్నా.. ప్రయోజనం సున్నా ● పట్టించుకోని ఎంపీ, ఎమ్మెల్యేలు

డిచ్‌పల్లి: డిచ్‌పల్లి రైల్వేస్టేషన్‌లో సమస్యలు కూత పెడుతున్నాయి. ఈ స్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపని కారణంగా విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లా కేంద్రానికి 13కిలో మీటర్ల దూరంలో ఉన్న డిచ్‌పల్లి రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలపని కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పార్లమెంట్ సభ్యురాలికి ఎన్నోమార్లు వర్సిటీ విద్యార్థులు, అధ్యాపకులు, బెటాలియన్ పోలీసు అధికారులు విన్నవించినా ఫలితం మాత్రం శూన్యం. ఇప్పటికైనా దేవగిరి ఎక్స్‌ప్రెస్‌తో పాటు సికింద్రాబాద్ నుంచి నాందేడ్, అమరావతి ఎక్స్‌ప్రెస్ రైళ్లను డిచ్‌పల్లిలో నిలిపి విధంగా ఎంపీ కవిత, జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు. జిల్లా కేంద్రానికి పదమూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న డిచ్‌పల్లి రైల్వేస్టేషన్ సమస్యలతో సతమతమవుతున్నా ఇటు రైల్వే అధికారులు కానీ, అటు ప్రజాప్రతినిధులు గానీ పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. నైజాం కాలంలో రైల్వేస్టేషన్ ఏర్పాటు జరిగినా ఇప్పటికీ ఎక్స్‌ప్రెస్ రైళ్లు డిచ్‌పల్లి రైల్వేస్టేషన్‌లో నిలుపుదల లేక వ్యాపారులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పార్లమెంట్ సభ్యురాలిగా బాధ్యతలు స్వీకరించిన కల్వకుంట్ల కవిత డిచ్‌పల్లి రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ల నిలిపివేతకు తప్పక కృషి చేస్తానని హామీ ఇచ్చి రెండున్నర ఏళ్లు గడిచినా ఇంతవరకు ఆ హామీ హామీగానే మిగిలిపోయింది. ఇస్లాంపూరా రైల్వేగేటు వద్ద పాదాచారుల వంతెన ఏర్పాటు కల గానే మిగిలిపోయింది. వంతెన ఏర్పాటు లేక గన్‌పూర్, ముల్లంగి, కులాస్‌పూర్, ఖిల్లాడిచ్‌పల్లి గ్రామాల ప్రజలు గ్రామాలకు వెళ్లాలంటే పట్టాలను దాటుతూ నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైల్వే అధికారులు ఆదాయంపై దృష్టిసారించినా సమస్యల పరిష్కారంలో తమకేమీ పట్టనట్లు వ్యవహరించడం వల్ల రైల్వేస్టేషన్ సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. ఈ స్టేషన్‌లో మెర్క్యూరి లైట్లు ఏర్పాటు చేసినా అవి రాత్రివేళలో పని చేయడం లేదు. రైల్వేస్టేషన్ ముందుభాగంలో పచ్చని గడ్డితో కళకళలాడాల్సిన పైలాన్ నాలుగేళ్లుగా నీళ్లలేక ఎండిపోయింది. నిజాంపూరాలో నిర్మించిన సిబ్బంది క్వార్టర్స్ ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ సమస్యలకు నిలయాలుగా మారాయి. క్వార్టర్స్ చుట్టూ పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు నిండిపోయాయి. రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన గడియారం ఆనవాళ్లు లేకుండా మారిపోయింది. తెలంగాణ విశ్వవిద్యాలయం, తెలంగాణ పోలీస్ బెటాలియన్, నియోజకవర్గానికి కేంద్రబిందువైన డిచ్‌పల్లిలో ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలుపుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎంపీ కవిత, ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, ఎమ్మెల్సీలు వీజీగౌడ్, భూపతిరెడ్డి, డి.శ్రీనివాస్‌లపై ఎంతైనా ఉంది. రైల్వేస్టేషన్ అధికారులు స్పందించి స్టేషన్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, క్వార్టర్స్‌ను బాగు చేయాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.



సమస్యలకు నిలయాలుగా మారిన రైల్వేక్వార్టర్స్



పాడైపోయిన గడియారం

కామారెడ్డికే.. తలమానికం కాబోతున్న..
అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువు



పర్యాటక శోభను సంతరించుకోనున్న అడ్లూర్‌ఎల్లారెడ్డి పెద్ద చెరువు

స్పెషల్ స్టోరీ

● రూ.50 కోట్లతో పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి చర్యలు
● హర్షం వ్యక్తం చేస్తున్న మండల ప్రజలు

సదాశివనగర్ రూరల్: అడ్లూర్‌ఎల్లారెడ్డి పెద్ద చెరువు కామారెడ్డికే తలమానికం కాబోతోంది. పర్యాటక క్షేత్రంగా అవతరించనుంది. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పనులతో ఓ ప్రత్యేకత సంతరించుకోబోతోంది అడ్లూర్‌ఎల్లారెడ్డి చెరువు. ముఖ్యమంత్రి హరితహారం మొదటి విడత కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి జిల్లా నిజామాబాద్‌కు బస్సుయాత్ర ద్వారా వస్తున్న సమయంలో జాతీయ రహదారికి ఆనుకోని ఉన్న అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు విశిష్టతను తెలుసుకున్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ముఖ్యమంత్రికి పెద్ద చెరువు గురించి వివరించారు. ఆ రోజు నుండి నూతనంగా అవతరించిన కామారెడ్డి జిల్లాకు పెద్ద చెరువు ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలన్న ముఖ్యమంత్రి ఆలోచనను ఎమ్మెల్యే రవీందర్‌రెడ్డి ప్రతీసారి సీఎంకు గుర్తుచేయడంతో అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువు పర్యాటక కేంద్రంగా మార్చడానికి ముఖ్యమంత్రి ఆమోదం లభించింది.

ముఖ్యమంత్రి నుంచి ఆమోదంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి- 44కు ఆనుకొని ఉండడంతో ఆదిలాబాద్, నిర్మల్, భైంసా, బోధన్, నిజామాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్, కరీంనగర్, జగిత్యాల్ జిల్లాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా రూ.50 కోట్లతో పర్యాటక కేంద్రంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందనుంది. దక్షిణ తెలంగాణ ప్రజలకు కామారెడ్డి జిల్లాలో ఒక పర్యాటక క్షేత్రం కనువిందు కాబోతుంది. ముఖ్యమంత్రి ప్రకటన వెలువడడంతో ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి, మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కలెక్టర్ సత్యనారాయణ, ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్‌ను ఎప్పటికప్పుడు పర్య వేక్షణ చేస్తు చెరువు కట్టను శుభ్రం చేసే పనిని వేగవంతంగా కొనసాగే విధంగా చూస్తున్నారు. త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంఖుస్థాపన చేయించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. చెరువులో బోటింగ్, చెరువు కట్టను ఆనుకోని ఉన్న స్థలంలో పార్కింగ్, గార్డెన్, రిసార్ట్‌లు ఏర్పాటు చేసి పర్యటకులను అకట్టుకునే విధంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీనితో సదాశివనగర్ మండలానికి ఎంతో విశిష్టత చేకూరబోతున్నందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



పెద్ద చెరువు కట్టను శుభ్రం చేయించిన దృశ్యం

● ఇదీ చెరువు విశిష్టత..

752 ఎకరాల శిఖం కలిగి 1506 ఎకరాలకు సాగు నీరందిస్తూ అడ్లూర్‌ఎల్లారెడ్డి, కుప్రియాల్, రంగంపేట్, మోషన్‌పూర్, పోసానిపేట్, అడ్లూర్, ఇస్రోజివాడి గ్రామాల రైతులకు వరప్రదాయనిగా పేరుగాంచింది అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువు. ఈ చెరువు జీవ చెరువుగా ఉండి టెక్రియాల్, కుప్రియాల్, బ్రాహ్మణపల్లి, కాలోజివాడి, దేవాయిపల్లి, అడ్లూర్‌ఎల్లారెడ్డి గ్రామాల పశువులకు దప్పిక తీరుస్తుంది. 150 ఎంసీఎఫ్‌టీ నీటి సామర్థ్యం కలిగిన ఈ చెరువు ఒకసారి నీటితో నిండి ఉందంటే 1500ల ఎకరాల వరి పంటకు రెండు దఫాలుగా నీరందించి రైతుల అభివృద్ధికి దోహద పడుతోంది. వర్షాకాలం చెరువు నిండి అలుగు పొంగితే ఆ అందాలను తిలకించడానికి కామారెడ్డి పట్టణ ప్రజలతో పాటు టెక్రియాల్, అడ్లూర్‌ఎల్లారెడ్డి, కుప్రియాల్ గ్రామస్థులే కాకుండా జాతీయ రహదారి వెంబడ ప్రయాణించే ప్రయాణికులు సైతం ఇక్కడ ఆగి అందాలను తిలకించి ఆనందం పొందుతారు.



పర్యాటక రంగానికి 50.31 ఎకరాల భూమిని గుర్తించాం..

ఎల్లారెడ్డి పెద్ద చెరువు పర్యాటక క్షేత్రంగా చేయాలన్నా ప్రభుత్వం ఆలోచన చేయడంతో చెరువు కట్ట, జాతీయ రహదారికి మధ్యలో ఉన్న 50.31 ఎకరాల భూమిని గుర్తించడం జరిగింది. 1105, 1106 సర్వే నంబర్లలోని 14 ఎకరాలు పట్టాభూమి, 36.31 ఎకరాల ప్రభుత్వ భూమిగా గుర్తించాం. కుప్రియాల్ శివారులోని 914, 915 సర్వే నంబర్లలో కూడా కొంత ప్రభుత్వ భూమి ఉంది. విటన్నింటి వివరాలు సేకరించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపించాం. అడ్లూర్‌ఎల్లారెడ్డి పెద్ద చెరువు పర్యాటక రంగంగా త్వరలో అభివృద్ధి కాబోతున్నందుకు మండలానికి మంచి గుర్తింపు లభిస్తుంది.

-అమీన్‌సింగ్, సదాశివనగర్‌తహసీల్దార్



'ఆంధ్రజ్యోతి' ఫోకస్

చెట్లకింద భోజనాలు చేస్తున్న రోగుల బంధువులు

వంటగది..
మూలనపడింది !

● బోధన్ ఆసుపత్రిలో రసోయిఘర్‌కు రోగం..
● ఆరుబయటే భోజనాలు చేయాల్సిన దుస్థితి
● రసోయిఘర్ చుట్టు దుర్వాసన.. దుర్గంధం..

బోధన్: బోధన్ ఏరియా ఆసుపత్రిలో లక్షలాది రూపాయలు వెచ్చించి రసోయిఘర్‌ను నిర్మించారు. ఈ వంటగది కాస్త ఇప్పుడు మూలనపడింది. ఏరియా ఆసుపత్రికి వంటగదికి రోగం రావడంతో నయం చేసేవారే కరువయ్యారు. రసోయిఘర్‌లోకి వెళ్లి వంటలు చేసుకోవలన్నా.. అక్కడ భుజించాలన్నా.. భయపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. రసోయిఘర్ చుట్టూ దుర్వాసన, దుర్గంధం వెదజల్లుతోంది. పారిశుధ్యానికి కేరాఫ్ అడ్రస్‌గా నిలవాల్సిన ఏరియా ఆసుపత్రిలోనే అది రసోయిఘర్ పక్కనే దుర్వాసన, దుర్గంధం ఉండటం ఆసుపత్రి నిర్వహణ ఎలా ఉందో చెప్పకనే చెబుతోంది. రోగులతో పాటు ఏరియా ఆసుపత్రికి వచ్చే సహాయకులు, ఇన్ పేషెంట్లతో పాటు ఆసుపత్రిలో ఉంటున్న బంధువులు, కుటుంబీకులు భోజనం చేయాలంటే ఆరుబయటే చెట్లే దిక్కాయ్యాయి. లక్షలు వెచ్చించి రసోయిఘర్ కట్టించినా, హెచ్‌పీ గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో స్టవ్‌లు, సిలెండర్లు ఏర్పాటు చేసినా నిరుపయోగంగానే మిగిలాయి.




ఏరియా ఆసుపత్రిలోని రసోయిఘర్

● రసోయిఘర్‌పై వైద్యశాఖ నిర్లక్ష్యం..

బోధన్ ఏరియా ఆసుపత్రికి బోధన్‌తో పాటు బోధన్ మండలం, కోటగిరి, వర్ని, రుద్రూరు, ఎడపల్లి, రెంజల్ మండలాలతో పాటు పక్కనే ఉన్న మహారాష్ట్ర నుంచి నిత్యం రోగులు వస్తుంటారు. ముఖ్యంగా ఇన్‌పేషెంట్లుగా వచ్చేవారితో ఉండే సహాయకులు, బంధువులు భోజనం వండుకోవాలన్నా, భోజనం చేయాలన్నా ఇబ్బందులు ఏర్పడుతున్నాయని గత ప్రభుత్వ హయాంలో ఏరియా ఆసుపత్రి ఆవరణలో రసోయిఘర్‌ను నిర్మించారు. లక్షల రూపాయలు వెచ్చించి ఈ రసోయిఘర్ నిర్మాణం చేపట్టారు. ప్రారంభంలో ఈ రసోయిఘర్‌ను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు దా తల సహాయ, సహకారాలతో స్టవ్‌లు, సిలిండర్లు ఏర్పాటు చేశారు. హెచ్‌పీగ్యాస్‌ఏజెన్సీ ఆధ్వర్యంలో సిలెండర్లు, స్టవ్‌లు ఏర్పాటు చేయగా రోగుల బంధువులు ఇక్కడే భోజనాలు వండుకుని తినేవారు. కానీ నేడు ఆ రసోయిఘర్‌కు నిర్లక్ష్యం కారణంగా సుస్తీ చేసింది. రసోయిఘర్ చుట్టూ అపరిశుభ్రత పేరుకుపోయి దుర్గంధంగా మారింది. పేరుకు పెద్ద ఆసుపత్రి అయినా పరిశుభ్రత మాటే లేదు. వంటలు వండుకునే చోటు, తినేచోటు పరిశుభ్రంగా లేకపోవడంతో అక్కడ వంటలు వండేవారు లేరు.. తినేవారు లేకుండా పోయారు. రసోయిఘర్‌లోని స్టవ్‌లు, సిలెండర్లు కూడా మాయమయ్యాయి. ప్రస్తుతం రసోయిఘర్ ఉట్టి గోడలకు పరిమితమైంది. రోగులతో పాటు వచ్చే బంధువులు, సహాయకులు తాము తెచ్చుకున్న భోజనాలను ఆసుపత్రి ఆవరణలో చెట్ల కింద, ఆరుబయట కూర్చుని భుజించాల్సిన దుస్థితి వచ్చింది. వంద పడకల ఆసుపత్రిలో ఇదెక్కడి దుస్థితో అంతుచిక్కడం లేదు. రసోయిఘర్ నిర్మించినా, స్టవ్‌లు, సిలెండర్లు ఏర్పాటు చేసినా పర్యవేక్షణ లేకపోవడం పారిశుధ్యం, దృష్టి పెట్టకపోవడం అన్ని వెరసి రసోయిఘర్‌ను మూలనపడేశాయి.

చెట్ల కిందే భోజనాలు చేయాల్సి వస్తోంది..



బోధన్ జలాల్‌బుకారి దర్గా ప్రాంతంలో ఉంటాం. నా కొడుకు అనారోగ్యం పాలయ్యాడు. దీంతో సర్కారు ఆసుపత్రికి తీసుకొచ్చాం. ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది. భోజనాలు చేయడానికి ఆసుపత్రి వెనుకభాగం రసోయిఘర్ వైపు వెళ్తే అక్కడ కంపు కొడుతోంది. దీంతో చెట్ల కిందనే కూర్చొని భోజనాలు చేయాలని పరిస్థితి ఏర్పడింది.

- అబ్దుల్లా, రోగిబంధువు, బోధన్

ఇంటి దగ్గర వండుకుని వస్తున్నాం..



మాది బోధన్ మండలం పెగడాపల్లి. ఇక్కడ సర్కారు దవాఖానలో వైద్యం కోసం వచ్చాం. డాక్టర్ వారం రోజుల పాటు ఆసుపత్రిలో వైద్యం చేయించుకోవాలన్నారు. ప్రతీరోజు ఊరి నుండి భోజనం వండుకుని తెచ్చుకుని చెట్లకింద తింటున్నాం. ఆసుపత్రి వెనుక వైపు రసోయిఘర్ ప్రాంతం దుర్గంధంగా ఉండటంతో చెట్ల కిందే భోజనాలు చేస్తున్నాం. రసోయిఘర్‌ను బాగు చేయాలి.

- గంగవ్వ, పెగడాపల్లి



సభాస్థలికి వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసిన స్వాగతతోరణం

శ్రీరాంసాగర్..
గులాబీమయం

మెండోర : శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథక ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ బుధవారం రాత్రి రానున్నండటంతో పోచంపాడ్ టీఆర్ఎస్ జెండాలు, తోరణాలతో గులాబీమయంగా మారింది. సభావేదికను అందంగా ముస్తాబు చేస్తున్నారు. జాతీయ రహదారులు, కూడళ్లు, గులాబీ జెండాలతో, కేసీర్ చిత్ర పటాలతో, స్వాగత తోరణాలతో గులాబీ మయమయ్యాయి. సభ ముఖ్య రహదారి వద్ద కళాతోరణం రైతులకు నాయకులకు ఆహ్వానం పలుకుతుంది. సుమారు 50 ఎకరాల సువిశాలమైన స్థలంలో వేదికను ఏర్పాటు చేస్తున్నారు. సభాస్థలానికి ఆర కిలోమీటర్ దూరంలో హెలిప్యాడ్ సిద్ధం చేశారు. సీఎం కేసిఆర్ సభాస్థలికి చేరుకోవడానికి వివిధ గ్రామాల గుండా వచ్చే రహదారులను రైతులకు ఇబ్బంది కలగ కుండా ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం బస చేయడానికి గెస్ట్‌హౌసును ముస్తాబు చేశారు.

ఫొటో న్యూస్



టీఆర్ఎస్ జెండాలు, ఫ్లెక్సీలతో కళకళలాడుతున్న పోచంపాడ్ రహదారి

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 3వ వారం



సుదర్శన్

35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మీ కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00,6.00,9.00
SVC సంగీత్ - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,11.45,2.30,5.15,8.00,10.00,10.45
PVR ఇన్‌ఆర్బిట్ మాల్ - మాదాపూర్ 10.15,1.05,7.35,10.40
PVR బంజారాహిల్స్ - 12.45,7.35,11.00
PVR సెంట్రల్ ఎ/సి - పంజాగుట్ట 10.05,1.15,7.45,10.40
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి 10.25,1.30,4.30,7.40,10.45

Cinemas AMEERPET అమీర్‌పేట్ 10.40,1.30,4.30,7.30
Cinemas SHAMEERPET శామీర్‌పేట్ 1.40,7.40
Cinépolis KUKATPALLY 1.30,7.15,10.45
Cinépolis సినీపోలీస్ ఎ/సి - మల్కాజ్‌గిరి 10.30,1.20,7.40,11.00
Cinépolis సినీపోలీస్ ఎ/సి - అత్తాపూర్ 11.10,1.20,5.15,7.40,10.45
TIVOLI SECUNDERABAD 11.00,1.50,4.40,7.40,10.40
Cine Planet 10.40,1.20,4.25,7.25,10.15

మీరాజ్ సినీమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.10,1.20,7.20,10.50
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 10.45,1.30,4.30,7.25,10.25
T ఎ/సి - 2.00,6.00,9.00
INOX జివికె మాల్ - బంజారాహిల్స్ 1.35,4.30,7.25,10.40
INOX M.P. Mall 1.20,4.20,7.20,10.20

ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి 10.50,1.35,7.35,10.30
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.40,4.40,7.30,10.30
ASIAN రాధికా ఎ/సి - కాప్రా 1.35,4.35,7.30,10.20
ASIAN SHIVA GANGA - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
BVK MULTIPLEX L.B.NAGAR - 11.00,4.30,7.15,10.15

Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
ASIAN SHAH SHAHENSHAH షా - చింతల్ - 2.15,6.15
ASIAN 11.00,1.25,7.40,10.00
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్ 10.50,1.50,7.30,10.20
ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30
అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
భుజంగ - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15,2.15,6.15,9.15
నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00,2.00,6.00,9.00

సంతోష్ - అబిడ్స్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిపూజా - సూరారం 11.00,2.00,6.00,9.00
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
లక్ష్మి - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00
SSV సినీస్క్వేర్ - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
గెలాక్సీ - టోలిచౌకి 11.00,2.00,6.00,9.00
విమల్ - బాల్‌నగర్ 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
SVC దేవి 70 ఎ/సి - జనగాం
SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్

రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మీ - మహబూబాబాద్
భవాని ఎ/సి - ఖాజిపేట్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
ఊర్వశి - భూపాల్‌పల్లి
జయ డీలక్స్ - పరకాల
రామకృష్ణ - తొర్రూర్
లక్ష్మి ఎ/సి - మర్రిపెడ
మహాలక్ష్మి - స్టేషన్‌ఘన్‌పూర్
వెంకటేశ్వర - ఏటూరునాగారం
బాలాజి - చేర్యాల
మెహర్ రంగ - పసర
శ్రీలక్ష్మి - డోర్నకల్
దుర్గ ఎ/సి - బోనకల్
తిరుమల - ములుగు

ఖమ్మం

వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు
శాంతి ఎ/సి - మధిర
వెంకటదుర్గా - అశ్వారావుపేట
రఘు పిక్చర్‌ప్యాలేస్ - చర్ల
బాలాజీ - దమ్మాపేట
లక్ష్మీ శ్రీనివాస - ఎన్కూర్
జగదాంబ - వెంకటాపురం

కరీంనగర్

తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్లా
సంగీత - పెద్దపల్లి
లక్ష్మి ఎ/సి - మెట్‌పల్లి
లక్ష్మి ఎ/సి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్ - జమ్మికుంట
శ్రీరాజ రాజేశ్వర - వేములవాడ
రాజశ్రీ ఎ/సి - రాయకల్

నిజామాబాద్

విజయ - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
సుదర్శన్ ఎ/సి - భీంగల్
వెంకటేశ్వర - బోధన్
వెంకటేశ్వర - పెబ్బేరు

మహబూబ్‌నగర్

తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర ఎ/సి - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - ఐజా
వెంకటరమణ - మక్తాల్
హైటెక్ ఎ/సి - ఆత్మకూర్
వెంకటేశ్వర - ఆమన్‌గల్
అచ్చిరెడ్డి - హాలియ
శ్రీనివాస - కడ్తాల్

నల్గొండ

తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ
మల్లేశ్వరి- తిరుమలగిరి

ఆదిలాబాద్

మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి
తిరుమల కాంప్లెక్స్ - సిసి రాంనగర్
శ్రీనివాస ఎ/సి - చెన్నూరు
కమల ఎ/సి - భైంసా
లక్ష్మి ఎ/సి - ఖానాపూర్
ఆనంద్‌రాయల్ - దిండి

మెదక్

సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామా ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మోహన్ -జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
వెంకటేశ్వర - జోగిపేట
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామయంపేట్
సువర్ణ - నారాయణ్‌ఖేడ్
శ్రీనివాస ఎ/సి - దుబ్బాక

రంగారెడ్డి

సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి
లక్ష్మి ఎ/సి - శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూర్

పద్మనాభ - రాయచూర్
సందీప్ ఎ/సి - గంగావతి
శరణుభసవేశ్వర - సింధనూర్

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
కుమార్ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
Cinemax బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
Cinemax లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
MULTIPLEX BVK విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట
టివోలి ఎక్స్‌ట్రీమ్ ఎ/సి - సికింద్రాబాద్
సినీటౌన్ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్
గంగ 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
షా 70 ఎంఎం ఎ/సి - చింతల్
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్
వెంకటాద్రి 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్
రాఘవేంద్ర 70 ఎ/సి - మల్కాజ్‌గిరి
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
శ్రీలత 70 ఎంఎం - రామచంద్రాపురం
శ్రీనివాస 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్

అంబ 70 ఎంఎం ఎ/సి - మెహిదీపట్నం
సూపర్ 70 ఎంఎం ఎ/సి - బాలాపూర్
ఆరాధన 70 ఎంఎం ఎ/సి - తార్నాక
స్వప్న 70 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్
రుక్మిణి 70 ఎంఎం ఎ/సి - పటాన్‌చెరు
శ్రీసాయిపూజ 70 ఎంఎం - సూరారం
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్
సంతోష్ 70 ఎంఎం - ఇబ్రహీంపట్నం
సెలెక్ట్ 70 ఎంఎం ఎ/సి - మచ్చబొల్లారం
వెంకటసాయి 70 ఎంఎం ఎ/సి - కీసర
లక్ష్మి 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్

మరియు మీ అభిమాన థియేటర్లలో



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

సంధ్య 35 - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
సత్యం - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్ 11.00,2.15,6.00,9.30
అంబ - మెహిదీపట్నం 11.30,2.30,6.30,9.30

PRASADS ఎ/సి - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.15,1.45,4.15,7.30,10.00,10.45
PVR 10.10,1.35,4.10,7.35,10.45
PVR బంజారాహిల్స్ - 10.00,3.50,11.00
PVR 10.10,12.45,4.20,7.15,10.50
PVR 10.00,11.25,1.35,3.25,6.50,10.15,11.00
INOX 10.10,1.20,4.20,7.20,10.30
INOX 10.00,3.50,6.50,10.00
Cinemax AMEERPET 10.10,1.20,7.35,10.50
Cinemax SHAMEERPET ఎ/సి - 10.15,4.30,10.45
Cinépolis 10.00,4.20,7.20,10.40
Cinépolis 10.00,4.20,7.40,10.40
Cinépolis 10.10,4.10,7.30,10.45
TIVOLI సికింద్రాబాద్ - 11.00,2.45,10.30
Cine Planet - 10.15,1.25,4.15,7.30,10.30
10.00,4.20,7.30,10.20
T ఎ/సి - 11.00,2.15,6.15
ASIAN - 10.25,1.40,4.25,4.35,7.40,10.25
CINEPRIDE - 11.00,2.15,6.00,9.15
ASIAN - 10.30,4.30,7.40,10.40
ASIAN - 10.30,1.30,4.20,7.10,10.35
ASIAN RADHIKA - 10.30,4.25,7.20,10.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 11.00,9.15
Cinetown ఎ/సి - మియాపూర్ 11.00
MULTIPLEX BVK ఎ/సి - 10.40,1.40,4.30
ASIAN SHAH - చింతల్ 11.15,6.30
ASIAN - 10.30,4.25,6.55,10.30
GEETHA ASIAN - 10.20,1.25,7.35,10.40
SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 మల్టీప్లెక్స్ - వరంగల్

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.15	విజేత ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	వెంకటేశ్వర - వలిగొండ 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00	కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00	రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00	శారదా ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్ 11.00,2.00,6.00,9.00	స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,2.15,6.00,9.00	జగదాంబ - ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
శ్రీదేవి ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15	శ్రీరామా - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00	కృష్ణ సినిమ - నాగారం 11.30,2.30,6.30,9.30
సాయిరంగా - మియాపూర్ 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.30,2.30,6.30,9.30	మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ - వనస్థలిపురం 11.00,2.15,6.15,9.15	జ్యోతి ఎ/సి - ఐడిఎ బొల్లారం 11.00,2.00,6.00,9.00	ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 6.00,9.00	రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు 11.00,2.00,6.00,9.00	లక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00	RK Media 7799777904



CINEPRIDE లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15AM

PRASADS - 12.45PM	Cinépolis - 2.00PM
PVR - 05.00PM	Cinépolis - 3.30PM
PVR - 01.30PM	T ఎ/సి - 11.15AM
PVR - 10.30PM	ASIAN - 11.00AM
INOX - 4.30PM	ASIAN - 10.50PM
INOX - 11.00PM	Cine Planet - 11.00AM
రామకృష్ణ - వరంగల్	మహేశ్వరి - మహబూబ్‌నగర్
కిన్నెరసాని - ఖమ్మం	అలంకార్ - సూర్యాపేట
ఉషాప్రసాద్ - నిజామాబాద్	కృష్ణప్రియ - కోదాడ

N CINEMAS 9000181796

ఆంధ్రజ్యోతి
16 6
బాల్కొండ
నిజామాబాద్ । బుధవారం 9 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

హలో..హలో.. కమ్మర్‌పల్లి మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	9989050835	ఏపీఎం	8790990172	ఏఈ ట్రాన్స్‌కో	9440811640
తహసీల్దార్	9491036906	ఏపీవో	7095510115	ఏవో	7288894583
ఈవోపీఆర్డీ	8333852397	ఎంఈవో	7396245978	ఉ.తహసీల్దార్	9721824174
ఎస్సై	9440795458	ఏఈపీఆర్	9848423005	కస్తూర్బా స్కూల్ ప్రత్యేకాధికారి	9493548697
ఎఫ్ఆర్‌వో	7382633362	ఏఈ ఇరిగేషన్	9704917669		

ఇంటర్వ్యూ

సోయాలో సస్యరక్షణ చర్యలు తప్పని సరి



మహేందర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి, బాల్కొండ

ఆంధ్రజ్యోతి: వర్షాకాలంలో సోయా పంటలను ఆశించే చీడ పీడలు ఏవి? వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమి?

ఏవో: ప్రస్తుతం సోయాను లద్దె పురుగు, కాండం తొలుచు ఈగ, పల్లాకు తెగుళ్ల పంటను ఎక్కువగా ఆశిస్తాయి.

ఆంధ్రజ్యోతి: లద్దె పురుగు సోకిన పంట ఏవిధంగా గుర్తించవచ్చు? దీని నివారణకు తీసుకోవాల్సి చర్యలు ఏమి?

ఏవో: లార్వా దశలో ఉన్న లద్దె పురుగులు సాయంత్రం నుంచి ఉదయం వరకు ఆకు పత్రహరితాన్ని తినడం వల్ల రంధ్రాలు ఏర్పడుతాయి. దీని నివారణకు ఎకరాకు మోనోక్రోటోపాస్ 500 మి.లీ, బెల్లం కిలో, 5 కేజీల తవుడును నీటిలో కలిపి పిచికారి చేయాలి.

ఆంధ్రజ్యోతి: కాండం తొలుచు ఈగ సోకినప్పుడు పంట ఎలా నశిస్తుంది? నివారణకు చర్యలు ఏవి?

ఏవో: పురుగు కాండంలోనికి ప్రవేశించి, గుజ్జును తినడం వల్ల మొక్క పూర్తిగా ఎండి పోతుంది. నివారణకు ఎకరానికి 300 గ్రా. ట్రైడోకార్బ్, 400 మి.లీ, ట్రైజోపాస్, 300 గ్రా. ఎసిఫేట్‌ను చల్లాలి.

ఆంధ్రజ్యోతి: పల్లాకు తెగుళ్ల సోకిన పంట ఏవిధంగా మారుతుంది? నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏమి?

ఏవో: వైరస్ వల్ల ఈ తెగుళ్ల సోకుతుంది. తెగుళ్ల సోకిన పంట ఆకులు పసుపు రంగులోకి మారుతాయి.

- ఏర్గట్ల

ఇన్‌చార్జీల పాలన ఇంకెన్నాళ్లు?

- కార్యదర్శుల కొరతతో పంచాయతీల్లో పాలన అస్తవ్యస్తం
- గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే
- ఇన్‌చార్జీల పాలనతో తీవ్ర ఇబ్బందులు



బాల్కొండ మండల పరిషత్ కార్యాలయం

బాల్కొండ: గ్రామ కార్యదర్శుల కొరతతో పల్లెలు అల్లాడుతున్నాయి. పట్టించుకునే వారు లేక గ్రామాలు తల్లడిల్లుతున్నాయి. జిల్లాలో భారీగా పంచాయతీ కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉన్నాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఫలితంగా పాలన పూర్తిగా గాడి తప్పుతోంది. ఏ ఒక్కరు పట్టించుకున్న దాఖలాలు లేదు. కార్యదర్శుల పోస్టులు భారీగా ఖాళీగా ఉండడంతో గ్రామ పంచాయతీల్లో పనులు సక్రమంగా జరగడం లేదు. కార్యదర్శుల కొరతతో పారిశుధ్యంలోపం, బకాయిలు పెరిగిపోతున్నాయి. ఏళ్ల తరబడి కార్యదర్శుల పోస్టులు ఖాళీగా ఉండడంతో పంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం వేసవి సమీపిస్తుండడంతో తాగు నీరు సక్రమంగా సరఫరా జరుగుతుందోలేదోనని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి ఇన్‌చార్జీల పాలనతో నెట్టుకస్తున్నారు. దీంతో వందలాది గ్రామాల్లో పారిశుధ్యం లోపిస్తోంది. ఒక్కో క్లస్టర్‌కు ఒక్క కార్యదర్శి నియమించాలని ప్రభుత్వం నిర్ణహించింది. అయితే జిల్లాలో తక్కువ కార్యదర్శులు ఉండడంతో ఇన్‌చార్జిలను నియమించారు. వెరసి పంచాయతీ పరిధిలో రూ. లక్షల్లో ఇంటి పన్నులు, ఇతర పన్ను బకాయిలు పేరుకుపోతున్నాయి. పంచాయతీ కార్యదర్శి లేక ప్రజలు పన్నులు చెల్లించడం లేదు. గ్రామాల్లో అభివృద్ధి కోసం గ్రామాభివృద్ధి కమిటీలు తీర్మానం చేసి గ్రామాల్లో ప్రచారం ద్వారా పన్నులు వసూలు చేసేందుకు కృషి చేస్తున్నారు. ఏ చిన్న సమస్యకైనా కార్యదర్శి అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీల్లో ప్రజలు జనన, మరణ ధృవీకరణ, ఇతరత్రా పత్రాలు పొందాలంటే ప్రజలు పడుతున్న బాధలు వర్ణనతీతం. కార్యదర్శులు అందుబాటులో లేక పోవడంతో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు తీసుకోవడం కోసం ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మూడు మండలాల్లో 25 గ్రామ పంచాయతీలకు గానూ ఆరుగురు పంచాయతీ కార్యదర్శులు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్‌లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. అయితే ఇన్‌చార్జిలతో పోస్టింగ్ ఉన్న గ్రామాలకు న్యాయం చేయలేకపోతున్నామని పలువురు పంచాయతీ కార్యదర్శులు పేర్కొంటున్నారు.

ఓ ఒక్క గ్రామానికీ న్యాయం చేయలేకపోతున్నాం..



మూడు మండలాల్లో 25 గ్రామాలకు 6గురు జీపీ కార్యదర్శులు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లు ఉండడంతో గ్రామాలకు పూర్తి న్యాయం చేయలేక పోతున్నాము. ప్రభుత్వం కార్యదర్శుల పోస్టులు భర్తీ చేయాలి. గ్రామాల్లో పన్ను బకాయిల వసూలు కోసం స్పెషల్ డ్రైవ్ చేపడుతాం. కార్యదర్శుల కొరత కారణంగా పన్ను వసూల్లో జాప్యం జరుగుతోంది. కార్యదర్శులు నియమిస్తే సమస్యలు త్వరిత గతిన పరిష్కారమయ్యే వీలుంటుంది.

- శ్రీనివాస్, ఎంపీడీవో, బాల్కొండ

ఇన్‌చార్జీల పాలనతో తీవ్ర ఇబ్బందులు



ఇన్‌చార్జీల పాలనతో గ్రామ పంచాయతీల్లో పాలన అస్తవ్యస్తమై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్నో ఏళ్లుగా ఇన్‌చార్జిలతోనే నెట్టుకస్తున్నారు. కార్యదర్శులు అందుబాటులో లేక పత్రాలు పొందేందుకు గ్రామాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ప్రభుత్వం పంచాయతీ కార్య దర్శుల పోస్టులు భర్తీ చేసి ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండే విధంగా కృషి చేయాలి.

- గాదెపల్లి రాజు, ఎంపీటీసీ, వన్నెల్(బీ)

దోమల నివారణ మందు పిచికారీ

బాల్కొండ: బాల్కొండ మండలం నాగాపూర్ గ్రామంలో మంగళవారం దోమల నివారణ కోసం గ్రామంలో దోమల నివారణ మందును పిచికారీ చేశారు. ప్రస్తుతం గ్రామంలో దోమల బెడద ఎక్కువగా ఉండడంతో దోమల మందుతో పాటు, ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కల నివారణ కోసం గడ్డిమందు పిచికారీ చేశారు. ప్రజలు ఇంటి ముందు నీటి నిల్వ లేకుండా జాగ్రత్త పడాలని ఉప సర్పంచ్ వెంకటేష్‌గౌడ్ సూచించారు. బహిరంగ మల విసర్జనను నిషేధించాలని అన్నారు. ప్రజలు నిల్వ నీరు లేకుండా చూడాలని, కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు తగు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, గ్రామస్థులు పాలొన్నారు.



దోమలమందును పిచికారీచేస్తున్న సిబ్బంది

జీపీ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

ఏర్గట్ల: మండల కేంద్రంలో మంగళవారం కూరగాయల మార్కెట్ వద్ద గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు స్థానిక సర్పంచ్ శివన్నోల్ల వైష్ణవి తెలిపారు. వజ్ర ట్రస్ట్ డాక్టర్ ప్రతాప్ గ్రామంలోని సుమారు వంద మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అంతే కాక అవసరమును బట్టి మందులు ఇచ్చామని ముఖ్యంగా మోతిబిందులు ఉన్న వారికి ఉచితంగా నిజామాబాద్ తీసుకెళ్లి ట్రస్ట్ ద్వారా ఆపరేష్ కూడా చేయించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

లెన్స్ స్టోరీ

మినీ స్టేడియం నిర్మాణమయ్యేనా?



బాల్కొండ: బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామ శివారులో మినీస్టేడియం ఏర్పాటు ఎప్పుడవుతుందోనని క్రీడాకారులు ఎదురుచూస్తున్నారు. బాల్కొండ నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణం చేపట్టేందుకు చిట్టాపూర్ గ్రామ శివారులోని గుట్ట ప్రాంతాన్ని స్థలం గుర్తించారు. ఏళ్ళు గడుస్తున్నా మినీ స్టేడియం కళగానే మిగిలిపోయింది. బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల క్రీడాకారుల కోసం మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని క్రీడాభిమానులు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసనాభివృద్ధిపై దృష్టి సారించాలి

- డీఈవో నాంపల్లి రాజేష్



బాల్కొండ ఆదర్శ పాఠశాలలో మొక్కలు నాటుతున్న డీఈవో

బాల్కొండ: ప్రభుత్వ పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థుల అభ్యసనాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు దృష్టి సారించాలని జిల్లా విద్యాధికారి నాంపల్లి రాజేష్ ఆదేశించారు. మంగళవారం బాల్కొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల ప్రభుత్వం ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాఠశాల్లో ఉన్న భౌతిక వనరులను సద్వినియోగం చేసుకుని, పాఠశాలల బలోపేతం కోసం కృషి చేయాలని అన్నారు. ప్రతి ప్రధానోపాధ్యాయుడు పాఠశాల ప్రొఫైల్ సిద్ధంగా ఉంచాలన్నారు. నూతన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో 6,7 తరగతుల ఆంగ్ల మాధ్యమంలో అడ్మిషన్ల సంఖ్య పెంచేలా ప్రచారం చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకం ఎస్ఎంఎస్‌లను ప్రతి రోజు విధిగా పంపాలని అన్నారు. మండల కేంద్రంలోని నెహ్రూ నగర్ కాలనీలో పాఠశాలను తెరిపించి, అందుకు అవసరమైన ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై భర్తీ చేయాలని ఎంఈవో రాజేశ్వర్‌ను ఆదేశించారు. ప్రతి పాఠశాల పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, సానిటేషన్ వర్కర్ల వేతనాలు ప్రతి నెలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చెల్లించాలని అన్నారు. అదే విధంగా మధ్యాహ్న భోజన మిల్లులు సకాలంలో మండల విద్యావనరుల కేంద్రంలో అందజేయాలన్నారు. స్వాతంత్ర వేడుకలను ఘనంగానిర్వహించాలని సూచించారు. అనంతరం నవోదయలో ప్రతిభ చూపిన విద్యార్థులను ఆయన ఘనంగా సత్కరించి, అభినందించారు. అంతకు ముందు పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్, బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండల పాఠశాలల హెచ్ఎం, సీఆర్‌పీలు పాల్గొన్నారు.

ఏర్గట్లలో 'తపస్' ఆధ్వర్యంలో రక్షాబంధన్

ఏర్గట్ల: మండల కేంద్రంలో మంగళవారం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఏర్గట్ల మండల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రక్షాబంధన్ కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి బక్కూరి రాజేశ్వర్ హాజరయ్యారు. రాఖీ పండుగల ఔన్నత్యాన్ని గురంచి ఎంఈవో విద్యార్థులకు వివరించారు. తపస్ మండల అధ్యక్షుడు లోకిని గంగాధర్ మాట్లాడుతూ మనమందరము ఈ దేశానికి రక్ష అంటూ విద్యార్థుల చేత రాఖీలు కట్టించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ దండోవోయిన సాయన్న, ఇన్‌చార్చి ప్రధానోపాధ్యాయులు సుదర్శన్, తపస్ జిల్లా కార్యదర్శి బి శౌరి రెడ్డి, నాయకులు సిలివేరి గంగాధర్, విద్యాకర్,రవికిరణ్, శ్రీహరిలు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీని కలిసిన మాజీ విప్ ఈరవత్రి అనిల్



రాహుల్‌గాంధీతో మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్

బాల్కొండ: ఏఐసీసీ ఉపాధ్యక్షుడు రాహుల్ గాంధీని మంగళవారం బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్ ఢిల్లీలో కలిశారు. ఢిల్లీలో జరిగిన ఓబీసీ సమావేశంలో పాల్గొన్న అనంతరం రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను రాహుల్‌తో చర్చించినట్లు ఆంధ్రజ్యోతితో తెలిపారు. తెలంగాణ ప్రాజెక్టులు, కేసీఆర్ ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలపై రాబోయే ఎన్నికల్లో తెరాస ఎదుర్కొనే పలు అంశాలపై సుమారు గంట పాటు చర్చించి నట్లు ఆయన పేర్కొన్నారు.

ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద బీసీ నాయకుల ధర్నా

బాల్కొండ: చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఢిల్లీ జంతర్‌మంతర్ వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ద్యాగ శేఖర్ ఆధ్వర్యంలో బాల్కొండ, ముప్కాల్ మండల బీసీ నాయకులు పాల్గొన్నారు. జాతీయ బీసీ కమీషన్‌కు ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలని, దేశ వ్యాప్త కులాల వారీగా జనాభా లెక్కలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ ముందు మహాప్రదర్శన నిర్వహించారు.

ఆంధ్రజ్యోతి
17 6
బాల్కొండ
నిజామాబాద్ । బుధవారం 9 ఆగస్టు 2017
బాల్కొండ । కమ్మర్‌పల్లి । వేల్పూర్ । మోర్తాడ్ । భీమ్‌గల్ । మెండోర । ముప్కాల్ । ఏర్గట్ల

హలో..హలో..

వేల్పూర్ మండల అధికారుల ఫోన్ నెంబర్లు

ఎంపీడీవో	7095510983	ఏపీఎం	8790990142	మం.పశువైద్యాధికారి	9603625163
తహసీల్దార్	9491036905	పీహెచ్‌సీ డాక్టర్	9440795469	ఈజీఎస్‌ఏపీవో	7095510130
ఈవోపీఆర్డీ	9347356708	ఎంఈవో	8341146834	ట్రాన్స్‌కో ఈవో	9440811636
ఎస్సై	9440795469	ఐకేపీ ఏపీఎం	8790990142	ఆర్‌డబ్ల్యూఎస్ ఈవో	8885553302
వ్యవసాయాధికారి	7288894585	ఇరిగేషన్ ఏవో	9701367502		

సీఎం సభకు రైతులు తరలిరావాలని ఆహ్వాన పత్రికల పంపిణీ

కమ్మర్‌పల్లి: ఈ నెల 10 న శ్రీరాంసాగర్ పునరజ్జీవం కార్యక్రమంలో భాగంగా నిర్వహించే సీఎం సభకు రైతులు భారీగా తరలిరావాలని కమ్మర్‌పల్లి మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు మలావత్ ప్రకాష్, ఏఎంసీ వైస్ చైర్మన్ గడ్డం స్వామి కోరారు. మంగళవారం మండంలోని కోనాపూర్ గ్రామాలో గ్రామకమిటీలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మిషన్‌భగీరథ వైస్ చైర్మన్ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పంపిన సీఎం సభ ఆహ్వాన పత్రికలను పంపిణీ చేశారు. రైతులకు మేలుకలిగించే ఈ బృహత్తర కార్యక్రమ శంకుస్థాన, సీఎం బహిరంగ సభకు భారీగా రైతులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజాగౌడ్, చిన్నారెడ్డి, పురుశోత్తం, జలందర్, గంగారెడ్డి, లక్ష్మీనారాయణ, జనాపతి రెడ్డి, బోడదేవేందర్, గంగుల లక్ష్మీనారాయణ, గ్రామా వీడీసీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

బాల్కొండలో..

బాల్కొండ: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ శంఖుస్థాపనలో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు గ్రామాల్లో జనసమీకరణ కోసం బాల్కొండ మండలం చిట్టాపూర్ గ్రామంలో మంగళవారం సర్పంచ్ తలారి నర్సుగంగాధర్ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతూ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులకు ఆహ్వాన పత్రాలతో ప్రచారం చేశారు. ఇంటికొకరు చొప్పున తరలివచ్చి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాయన్న, గంగాధర్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సీఎం సభ ఆహ్వాన పత్రికలు అందజేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

భీమ్‌గల్‌లో..

భీమ్‌గల్ : ఈ నెల 10వ తేదీన శ్రీరాంసాగర్ రివర్స్ పంపింగ్ శంకుస్థాపన కోసం పోచంపాడ్‌లో జరిగే బారీ బహిరంగా సభకు పెద్దఎత్తున ప్రజలు, రైతులు తరలిరావాలని పట్టణ టీఆర్ఎస్ నాయకులు తోపారం శ్రీనివాస్ కోరారు.

ఏర్గట్లలో..

ఏర్గట్ల: ఈ నెల 10న పోచంపాడ్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ పునరుజ్జీవన పథకం శంకుస్థాపన, బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి ఆయన కోరారు. మండల కేంద్రంలో టీఆర్ఎస్ పార్టీ మండల సమావేశంల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయంగా మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పంపిన ఆహ్వాన పత్రికలను మండలంలోని అన్నీ గ్రామాలలో గ్రామ కమిటీల ద్వారా ప్రతీ సంఘాలకు అందజేశామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండలపార్టీఅధ్యక్షుడు పూర్ణానందం, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దోంచందలో..

దోంచంద గ్రామంలో మంగళవారం టీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. గ్రామ కమిటీ సభ్యులకు టీఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి శ్రీనివాస్, రైతు విభాగం అధ్యక్షుడు పెద్ద కాపు శ్రీనివాస్‌లు సీఎం పునరుజ్జీవన పథకం, బహిరంగ సభకు ఆహ్వాన పత్రిలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడుశ్రీనివాస్, టీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మోర్తాడ్‌లో..

మోర్తాడ్: శ్రీరాంసాగర్‌లో ఈ నెల 10న జరిగే ముఖ్యమంత్రి మహాసభకు కుల సంఘాలు తరలిరావాలని ఎంపీపీ కల్లెడ చిన్నయ్య, పార్టీ అధ్యక్షుడు కల్లెడ ఏలియా కోరారు. మంగళవారం మోర్తాడ్, దొన్కల్ గ్రామాలలో కుల సంఘాలను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు.

మెండోరలో..

మెండోర: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవన పథకంలో భాగంగా 1050 కోట్లతో శంకుస్థాపన చేయడానికి వస్తున్నందున మంగళవారం వెల్కటూర్, సావెల్, కోడిచర్లలో సీఎం కేసీఆర్ సభకు రావాలని ఆహ్వాన పత్రికలను తెరాస మండల పార్టీ అధ్యక్షుడు నాగంపేట్ శేఖర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొనకంటి చిన్న గంగయ్య, చందు, చిన్నయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం పర్యటనకు భారీ బందోబస్తు

మెండోర : ఈ నెల 10వ తేదీన ఎస్సారెస్పీ పునరుజ్జీవన శంకుస్థాపనకు విచేస్తున్న సీఎం పర్యటన సందర్భంగా పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. 20 మంది డీఎస్పీలు , 50 మంది సీఐలు, 100 మంది ఎస్సైలు , 2000 మంది పోలీసులు సిబ్బందితో బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మంగళవారం నుంచి సీఎం పర్యటించే ప్రాంతాలను తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన

వేల్పూర్ : మడలంలోని లక్కోర, అమీనాపూర్ గ్రామాల పాఠశాలలో మంగళవారం ఎంఆర్ వ్యాక్సిన్‌పై వేల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాఎంఈవోలింగమూర్తి హాజరై మాట్లాడారు. ఈ నెల 17నుంచి ప్రారంభించనున్న ఎంఆర్ వ్యాక్సిన్ ను 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సులోపు పిల్లలందరు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. అనంతరం మీజిల్స్, రుబెల్లా వ్యాధి వ్యాప్తి తీసుకోవల్సిన జాగ్రత్తలను సూపర్ వైజర్ ప్రభాకర్ విద్యారు ్ధలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

'బిడ్డకు తల్లి పాలతోనే ఆరోగ్యం '

కమ్మర్‌పల్లి: శిశువులకు తల్లి పాలతోనే ఆరోగ్యం కలుగుతుందని ప్రతి తల్లి తన బిడ్డకు పాలు పట్టాలని అంగంన్‌వాడీ కార్యకర్తలు అన్నారు. తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండలంలోని కోనాసముందర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో తల్లులు, గర్భిణులకు తల్లిపాల ప్రాముఖ్యత, పాలలో పోషకవిలువలు తదితర అంశాలపై ఆవగాన కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహకులు లక్ష్మీ,పుష్ప, ఆయమ్మలు శారద, మంత్రి లావణ్య అశావర్కర్‌లు ఉన్నారు.

ఏర్గట్ల కేజీబీవీలో చదువుల తల్లికి ప్రత్యేక పూజలు

ఏర్గట్ల: మండల కేంద్రంలోని నూతనంగా ప్రారంభించనున్న కస్తూర్బా బాలికల విద్యాలయంలో చదువుల తల్లి సరస్వతి దేవీకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోర్తాడ్ ఎంపీపీ కల్లెడ చిన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈవో బక్కూరి రాజేశ్వర్ మాట్లాడుతూ కస్తూర్బా విద్యాలయం మండలంలో నూతనంగా ఏర్పడటం వల్ల విద్యార్థుల సంఖ్యను పెంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ తహసీల్దార్ సూర్యప్రకాష్, ఎంపీడీవో శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ శివన్నోల్ల వైష్ణవి, ఉపసర్పంచ్ కొలిప్యాక ఉపేంధర్‌రెడ్డి, ఎంపీటీసీలు జక్కని సంధ్యారాణి, సున్నపు అంజయ్య, పీఏసీఎస్ చైర్మన్ నేరెళ్ల లింగారెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పూర్ణానందం, జక్కని మధు, రాజారపు సహదేవ్, గ్రామ కమిటీ సభ్యులు దండోవోయిన సాయన్న, ఎట్టెం మల్లేష్ యాదవ్, వడ్ల గంగాధర్, పీఆర్టీయూ భాస్కర్, గ్రామ కమిటీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



పూజలు నిర్వహిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్‌కు వినతి

వేల్పూర్: తమ సమస్యలు పరిష్కరించాలంటూ మండల వీఆర్వో మంగళవారం తహసీల్దార్ కర్తన్ కిషణ్‌కు వినతి పత్రం అందజేశారు. అనేక సంవత్సరాలుగా తాము సమస్యలను పరిష్కరించాలంటు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించాలని వీఆర్వోలు కోరారు. గ్రామ రెవెన్యూ అధికారులకు వెంటనే పదోన్నతి కల్పించాలని వీర్వోలందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానంను రద్దు పరిచి పాత పెన్షన్ విధానంను కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి. మోహన్; మండల అధ్యక్షుడు జి. రాజేశ్వర్, వివిధ గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి:ప్రజలకు ప్రభుత్వానికి(రెవెన్యూ శాఖ)వారధిగా నిలుస్తు విధులు నిర్వర్తిస్తున్న తమ సమస్యల పరిస్కరించాలని కోరుతు కమ్మర్‌పల్లి మండల వీఆర్‌వోలు మంగళవారం స్థానిక తహసీల్దార్ అర్చనకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ వీఆర్వోలు మాట్లాడుతూ ప్రతి గ్రామాల్లో వీఆర్వో కార్యాలయాలకు భవనాలు నిర్మించాలి, డిజిటల్ ల్యాగిన్ ఇవ్వాలి, సమగ్ర భూసర్వే నిర్వహించి రెవెన్యూరికార్డులను ఆధునికరించాలి, ప్రతి మూడు వేల జనాభాకు రెవెన్యూ గ్రామంగా గుర్తించి వీఆర్వోను నియమించాలి, మహిళా వీఆర్వోలకు సమయపాలన వర్తింపజేస్తూ వారికి పూర్తి రక్షణ కల్పించాలి, కార్పొరేట్ వైద్యశాల్లో నగదు రహిత వైద్యం అందేలా చూడాలి, తహసీల్ కార్యాలయాల్లో స్టేషనరి ఖర్చుప్రభుత్వం అందజేస్తు వీఆర్వోలకు ప్రత్యేక ఫర్నీచర్ ఏర్పాటు చేయాలి, ఉదయం 10 నుంచి సాయంత్రం 5 వరకు సమయయం కేటాయించాలి,సెలవు దినాల్లో విధులకు పిలువకుండా చర్యలు తీసుకోవాలి, కంట్రిబ్యూటరీ పెన్సన్ విధానాన్ని రద్దు చేస్తు పాత విధానాన్ని అమలుపర్చులిని తధితర డామాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బిక్షపతి, మండల విఆర్‌వోల సంఘం అధ్యక్షుడు అశోక్, వీఆర్వోలు సదానంద్, ఆనందం, గంగారాం పాల్గొన్నారు.

వీఆర్వోలకు పక్కా కార్యాలయాలు నిర్మించాలి

మోర్తాడ్: మండలంలోని వీఆర్వోలకు ప్రత్యేక కార్యాలయం కోసం భవనాలు నిర్మించాలని వీఆర్వోలు కోరారు. మంగళవారం వీఆర్వోలు తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. గతంలో గ్రామాలలో రెవెన్యూ కర్ణాలకు చౌడీలు ఉండేవని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం వీఆర్వోలకు ప్రత్యేక కార్యాలయ వసతి కల్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్వోలు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి బహుమతి పొందిన విద్యార్థిని అభినందించిన కళాశాల సిబ్బంది

భీమ్‌గల్ : చేనేత వస్త్ర దినోత్సవ సందర్భంగా జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో బహుమతి పొందిన విద్యార్థినిని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ చిరంజీవి అభినందించారు. భీమ్‌గల్ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థి పీపావత్ సూరజ్ వ్యాసరచన పోటీలో జిల్లా కలెక్టర్ యోగితారాణా చేతుల మీదుగా బహుమతి పొందారని ప్రిన్సిపాల్ తెలిపారు. జిల్లా స్థాయిలో బహుమతి పొందడం పట్ల ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది సంతోషం వ్యక్తం చేస్తు సూరజ్‌ను అభినందించారు.

'10లోగా హిందీ పరీక్షకు ఫీజు చెల్లించాలి'

భీమ్‌గల్: హిందీ ప్రచార సభ హైదరాబాద్ వారు సెప్టెంబర్‌లో నిర్వహించే హిందీ పరీక్షలకు ఈ నెల 10 లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని కేంద్ర వ్యవస్థాపకులు ఎన్. చంద్రకళ, బాలిక హైస్కూల్ బీమ్‌గల్ హెచ్ఎం ఒక ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి పాసైన వారు హిందీ ఉత్తమ పరీక్షకు, 7, 8, 9 తరగతికి ఉత్తీర్ణులైన వారు హిందివిశారద (ఎస్సెస్సీ) పరీక్షకు , ఎస్సెస్సీ ఉత్తీర్ణులు హిందీ భూషన్ (ఇంటర్ స్థాయి) పరీక్షకు, ద్వితీయ భాష హిందీలో ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన వారు హిందీవిద్వాన్ (బీఏ) స్థాయి పరీక్షకు అర్హులను తెలిపారు. విద్వాన్‌లో హిందీ పండిత్ ట్రైనింగ్ (హెచ్‌పీటీ) చేయవచ్చాన్నారు. ఇందుకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం 9885008178, 996680668 నెంబర్లలో సంప్రదించాలని హిందీ ప్రచార సభ వ్యవస్థాపకురాలు చంద్రకళ కోరారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి'

ఏర్గట్ల: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని మంగళవారం ఏర్గట్ల మండల రెవెన్యూ అధికారి ఆరై రవీంధర్‌కు వినతి ప్రతంను అందజేశారు. మండల పీఆర్టీయూ అధ్యక్షుడు ఆర్ భాస్కర్ మాట్లాడుతూ సమాజిక భద్రత లేని సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు భద్రత లేకుండా పోయిందని ఆయన అన్నారు. తక్షణమే ఈ విధానం రద్దు చేయాలని ఉద్యోగులందరూ సెప్టెంబర్ 1వ తేదీన సామూహిక సెలవు పెట్టి మద్దతు తెలపాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సీపీఎస్ అధ్యక్షుడు సతీష్, అసోషియేషన్ అధ్యక్షుడు సుదర్శన్, గణేష్, సుధాకర్, సురేష్, శ్రీనివాస్‌లు ఉన్నారు.

కమ్మర్‌పల్లిలో..

కమ్మర్‌పల్లి: కొత్త పెన్సన్ విధానాన్ని రద్దుచేసి పాతపెన్షన్‌విధానాన్ని అమలుపర్చాలన్న డిమాండ్‌తో ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రాలలో, గురువారం జిల్లా కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలు చేపడుతున్నట్లు డీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పి విజయ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మర్‌పల్లి మండల శాఖ అధ్యక్షుడు పోతు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సున్నం శ్రీనివాస్, ఇమామోద్దిన్, డిఎల్ఎన్ చారి, పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

వేల్పూర్: మండలంలోని అక్లూర్ గ్రామంలో ఇటీవల మరణించిన కుటుంబాలకు టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సునీల్‌రెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు. అక్లూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన పుర్రె చిన్నయ్య కుటుంబానికి సునీల్‌రెడ్డి రూ. 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అలాగే ఇటీవలే మరణించిన లింబాద్రి కోడలు , బండి పెద్ద గంగారాం కుటుంబాలను సునీల్‌రెడ్డి కలిసి మాట్లాడారు. ఈయన వెంట టీఆర్ఎస్ నాయకులు మోతె రాజరెడ్డి, పద్మరావ్, రాజగంగారాం ఉన్నారు.

'ఆర్‌ఆర్‌నగర్‌ను ప్రత్యేక జీపీగా గుర్తించాలి'

కమ్మర్‌పల్లి: ఉప్లూర్ గ్రామ పరిధిలోని అనుబంధ గ్రామం (శ్రీరాంసాగర్ పాజెక్ట్ ముంపుగ్రామం) ఎస్సారెస్పీ పురవాస గ్రామం ఆర్‌ఆర్‌నగర్ ను ప్రత్యేక గ్రామపంచాయితీగా గుర్తించాలని డీసీసీ కార్యదర్శి యెనుగందుల శైలేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పునరావాసగ్రామం అయానప్పుటికి గతకోనేళ్లుగా సమస్యలతో సతమతమవుతున్న గ్రామమని ఈ గ్రామ సమస్యల పరిస్కరం కోసం ఎవరు పట్టించుకోవడంలేదన్నారు. ఈ గ్రామ ముంపు గ్రామమైనప్పటికి ఇప్పటికి సరైన పద్దతిలో నష్టపరిహారం అందలేదని అన్నారు. ఈ సమావేశంలో గ్రామకమిటీ అధ్యక్షుడు పి సుబ్బయ్య, గ్రామస్థులు టి సాయన్న, పి గణేష్, కే చిన్నయ్య, వి లింగమూర్తి, కే శ్రీనివాస్, వి రాజేశ్వర్,వి కల్సాద్. వి నర్సయ్య, సాయన్న పాల్గొన్నారు

వర్ణమాల అక్షరాల దిశలు తెలిస్తే జవాబు సులువే..!

అనాలజీ (పోలిక పరీక్ష)

మోడల్ - 1

1. **ఖురాన్: మహ్మదీయులు:: జెండ్ అవస్థా: -----**
ఎ) జొరాస్ట్రియన్ బి) షింటో సి) అజీవక డి) పారశీక
సమాధానం: ఎ
వివరణ: మహ్మదీయుల పవిత్ర గ్రంథం ఖురాన్. అలాగే జొరాస్ట్రియన్ల పవిత్ర గ్రంథం జెండ్ అవస్థా

2. **నవంబరు 14 : బాలల దినోత్సవం :: జూన్ 5 : ------**
ఎ) యువజన దినోత్సవం
బి) పర్యావరణ దినోత్సవం
సి) ఆహార దినోత్సవం డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: నవంబరు 14 బాలల దినోత్సవం. అలాగే జూన్ 5 పర్యావరణ దినోత్సవం

3. **శాకాహారి: ఆవు :: మాంసాహారి: ---------**
ఎ) జింక బి) మేక సి) గొర్రె డి) సింహం
సమాధానం: డి
వివరణ: ఆవు శాకాహారి. అలాగే ఇచ్చిన ఐచ్ఛికాల్లో సింహం మాంసాహారి

4. **రక్తం: ఎరుపు :: బొగ్గు : ------------**
ఎ) పసుపు బి) ఆకుపచ్చ సి) నలుపు డి) గులాబి
సమాధానం: సి
వివరణ: రక్తం ఎరుపు రంగులో ఉంటుంది. బొగ్గు నలుపు రంగులో ఉంటుంది

5. **ఉదయం: సాయంత్రం :: రాత్రి : -----**
ఎ) పగలు బి) సాయంత్రం
సి) మధ్యాహ్నం డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: ఉదయానికి వ్యతిరేకం సాయంత్రం, అలాగే రాత్రికి వ్యతిరేకం పగలు

6. **గడియారం: సమయం :: ధర్మామీటర్ : -------**
ఎ) ఉష్ణం బి) ఉష్ణోగ్రత సి) శక్తి డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: సమయాన్ని తెలిపేది గడియారం, ఉష్ణోగ్రతను తెలిపేది ధర్మామీటర్

7. **సిక్కిం: గాంగ్‌టక్ :: మణిపూర్ : ------**
ఎ) డిస్పూర్ బి) షిల్లాంగ్ సి) ఇంఫాల్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సిక్కిం రాష్ట్ర రాజధాని గాంగ్‌టక్. అలాగే మణిపూర్ రాజధాని ఇంఫాల్

8. **క్యాలెండర్ : తేదీలు :: నిఘంటువులు : ------**
ఎ) భాష బి) వాక్యాలు సి) పదాలు డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: క్యాలెండర్‌లో తేదీలు ఉంటాయి. అలాగే నిఘంటువులో పదాలు ఉంటాయి

9. **కిలోగ్రాం : క్వింటాల్ :: పైసా : ------**
ఎ) రూపాయి బి) నాణెం సి) సంపద డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: వంద కిలోగ్రామ్‌లు ఒక క్వింటాల్. అలాగే వంద పైసలు అంటే ఒక రూపాయి.

10. **సముద్రగుప్తుడు: ఇండియన్ నెపోలియన్ :: కాళిదాసు : ------**
ఎ) ఇండియన్ ఐన్‌స్టీన్
బి) ఇండియన్ మాకియ వెల్లి
సి) ఇండియన్ షేక్స్‌పియర్ డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: సముద్ర గుప్తుని బిరుదు ఇండియన్ నెపోలియన్ అలాగే కాళిదాసు బిరుదు ఇండియన్ షేక్స్‌పియర్

11. **నిరక్షరాస్యత : విద్య :: వరద : -------**
ఎ) వంతెన బి) సముద్రం సి) ఆనకట్ట డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: నిరక్షరాస్యత తొలగాలంటే విద్యావంతులు కావాలి. అదేవిధంగా వరదల నుంచి రక్షణకై ఆనకట్టలు నిర్మించాలి.

12. **ప్రోటీన్స్: పెరుగుదల:: కార్బోహైడ్రేట్స్: ------**
ఎ) శక్తి బి) బలం సి) వ్యాధి డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: పెరుగుదలకు ప్రోటీన్స్, తక్షణ శక్తికి కార్బోహైడ్రేట్స్ ఉపయోగపడతాయి.



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

మోడల్ - 2

వర్ణమాల అక్షరాలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇచ్చి దానిని ఒక క్రమ పద్ధతిలో కొత్త అక్షరాలుగా మారుస్తారు. అంతేకాక మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని ఇస్తారు. అభ్యర్థి మొదటి వర్ణమాల అక్షరాల సమూహం ఏ పద్ధతిలో మార్చారో పరిశీలించి ఇచ్చిన మరో వర్ణమాల అక్షరాల సమూహాన్ని అదే పద్ధతిలో మార్చి రాయాలి.

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలకు త్వరగా సమాధానం గుర్తించాలంటే వర్ణమాల అక్షరాల సవ్యదిశ, అపసవ్యదిశ సంఖ్యలు తెలిసి ఉండటం చాలా అవసరం.

సవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
A	B	C	D	E	F	G	H	I	J	K	L	M	N
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
O	P	Q	R	S	T	U	V	W	X	Y	Z		

అపసవ్యదిశ వర్ణమాల - సంఖ్యలు

1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14
Z	Y	X	W	V	U	T	S	R	Q	P	O	N	M
15	16	17	18	19	20	21	22	23	24	25	26		
L	K	J	I	H	G	F	E	D	C	B	A		

1. **ADG: CFI :: MPS: ----------**
ఎ) PRU బి) OSU సి) ORU డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: ఈ ప్రశ్నలో అక్షరాలు +2 సిద్ధాంతాన్ని అనుసరించినవి. ADG ని CFI గా రాశారు.
అంటే A మొదటి అక్షరం C(A + 2 = C) మూడో అక్షరం
D నాలుగో అక్షరం, F ఆరో అక్షరం (D + 2 = F)
G ఏడో అక్షరం, I తొమ్మిదో అక్షరం (G + 2 = I)
అలాగే
M పదమూడో అక్షరం, O పదిహేనో అక్షరం (M + 2 = O)
P పదహారో అక్షరం, R పద్దెనిమిదో అక్షరం (P + 2 = R)
S పందొమ్మిదో అక్షరం, U ఇరవై ఒకటో అక్షరం(S + 2 = U)
కాబట్టి సమాధానం ORU అవుతుంది

2. **FDB: HFD :: NLJ : ------------**
ఎ) KLN బి) PNL సి) QNK డి) ఏదీకాదు
సమాధానం: బి

6	4	2		4	12	10
F	D	B		N	L	J
+2	+2	+2	అలాగే	+2	+2	+2
H	F	D		P	N	L
8	6	4		16	14	12

3. **FAME: JEQI :: LOVE: -------**
ఎ) PSZI బి) PRYK సి) PSXJ డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

6	1	13	5	12	15	22	5
F	A	M	E	L	O	V	E
+4	+4	+4	+4	+4	+4	+4	+4
J	E	Q	I	P	S	Z	I
10	5	17	9	16	19	26	9

4. **JOY: MQZ :: KNR : -----------**
ఎ) MMR బి)NPS సి) LMS డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

10	15	25	11	14	18
J	O	Y	K	N	R
+3	+2	+1	+3	+2	+1
M	Q	Z	N	P	S
13	17	26	14	16	19

5. **KIG : MMM :: MLK : ----------**
ఎ) QRP బి) PQR సి) OPQ డి) ఏదీకాదు
సమాధానం: సి

11	9	7	13	12	11
K	I	G	M	L	K
+2	+4	+6	+2	+4	+6
M	M	M	O	P	Q
13	13	13	15	16	17

6. **HEN : FCL :: IHG: ----------**
ఎ) GFE బి) EFG సి) FGE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

8	5	14	9	8	7
H	E	N	I	H	G
-2	-2	-2	-2	-2	-2
F	C	L	G	F	E
6	3	12	7	6	5

7. **FENR: DILV :: SALT : ------------**
ఎ)PEJY బి) QFJY సి) QEJY డి) QEJX
సమాధానం: డి

6	5	14	18	19	1	12	20
-2	+4	-2	+4	-2	+4	-2	+4
D	I	L	V	Q	E	J	X
4	9	12	22	17	5	10	24

8. **TRK: QPJ :: NKF : ---------**
ఎ) KIE బి) KJF సి) JJE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

20	18	11	14	11	6
T	R	K	N	K	F
-3	-2	-1	-3	-2	-1
Q	P	J	K	I	E
17	16	10	11	9	5

9. **BOLD: CQOH :: KITE : ----------**
ఎ) LWKJ బి) LKWI సి)KLXJ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

2	15	12	4	11	9	20	5
B	O	L	D	K	I	T	E
+1	+2	+3	+4	+1	+2	+3	+4
C	Q	O	H	L	K	W	I
3	17	15	8	12	11	23	9

10. **MNR: GJP :: KPT : ---------**
ఎ) ELR బి) EJP సి) DJP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

13	14	18	11	16	20
M	N	R	K	P	T
-6	-4	-2	-6	-4	-2
G	J	P	E	L	R
7	10	16	5	12	18

11. **NF: SK :: GJ : ----------**
ఎ) NP బి) PQ సి) LO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: N పద్నాలుగో అక్షరం, S పందొమ్మిదో అక్షరం (N + 5 = S)
F ఆరో అక్షరం, K పదకొండో అక్షరం (F + 5 = K)
G ఏడో అక్షరం, L పన్నెండో అక్షరం (G + 5 = L)
J పదో అక్షరం, O పదిహేనో అక్షరం (J + 5 = O)
కాబట్టి LO సమాధానం అవుతుంది

12. **RKNI : NHLH :: KIND : ---------**
ఎ) GFED బి) GFLC సి) JFEC డి) ఏదీకాదు
సమాధానం: బి

18	11	14	9	11	9	14	4
R	K	N	I	K	I	N	D
-4	-3	-2	-1	-4	-3	-2	-1
N	H	L	H	G	F	L	C
14	8	12	8	7	6	12	3

13. **NRKI : JUIJ :: TFNK : ---------**
ఎ) IUJJ బి) LIPL సి) PILL డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

14	18	11	9	20	6	14	11
N	R	K	I	T	F	N	K
-4	+3	-2	+1	-4	+3	-2	+1
J	U	I	J	P	I	L	L
10	21	9	10	16	9	12	12

JOBS ఉద్యోగాలు

యుఐఐసిఎల్

యునైటెడ్ ఇండియా ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (యుఐఐసిఎల్)- **అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 696
అర్హత: జూన్ 30 నాటికి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి.
వయసు: 18 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి
వేతనం: నెలకు రూ.23,000
ఎంపిక: ప్రిలిమ్స్ టెస్ట్, మెయిన్ ఎగ్జామ్ ద్వారా
ప్రిలిమ్స్ టెస్ట్: సెప్టెంబరు 22న
మెయిన్ ఎగ్జామ్: అక్టోబరు 23న
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 14 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.uiic.co.in

ఒఐసిఎల్

ఓరియంటల్ ఇన్స్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్(ఒఐసిఎల్)- **అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 300
పోస్టులు - ఖాళీలు: అకౌంటెంట్స్ 20, యాక్చ్యరీస్ 2, జనరలిస్ట్స్ 223, లీగల్ 30, ఆటోమొబైల్ ఇంజనీర్స్ 15, మెడికల్ ఆఫీసర్స్ 10.
వయసు: 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష: అక్టోబరు 22న
దరఖాస్తు ఫీజు: రూ.600
దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 18 నుంచి
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.orientalinsurance.org.in/Career.jsp

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర

బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర - సెక్యూరిటీ ఆఫీసర్ (మేనేజర్) పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది
ఖాళీలు: 13
అర్హత: డిగ్రీ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. ఆర్మీ/ నేవీ/ ఎయిర్‌ఫోర్స్/ పారా మిలిటరీ/ పోలీస్ విభాగాల్లో కనీసం ఐదేళ్ల అనుభవం + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. **వయసు:** 25 - 40 ఏళ్ల మధ్య
వేతనం: రూ.31,705 నుంచి రూ.45,950 వరకు
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ప్రొబెషన్: రెండేళ్లు **దరఖాస్తు ఫీజు:** రూ.600
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 12 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డ్‌కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
వెబ్‌సైట్: www.bankofmaharashtra.in

భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?

భారత రాజ్యాంగం- చట్టాలు

1. ఈస్టిండియా కంపెనీ స్థాపన?
1) 1600 డిసెంబరు 28 2) 1600 డిసెంబరు 29
3) 1600 డిసెంబరు 30 4) 1600 డిసెంబరు 31

2. కలెక్టర్ పదవిని ఎప్పుడు సృష్టించారు?
1) 1770 2) 1771 3) 1772 4) 1773


3. మొట్టమొదటి గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) మన్రో 4) ఎవరూ కాదు

4. బెంగాల్ గవర్నర్ పదవిని బెంగాల్ గవర్నర్ జనరల్‌గా మార్చిన చట్టం?
1) మొదటి చార్టర్ చట్టం - 1793
2) రెండో చార్టర్ చట్టం - 1813
3) మూడో చార్టర్ చట్టం - 1883
4) రెగ్యులేటింగ్ చట్టం - 1773

5. భారతదేశంలో మొట్టమొదటి మున్సిపల్ కార్పొరేషన్ 1687లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) కలకత్తా 3) బొంబాయి 4) ఏదీకాదు

6. భారతదేశ మొట్టమొదటి గవర్నర్ జనరల్?
1) వారన్ హేస్టింగ్స్ 2) రాబర్ట్ క్లైవ్
3) విలియం బెంటింక్ 4) లార్డ్ మెకాలే

7. భారతదేశంలో ఆధునిక సివిల్ సర్వీస్ పితామహుడు?
1) నెహ్రూ
2) సర్దార్ వల్లభాయ్ పటేల్
3) సుభాష్ చంద్రబోస్
4) ఎవరూకాదు



8. ఇండియన్ పీనల్ కోడ్‌ను ఎప్పుడు చట్టం చేశారు?
1) 1858 2) 1859 3) 1860 4) 1861

9. ప్రస్తుత(21వ) లా కమిషన్ ఛైర్మన్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) ఎ.పి.షా
3) బల్బీర్‌సింగ్ చౌహాన్ 4) ఎవరూ కాదు

10. 'సతి'ని ఎప్పుడు రద్దు చేశారు?
1) 1853 2) 1828 3) 1829 4) 1830

11. ప్రపంచంలో తొలిసారిగా పోటీ పరీక్షలు నిర్వహించిన దేశం?
1) రష్యా 2) చైనా 3) భారత్ 4) బ్రిటన్

12. భారతదేశంలో సివిల్ సర్వీస్ పితామహుడు?
1) విలియం బెంటింగ్ 2) లార్డ్ మెకాలే
3) కారన్ వాలిస్ 4) లార్డ్ రిప్పన్

13. కలకత్తా, బొంబాయి, మద్రాసు విశ్వవిద్యాలయాలను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1856 2) 1857
3) 1859 4) 1860

14. భారతదేశంలో న్యాయ వ్యవస్థ పితామహుడు?
1) లార్డ్ మేకాలే 2) కారన్ వాలిస్
3) విలియం బెంటింగ్
4) లార్డ్ రిప్పన్

15. మొట్టమొదటి ఇండియన్ సివిల్ సర్వీస్ అధికారి?
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) సుభాష్ చంద్రబోస్
4) సురేంద్రనాథ్ బెనర్జీ

16. భారతదేశ మొట్టమొదటి వైశ్రాయి?
1) లార్డ్ కానింగ్ 2) లార్డ్ మేయో
3) లార్డ్ రిప్పన్ 4) ఎవరూ కాదు

17. భారతదేశ మొట్టమొదటి రాజ్య కార్యదర్శి?
1) హంటర్ 2) చార్లెస్ ఉడ్స్
3) లార్డ్ మెకాలే 4) ఎవరూ కాదు



తాళ్లపెల్లి సదయ్య
రామప్ప అకాడమీ
హన్మకొండ

పోటీ పరీక్షల ప్రత్యేకం

ఇండియన్ పాలిటీ

18. 1833లో లా కమిషన్ ఛైర్మన్?
1) లార్డ్ మేయో 2) లార్డ్ మెకాలే
3) లార్డ్ విలియం బెంటింక్ 4) ఏదీకాదు

19. 1857 సిపాయిల తిరుగుబాటుకు ఆద్యుడు?
1) మంగళ్‌పాండే 2) తాంతియా తోపే
3) నానా సాహెబ్ 4) కున్వర్‌సింగ్

20. సిపాయిల తిరుగుబాటును జాతీయ తిరుగుబాటుగా అభివర్ణించింది?
1) సయ్యద్ అహ్మద్‌ఖాన్ 2) వి.డి.సావర్కర్
3) నెహ్రూ 4) ఎవరు కాదు

21. పోర్టుపోలియో విధానాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1857 2) 1858 3) 1859 4) 1862

22. కలకత్తా, బొంబాయి, మద్రాసు హైకోర్టులను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1859 2) 1860 3) 1861 4) 1862

23. ప్రస్తుతం భారతదేశంలో హైకోర్టుల సంఖ్య?
1) 21 2) 22 3) 23 4) 24

24. రౌలత్ చట్టాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1909 2) 1917 3) 1918 4) 1919

25. బ్రిటిష్ పార్లమెంట్‌కు ఎన్నికైన తొలి భారతీయుడు?
1) దాదాబాయి నౌరోజి
2) సత్యేంద్ర ప్రసాద్ సిన్హా
3) సత్యేంద్రనాథ్ ఠాగూర్ 4) ఎవరూ కాదు

26. భారతదేశంలో 'విభజించు - పాలించు' అనే విధానానికి బీజం వేసిన చట్టం?
1) 1909 చట్టం 2) 1813 చట్టం
3) 1853 చట్టం 4) 1833 చట్టం

27. మత నియోజకవర్గాల పితామహుడు?
1) లార్డ్ మెకాలే 2) మార్లే
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

28. ముస్లింలీగ్ స్థాపన?
1) 1905 2) 1906 3) 1907 4) 1908

29. సూరత్‌లో కాంగ్రెస్ చీలిక?
1) 1906 2) 1907 3) 1908 4) 1909

30. మాంటెంగ్ ప్రకటన ఎప్పుడు వెలువడింది?
1) 1917 ఆగస్టు 20 2) 1917 ఆగస్టు 21
3) 1917 ఆగస్టు 23 4) 1917 ఆగస్టు 25

31. ద్వంద్వ పాలన పితామహుడు ఎవరు?
1) కారన్ వాలిస్ 2) విలియం డ్యూక్
3) లార్డ్ మింటో 4) ఎవరూ కాదు

32. అలహాబాద్ హైకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?



1) 1861 2) 1863 3) 1855 4) 1866

33. జలియన్‌వాలాబాగ్ దుర్ఘటన ఎప్పుడు జరిగింది?
1) 1919 ఏప్రిల్ 13 2) 1919 ఏప్రిల్ 14
3) 1919 ఏప్రిల్ 15 4) 1919 ఏప్రిల్ 16

34. ప్రభుత్వ ఖాతాల సంఘాన్ని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1919 2) 1920 3) 1921 4) 1922

35. పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఏర్పాటును సూచించిన కమిటీ?
1) లీ కమిటీ 2) హోలీ కమిటీ
3) మాడ్డిమాన్ కమిటీ 4) ఏదీకాదు

36. నెహ్రూ నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

37. జిన్నా నివేదికను ఎప్పుడు ప్రకటించారు?
1) 1927 2) 1928 3) 1929 4) 1930

38. కమ్యూనల్ అవార్డును ఎప్పుడు ప్రకటించారు?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

39. గాంధీ - అంబేద్కర్‌ల మధ్య పూనా ఒడంబడిక ఎప్పుడు జరిగింది?
1) 1930 2) 1931 3) 1932 4) 1933

40. భారత్ నుంచి బర్మాను ఎప్పుడు వేరు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

41. మౌంట్ బాటన్ ప్రణాళిక ఎప్పుడు వెలువడింది?
1) 1947 జూన్ 3 2) 1947 జూన్ 4
3) 1947 జూన్ 5 4) 1947 జూన్ 6

42. ఆర్‌బిఐని ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1934 2) 1935 3) 1936 4) 1937

43. ఆర్‌బిఐకి తొలి భారతీయ గవర్నర్?
1) ఎం.సి.సెతల్వాడ్ 2) సత్యేంద్రనాథ్ ఠాగూర్
3) చింతామణి ద్వారాకానాథ్ దేశ్‌ముఖ్
4) ఎవరూ కాదు

44. ప్రస్తుత(24వ) ఆర్‌బిఐ గవర్నర్ ఎవరు?
1) ఉర్జిత్ పటేల్ 2) రంగరాజన్
3) వై.వి.రెడ్డి 4) ఎవరూ కాదు

45. ఫెడరల్ కోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1935 2) 1936 3) 1937 4) 1938

46. భారతదేశంలో సుప్రీంకోర్టును ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1950 జనవరి 26 2) 1950 జనవరి 27
3) 1950 జనవరి 28 4) 1950 జనవరి 29

47. స్థానిక సంస్థల పితామహుడు ఎవరు?
1) లార్డ్ మెకాలే 2) లార్డ్ రిప్పన్
3) లార్డ్ మేయో 4) ఎవరూ కాదు

48. సాధారణ బడ్జెట్ నుంచి రైల్వే బడ్జెట్‌ను ఎప్పుడు వేరు చేశారు?
1) 1920 2) 1921 3) 1922 4) 1923

49. కేంద్రంలో ద్విసభా విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1919 2) 1909 3) 1935 4) 1947

50. రాష్ట్రాల్లో ద్విసభ విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
1) 1909 2) 1919 3) 1935 4) 1947

సమాధానాలు

1) 4	9) 3	17) 2
2) 3	10) 3	18) 2
3) 1	11) 2	19) 1
4) 4	12) 3	20) 3
5) 1	13) 2	21) 3
6) 3	14) 2	22) 4
7) 2	15) 2	23) 4
8) 3	16) 1	24) 4

25) 1	34) 3	43) 3
26) 1	35) 1	44) 1
27) 3	36) 2	45) 3
28) 2	37) 3	46) 3
29) 2	38) 3	47) 2
30) 1	39) 3	48) 2
31) 2	40) 3	49) 1
32) 4	41) 1	50) 3
33) 1	42) 2	

JOBS ఉద్యోగాలు

కెన్ ఫిన్ హోమ్స్

కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలోని కెన్ ఫిన్ హోమ్స్ లి. - క్లరికల్ కేడర్‌లో **ప్రొబెషనరీ అసిస్టెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 30
బ్రాంచ్‌ల వారీ ఖాళీలు: బెంగళూరు 8, చెన్నై 4, హైదరాబాద్ 5, ముంబై 4, జైపూర్ 2, భోపాల్ 1, ఇండోర్ 1, ఢిల్లీ/ నొయిడా/ గ్రేటర్ నొయిడా 5
అర్హత: మే 1 నాటికి డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. డేటా ఎంట్రీలో ప్రావీణ్యం + కంప్యూటర్ అప్లికేషన్స్ పరిజ్ఞానం + ప్రాంతీయ భాషల్లో నైపుణ్యం ఉండాలి.
వయసు: 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: షార్ట్ లిస్టింగ్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
వెబ్‌సైట్: www.canfinhomes.com/jobapplication.php, www.canfinhomes.com

ఇస్రో

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)- కింద పేర్కొన్న పోస్టుల భర్తీకి దరఖా స్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 128
పోస్టులు - ఖాళీలు: లైట్ వెహికిల్ డ్రైవర్ ఎ 50, హెవీ వెహికిల్ డ్రైవర్ ఎ 76, స్టాఫ్ కార్ డ్రైవర్ 2
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28
వెబ్‌సైట్: www.isro.gov.in

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ

ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ - **అప్రెంటిస్‌ల** నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 24
డిగ్రీ అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
డిప్లొమా అప్రెంటిస్‌లు: మెకానికల్ 3, మెటలర్జికల్ 3, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ 2
టెక్నికల్ ఒకేషనల్ అప్రెంటిస్‌లు: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ 3, ఆఫీస్ సెక్రటరీ/ స్టెనోగ్రఫీ 3, పర్చేజింగ్ & స్టోర్ కీపింగ్ 3
అర్హత: అభ్యర్థులు సంబంధిత విభాగంలో డిగ్రీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్: ఏడాది
స్టయిపెండ్: గ్రాడ్యుయేట్స్‌కు రూ.4984, డిప్లొమా అభ్యర్థులకు రూ.3542, టెక్నీషియన్స్‌కు రూ.2758 చెల్లిస్తారు.
ఎంపిక: అకడమిక్ మెరిట్, వైవా, మెడికల్ టెస్ట్
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 14
చిరునామా: General Manager/Grey Iron Foundry, Jabalpur - 482009

జెఎన్‌టిబిజిఆర్‌ఐ

జవహర్‌లాల్ నెహ్రూ బొటానికల్ గార్డెన్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (జెఎన్‌టిబిజిఆర్‌ఐ)- తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూ నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 46
పోస్టులు - ఖాళీలు: జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో(బోటనీ 21, బయోటెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్ 2, కెమిస్ట్రీ/ బయో కెమిస్ట్రీ/ అనలిటికల్ కెమిస్ట్రీ 4, మైక్రో బయాలజీ/ ఇంటిగ్రేటెడ్ బయాలజీ 2, జువాలజీ/ వైల్డ్ లైఫ్ బయాలజీ 1), ప్రాజెక్ట్ అసిస్టెంట్(బోటనీ/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ 13), కంప్యూటర్ అసిస్టెంట్ (బోటనీ) 2, సిస్టం అడ్మినిస్ట్రేటర్ 1
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఫస్టుక్లాస్ మార్కులతో ఎమ్మెస్సీ/ బిఎస్సీ/ బిటెక్ ఉత్తీర్ణులై ఉండాలి. నేషనల్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత పొందినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
స్టయిపెండ్: విభాగాన్ని అనుసరించి రూ.19000 నుంచి రూ.25000 వరకు ఇస్తారు.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 36 ఏళ్లు ఉండాలి.
ఇంటర్వ్యూ: ఆగస్టు 22, 23, 24న
వేదిక: JNTBGRI, Karmiancode, PO, Pacha Palode, Thiruvanthapuram 695562
వెబ్‌సైట్: www.jntbgri.res.in

దుఃఖ సాగరం

● ఇప్పటి వరకు వచ్చింది ఒక్కటీఎంసీ మాత్రమే
● మహారాష్ట్రలోనూ వర్షాభావమే..
● ఇక 'పునరుజ్జీవం' పైనే ఆశలన్నీ..



నీరు అంతంత మాత్రంగా ఉన్న శ్రీరాంసాగర్ జలాశయం

ఆర్మూర్: ఉత్తర తెలంగాణ వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పరిస్థితి ఈయేడు ఆందోళన కరంగా ఉంది. సగం వర్షాకాలం గడిచినా ఇన్‌ఫ్లో రాక పోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈయేడు జూన్ ఒకటో తేదీనుంచి ఇప్పటి వరకు కేవలం 1.1 62 టీఎంసీల నీరు మాత్రమే వచ్చింది. ఇప్పటి వరకు కేవలం ఒక టీఎంసీ మాత్రమే రావడం, వర్షాలు కురిసే వాతావరణం కూడా లేకపోవడంతో వానా కాలం పంట ప్రశ్నార్థకమవుతోంది. ఎగువన మహారాష్ట్రలో కూడా వర్షాలు కురువడం లేదు. మహారాష్ట్రలో వర్షాభావం వల్ల అక్కడి ప్రాజెక్టులు వెలవెలబోతున్నాయి. గోదావరి మీద మహారాష్ట్రలో ఉన్న అతి ప్రాజెక్టు జైక్వాడ్ ఇంత వరకు నిండలేదు. 102 టీఎంసీల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టులో 60 టీఎంసీల నీరుంది. ఈ ప్రాజెక్టు నిండితే కిందనున్న చిన్న ప్రాజెక్టులు నిండిన తర్వాత శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లోకి నీరు వస్తుంది. మధ్యలో సుమారు 12 ప్రాజెక్టులు నిండాలి. మహారాష్ట్రలో కూడా వర్షాలు కురవనందున ఈ ప్రాజెక్టుల్లోకి ఎప్పుడు నీరు వస్తుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. జైక్వాడ్ నిండితేనే వేగంగా కిందకు నీరు వస్తుంది. గత సంవత్సరం కూడా ఆగస్టులో కురిసిన వర్షాలతో ప్రాజెక్టు నిండింది. అయితే గత సంవత్సరం ఈ పాటికి ప్రాజెక్టులోకి 37 టీఎంసీల నీరు వచ్చింది. ఈ సారి మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు భవితవ్యం ప్రధానంగా మహారాష్ట్ర వరదపైనే ఆధారపడి ఉంటుంది. తెలంగాణలో వర్షాలు కురువకున్నా మహారాష్ట్రలో వర్షాలు కురిస్తే ప్రాజెక్టు నిండుతుంది. 2013-14 సంవత్సరంలో తెలంగాణలో అంతంత మాత్రంగానే వర్షాలు కురిసినప్పటికీ, మహారాష్ట్రలో భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టు నిండిపో యింది. ఔరంగబాద్ జల్నా, పర్బనీ, నాందేడ్, నాసిక్‌లో వర్షాలు కురిస్తే శ్రీరాంసాగర్‌లోకి నీరు వస్తుంది. గత సంవత్సరం భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టు నిండింది. 302 టీఎంసీల ఇన్‌ఫ్లోవచ్చింది. ప్రాజెక్టు సామర్థ్యం 90 టీఎంసీలే కావడంతో మిగతా నీటిని కిందకు వదిలారు. అంతకు ముందు రెండేళ్లు గడ్డు పరిస్థితి ఎదురైంది. 2015-16 సంవత్సరంలో కేవలం రెండు టీఎంసీల నీరు మాత్రమే వచ్చింది. 1983 నుంచి ఇప్పటి వరకు ప్రాజెక్టులోకి అతితక్కువ ఇన్‌ఫ్లో 2015-16లోనే రావడం గమనార్హం. అంతకు ముందు సంవత్సరం 14.758 టీఎంసీల నీరు మాత్రమే వచ్చింది. ఇది రెండో అత్యల్ప ఇన్‌ఫ్లో .

అదును దాటుతోందని ఆందోళన..

వరినాట్లు వేయడానికి ఆగస్టు 15వరకు సరైన సమయం ఆలోపు నాట్లు వేయడం పూర్తి చేస్తారు. గత సంవత్సరం వర్షాలు కురిసి ప్రాజెక్టు నిండడంతో ఈ సారి కూడా వర్షాలు కురుస్తాయనే ఉద్దేశంతో ముందస్తుగానే నారు మళ్లు తయారు చేసుకున్నారు. కానీ ప్రస్తుతం నీరు అందే పరిస్థితిలేక పోవడంతో నారు మళ్లు ముందిరిపోయే ప్రమాదం ఏర్పడింది. ప్రాజెక్టు కింద ఉత్తర తెలంగాణ పరిధిలో నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్, వరంగల్ రూరల్, వరంగల్ అర్బన్ జిల్లాలకు చెందిన 9.68 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఇదికాకుండా నిజామాబాద్ జిల్లాలో ఎత్తిపోతల పథకాల కింద సుమారు లక్షన్నర ఎకరాలకు నీరందుతుంది.

తగ్గిపోయిన నీటి లభ్యత..

గోదావరిలో నీటి లభ్యత తగ్గిపోయింది. 20 ఏళ్లలో 196 టీఎంసీల నుంచి 54 టీఎంసీల కు పడిపోయింది. నీటి లభ్యత తగ్గడం వల్ల ప్రాజెక్టు నిండడం లేదు. వర్షాలు కురిసిన ప్రాజెక్టులోకి ఆగస్టు, సెప్టెంబర్‌లోనే నీరువస్తోంది. ఇది వ్యవసాయానికి అనుకూలం కాదు. జూన్, జూలైలో వర్షాలు కురిసి ప్రాజెక్టులోకి నీరు వస్తే వ్యవసాయానికి అనుకూలంగా ఉంటుంది. నీటి లభ్యత తగ్గినందున ప్రత్యామ్నా యంవైపు దృష్టి మళ్లించాల్సి వచ్చింది. కాళేశ్వరం నీళ్లు ప్రతీరోజు ఒక టీఎంసీ చొప్పున, 60 రోజుల్లో 60 టీఎంసీలను 'పునరుజ్జీవ' పథకానికి రూపకల్పన చేశారు. టెండర్లు కూడా ఖరారు చేశారు. నవయుగ కంపెనీ కాంట్రాక్టు దక్కించుకుంది. ఇది పూర్తయితే ఆ యకట్టును ఎంతోమేలు జరుగనుంది.

'హరితహారంలో మొదటిస్థానంలో జిల్లా'

నిజామాబాద్ అర్బన్ : మూడో విడత హరితహారంలో జిల్లా 80 శాతం మొక్కలు నాటి మొదటిస్థానంలో ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి. సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్‌లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. హరితహారం, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీజనల్ వ్యాధులు ఐహెచ్‌హెచ్ ఎల్, మిషన్ భగీరథ, బతుకమ్మ చీరలు, రెవెన్యూ రికార్డులు తదితర అంశాలపై కలెక్టర్‌లతో మాట్లాడారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ దరఖాస్తులను పెండింగ్ లేకుండా చూడాలన్నారు. మొక్కలకు జియో ట్యాగింగ్, గ్రీన్ బ్రిగేడ్స్ ప్రొసిడింగ్ ప్రకారం తొందరగా ఆన్‌లైన్ పూర్తిచేయాలన్నారు. ప్రభుత్వ అనుమతిలేకుండా బోరు బావులు తవ్వరాదని, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. స్మృతివనాలు ఏర్పాటు చేయాలని నాటిన మొక్కలకు ట్రీగాడ్స్, వాచ్ అండ్ వాడ్ ఏ ర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చేనేత జోళిశాఖ కమిషనర్ శైలజ మాట్లాడుతూ బతుకమ్మ చీరలను ఉంచేందుకు గోదాముల ను ఎంపిక చేయాలన్నారు. అన్ని గ్రామాలలో ఫుడ్ సెక్యూరిటికార్డు ఉ న్నవారిని గుర్తించి రేషన్ షాపుల ద్వారా పంపిణీ చేయాలన్నారు. మిషన్ భగీరథ పనులను సెప్టెంబర్‌లోగా పూర్తిచేయాలన్నారు. పైప్‌లైన్స్‌ను త్వరగా పూర్తి చేయాలని అక్టోబర్ 2న ఓడిఎఫ్‌గా డిక్లరేషన్ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. వీసిలో డిఎఫ్‌వో ప్రసాద్, మిషన్ భగీరథ ఎస్ఈ చక్రవర్థి ఇతర అధికారులు పాల్గొన్నారు.

'వయోజన' ద్వారా ఐదు లక్షల మందికి విద్య

● వయోజన విద్య (సాక్షర భారత్) రాష్ట్ర డైరెక్టర్ సుధాకర్

రెంజల్: వయోజన విద్య, సాక్షరభారత్ ద్వారా రాష్ట్రంలో ఐదులక్షల మందికి విద్యావంతులను చేశామని వయోజన విద్య(సాక్షరభారత్)రాష్ట్ర డైరెక్టర్ సుధాకర్ అన్నారు. మంగళవారం రెంజల్ మండలంలోని ఎంపీ దత్తత గ్రామం కందకుర్తిలో వయోజన విద్య ద్వారా విద్యనభ్యసించిన వారి రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఎంపీలు 23గ్రామాలను దత్తత తీసుకున్నారని అందులో 14గ్రామాలలో వందశాతం అక్షరాస్యత సాధించామని ఆయన అన్నారు. జిల్లాలో కందకుర్తి, కౌలాస్‌నాలా గ్రామాలను ఎంపీలు దత్తత తీసుకోగా కందకుర్తిలో 18మంది మినహా అందరు అక్షరాస్యులు అయ్యారని వారిని కూడా అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 66. 54శాతం అక్షరాస్యులు ఉన్నారని జాతీయ స్థాయిలో 73శాతంగా గుర్తించారని అన్నారు. 15 నుంచి 50సంవత్సరాలు ఉన్న ప్రతీ ఒక్కరికి ఈ కేంద్రాల ద్వారా విద్యను అభ్యసిస్తున్నారని ఆయన అన్నారు. అనంతరం ఆయన కందకుర్తి గ్రామపంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. సాక్షరభారత్‌లో పని చేస్తున్న వారికి జీతాలు రావడం లేదని అందువల్ల అన్ని గ్రామాలలో సాక్షరభారత్ కేంద్రాలు మూతపడ్డాయని విలేకరులు తెలుపగా త్వరలో జీతాలు చెల్లిస్తామని ఈ పథకం కేంద్రప్రభుత్వ పరిధిలో ఉందని కేంద్రప్రభుత్వం 60శాతం వాటా చెల్లిస్తుందని 40శాతం రాష్ట్రప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ పథకం సెప్టెంబర్‌తో ముగుస్తుందని ఈ పథకాన్ని కొనసాగించాలా వద్దా అన్నది త్వరలో తెలుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ వరదచార్యులు, జిల్లా డిప్యూటీ డైరెక్టర్ దేవిదాస్, జిల్లా పీడీ బాబురావు,మండల కోఆర్డినేటర్ వినోద్, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాల కంపెనీలతో కుమ్మక్కైన మంత్రి పోచారం

● ఇసుక రవాణాలోనూ మంత్రి హస్తం
● అడ్డొచ్చిన వారిపై కేసులు బనాయించడం సిగ్గుచేటు
● యంత్రలక్ష్మీ ట్రాక్టర్లు సైతం అనుచరులకే ధారాదత్తం
● బీజేపీ మహాధర్నాలో ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు యెండల ధ్వజం



మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

రుద్రూరు: రాష్ట్రంలో రైతులకు సరఫరా చేసే నకిలీ విత్తనాల ప్రైవేటు కంపెనీలతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కుమ్మక్కై వారి నుంచి లక్షల రూపాయలు దండుకున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు యెండలలక్ష్మీనారాయణ ధ్వజమెత్తారు. సింగూరు జలాలను నిజాంసాగర్‌లోకి విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రుద్రూరు మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో వర్ని, కోటగిరి, రుద్రూరు మండలాల నాయకులు మహాధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా యెండల మాట్లాడుతూ.. రాష్ట్రంలోని రైతులకు విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి ప్రైవేటు కంపెనీలతో ఒప్పందం చేసుకుంటుంటే.. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాత్రం నకిలీ విత్తనాల కంపెనీలతో కుమ్మక్కై వారి నుంచి లక్షల రూపాయలు దండుకున్నారని ఆయన ఆరోపించారు. నకిలీ విత్తనాలు మొలకెత్తకపోవడంతో వాటిని వేసుకున్న రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తలెత్తుతోందన్నారు. కాగా రాష్ట్రంలో సన్న, చిన్నకారు రైతుల కోసం ప్రభుత్వం యంత్రలక్ష్మీ ద్వారా సబ్సిడీ ట్రాక్టర్లు అందించేందుకు చర్యలు చేపట్టగా వాటిని బాన్సువాడ నియోజకవర్గంలో మంత్రి పోచారం అర్హులైన రైతులకు అందించకుండా వారి అనుచరులకే దారాధత్తం చేశారని, దీనిపై బహిరంగ వి చారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అంతేకాకుండా జిల్లాలో ఇసుక అక్రమ రవాణాలో మంత్రి పాత్ర కీలకమని అన్నారు. లారీలు, టిప్పర్లు ఓవర్‌లోడ్‌తో అతివేగంగా వెళ్తుండడంతో ప్రమాదాలు చోటుచేసుకొని అమాయక ప్రజలు చనిపోతున్నారని అన్నారు. మృతుల కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లే వారిపై అక్రమ కేసులు బనాయించడం సిగ్గుచేటన్నారు. ఇటీవలే కోటగిరి మండల కేంద్రంలో బీజేపీ నాయకులు నిరసన, ధర్నా కార్యక్రమాలు చేస్తే వారిపై అక్రమ కేసులు బనాయించారన్నారు. ఇది సరైన చర్య కాదన్నారు. కాగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సింగూరు జలాల విడుదలలో ఎవరైనా అడ్డొస్తే బాంబులు పెట్టి నీళ్లు తీసుకువస్తానని చెప్పిన పోచారం ప్రస్తుతం అధికారంలో ఉన్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. అనంతరం మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి తీరుకు నిరసనగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. అంతకు ముందు భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లె గంగారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాజన్న, రాష్ట్ర నాయకులు డాక్టర్ శివప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫిల్మ్ సెన్సార్ బోర్డ్ సభ్యుడిగా వేణుగోపాల్ యాదవ్

సుభాష్‌నగర్: తెలుగు చలన చిత్ర హైదరాబాద్ రీజినల్ సెన్సార్ బోర్డ్ సభ్యుడిగా బాసవేణుగోపాల్ యాదవ్ నియమితులయ్యారు. నియామకాన్ని ధ్రువీకరిస్తూ కేంద్ర సమాచార శాఖ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌యాదవ్ మాట్లాడుతూ టీడీపీలో వివిధ విభాగాల్లో పనిచేస్తూ పార్టీ కోసం పని చేశానని తనకు తగిన గుర్తింపు లభించిందన్నారు. సెన్సార్‌బోర్డ్ సభ్యుడిగా నియమించడంలో ప్రధాన పాత్ర పోషించిన కేంద్ర సమాచార శాఖ మాజీ మంత్రి, ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, టీటీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు రమణ, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవంత్‌రెడ్డి, తదితరులకు ధన్యవాదాలు తెలిపారు.

నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని ప్రభుత్వమే నడపాలి

◆ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న అఖిలపక్ష నాయకులు

నిజామాబాద్ అర్బన్: నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని ప్రభుత్వమే నడపాలని, అక్రమ లే ఆఫ్‌ను ఎత్తివేసి కార్మికులకు 20 నెలల వేతనాలు చెల్లించాలని కోరుతూ నిజాం షుగర్స్ రక్షణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి అఖిల పక్షాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే వంద రోజుల్లో నిజాంషుగర్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకొని ప్రభుత్వమే నడిపిస్తుందని ఎన్నికల సమయంలో సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని మూడేళ్లు గడుస్తున్నా అమలు చేయక పోవడం బాధాకరమన్నారు. జాయింట్ వెంచర్ భాగస్వామ్యం ఉన్న ప్రభుత్వం, ప్రైవేటు యాజమాన్యం అక్రమ లే ఆఫ్‌ను విధించినా దానిని నిరోధించ కుండా ప్రభుత్వం చోద్యం చూడడం బాధ్యతా రహితమే అన్నారు. 20 నెలలుగా కార్మికులు వేతనాలు లేక వారి కుటుంబాలు ఆకలి బాధలతో అలమటిస్తున్నా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందన్నారు. 2015 నుంచి నిజాం షుగర్స్ రక్షణ కమిటీ అనేక ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వం మౌనంగా ఉండడం దారుణమన్నారు. సహకార రంగంలో నడిచిన సారంగపూర్ షుగర్ ఫ్యాక్టరీ దీర్ఘకాలంగా మూతబడినదానిని కూడా ప్రభుత్వం నడిపించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ నాయకుడు కంజర భూమయ్య, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తాహెర్, కాంగ్రెస్ నాయకులు బంటు బలరాం, భోజన్న, ముప్ప గంగారెడ్డి, మీసాల సుధాకర్‌రావు, ఏఐకేఎంఎస్ నాయకుడు ప్రభాకర్, ఎడ్ల రాము, ఇస్మాయిల్, నూర్జహాన్, పరిరక్షణ కమిటీ కన్వీనర్ వి.రాఘవులు, తదితరులు పాల్గొన్నారు. ధర్నా అనంతరం కలెక్టర్ యోగితారాణాకు నాయకులు వినతిపత్రం అందజేశారు.

'సంస్కృతం ఎంతో ఉన్నతమైన భాష'

నిజామాబాద్ కల్చరల్: జంతువు నుంచి మనిషిని వేరు చేసేది భాష ఆ భాషలో సంస్కృతభాష ఎంతో ఉన్నతమైన భాష అని చంద్రశేఖర్ శర్మ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రైల్వేస్టేషన్ గీతాభవన్‌లో సంస్కృతభారతి వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లా గాయత్రి ధార్మక వేదిక మన బ్రాహ్మణ సమాజ్ ఆధ్వరయంలో సంస్కృత భాష పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ప్రపంచంలో ఉన్న అన్ని భాషలకు సంస్కృతభాష మూలమని అలాంటి భాష నేడు ఆధరణకు నోచుకోవడంలేదని అన్నారు. సంస్కృత భాష పండితులు, రచయిత మేడిచర్ల ప్రభాకర్ మాట్లాడుతూ సంస్కృతం భారతదేశంలో ఎంతో ఆధరణ ఉండేదని నేటి పాశ్చాత్య ఆంగ్ల భాషపై వ్యామోహం వల్ల ఆదరణ కోల్పోతుందన్నారు. అనంతరం మేడిచర్ల ప్రభాకర్‌ను శాలువ, జ్ఞాపికతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్కృత పండితులు డాక్టర్ దీపక్, ప్రకాశ్‌శర్మ, రవిశాస్త్రి, డాక్టర్ వెంకన్నగారి జ్యోతి, సౌమ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

పొన్నం దీక్షకు జిల్లా నేతల మద్దతు

నిజామాబాద్ అర్బన్: కరీంనగర్‌లో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరుతూ గత నాలుగు రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు మంగళవారం జిల్లాకు చెందిన పలువురు కాంగ్రెస్ నేతలు మద్దతు పలికారు. దీక్ష స్థలి వద్ద టీపీసీసీ కార్యదర్శి నరాల రత్నాకర్, ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ తదితరులు మద్దతు తెలిపారు. పోలీసులు దీక్షను భగ్నం చేసి పొన్నంను ఆసుపత్రికి తరలించగా ఆసుపత్రి వద్ద నగర అధ్యక్షుడు కేశ వేణు, బీసీ సెల్ అధ్యక్షుడు నాగరాజు, తదితరులు మద్దతు తెలిపారు.

వైభవంగా రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు

నిజామాబాద్ కల్చరల్: సుభాష్‌నగర్‌లోని రాఘవేంద్ర స్వామి ఆలయంలో రాఘవేంద్ర స్వామి 348వ ఆరాధనోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం వేద పండితుల వేదమంత్రోచ్చరణలమధ్య అర్చకుడు శేషాచార్యులు, నిర్మాల్య పూజను జరిపారు. స్వామికి మన్యసూప్తసహిత, ఫల పంచామృతాభిషేకాన్ని, తులసి అర్చన, కవచాలంకరణ, వేదమంత్ర పుష్పాన్ని నిర్వహించారు. సాయంత్రం భక్తులు ఆలయ ప్రాంగణంలో సామూహిక విష్ణు సహస్రనామ పారాయణం, భక్తి గీతాలాపన జరిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి ప్రతినిధులు చౌడీ నరసింహారావు, అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

రేపు వ్యవసాయ మార్కెట్ బంద్

ఖిల్లా: ఈ నెల 10న సీఎం జిల్లా పర్యటనలో భాగంగా శ్రీరాంసాగర్ (పోచంపాడ్)కు విచ్చేస్తున్నారు. దానిని పురస్కరించుకుని ఈ నెల 10న గురువారం వ్యవసాయ మార్కెట్‌ను బంద్ పాటించడం జరుగుతుందని వ్యాపారులు. కార్మిక విభాగం తెలిపారు. బంద్ సందర్భంగా ఎటువంటి వ్యాపార లావాదేవీలు ఉండవు. రైతులు దీనిని దృష్టిలో పెట్టుకుని తమ తమ ఉత్పత్తులను తీసుకుని రావొద్దని వారు తెలిపారు. రైతులకు జరుగుతున్న ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకోవాలని వారు కోరారు.

.. బ్రాహ్మణ మహా సమ్మేళనం

నిజామాబాద్ కల్చరల్: బ్రాహ్మణుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పరిగిలో బ్రాహ్మణ మహా సమ్మేళనం జరుగనున్నట్లు జిల్లా బ్రాహ్మణ ప్రతినిధి తెలిపారు. ఉదయం 10గంటలకు ఈ సమ్మేళనం పరిగిలోని కొవ్వల అనంతరెడ్డి గార్డెన్‌లో జరగనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ అధ్యక్షులు కేవీ రమణ చార్యులు, తెలంగాణ ప్రభుత్వ అధికార ప్రతినిధి సముద్రాల వేణుగాపాలచార్యులు, దేవదాయ శాఖ కమిషనర్ శివశంకర్‌లు హజరుకానున్నట్లు తెలిపారు.

ఘనంగా మధుమలాంచ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నిజామాబాద్ అర్బన్: బోధన్ మధుమలాంచ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం రాత్రి నగరంలో ఘనంగా జరిగింది. 1994 పదో తరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఒక చోట చేరి పాత జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులంతా 23 సంవత్సరాల అనంతరం కలవడం ఆనందంగా ఉందని విద్యార్థులు అన్నారు. విదేశాల్లో ఉన్న మిత్రులతో లైవ్ స్ట్రీమింగ్ ద్వారా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



మధుమలాంచ పూర్వ విద్యార్థులు వీరే

అమరవీరుల స్ఫూర్తి యాత్ర వాల్ పోస్టర్‌ల ఆవిష్కరణ

నిజామాబాద్ అర్బన్: ఈ నెల 11, 12వ తేదీల్లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలలో జరిగే అమరవీరుల స్ఫూర్తియాత్రను జయప్రదం చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం నగరంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో తెలంగాణ అమరవీరుల స్ఫూర్తియాత్ర వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. కామారెడ్డి జిల్లా బస్వాపుర్ నుంచి నిజామాబాద్ వరకు యాత్ర జరుగుతుందని కలెక్టరేట్ గ్రౌండ్‌లో బహిరంగసభ జరుగుతుందన్నారు. జిల్లాలోని నాయకులు, తెలంగాణ వాదులు, ప్రజలు బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పంచరెడ్డి చరణ్, లాల్‌సింగ్, జైత్‌రాం, అనిల్, పెద్దిసూరి, రఘురాం, రాజాగౌడ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వర్షేష్టి సప్తాహ యజ్ఞం

నిజామాబాద్ కల్చరల్: లోక కల్యాణార్థం ఆర్య సమాజ్ ఆధ్వర్యంలో ప్రారంభమైన పర్షేష్టి వేద సప్తాహయజ్ఞం పండగరోజు భక్తి శ్రద్ధల మధ్య కొనసాగింది. ఆచార్య వేదమిత్ర యజ్ఞ తంతును నిర్వహించగ ఆచార్య నరేంద్ర వేదపఠనం చేశారు. భక్తులు యజ్ఞ గుండంమీద కూర్చుని యజ్ఞ కృతిని అత్యంత భక్తిశ్రద్ధలతో చేశారు. అనంతరం నిత్య పూర్ణాహుతిని నిర్వహించి భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ధనాలకోటి వెంకట్‌నర్సయ్య గుప్త, ప్రణవ్‌కుమార్‌శర్మ, పద్మ, దోమల గంగాధర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



యజ్ఞం నిర్వహిస్తున్న దృశ్యం

'అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి'

నిజామాబాద్ అర్బన్: తమ గ్రామం నుంచి మూడు నెలలుగా నాళేశ్వర్ గ్రామం నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు పనుల కోసం ఇసుక రవాణా చేశారని దాని వల్ల మా గ్రామంలో బోర్లు, పంట పొలాల్లోని బోర్లు ఎత్తిపోయి ఇబ్బందులు పడుతున్నామని కావున మా గ్రామం నుంచి అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయాలని మంగళవారం కలెక్టరేట్‌కు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఇసుక టిప్పర్ల వల్ల గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు పాడై పోయాయని మా సమస్యలను పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలని గ్రామస్థులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

'ముంపునకు గురైన రైతులకు నష్టపరిహారం అందించాలి'

పెద్దబజార్: శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ కింద ముంపునకు గురైన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని శ్రీ రాంసాగర్ ముంపు బాధితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గడ్డం వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్ట్ నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలంలో ప్రవహించే గోదావరి (దక్షిణగంగా) నదిపై కట్టబడ్డ అతిపెద్ద ప్రాజెక్ట్ అని అన్నారు. ఈ ప్రాజెక్ట్ కింద జిల్లాలో ఉన్న 42, అదిలాబాద్‌లో ఉన్న 56 గ్రామాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ముంపునకు గురయ్యాయన్నారు. శ్రీరాంసాగర్ ముంపు గ్రామాల రైతులకు నష్టపరిహారం చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో శంకర్ పాల్గొన్నారు.

'శ్మశాన వాటికను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి'

నిజామాబాద్ అర్బన్: గుండారం గ్రామంలో మాదిగ కులస్థుల శ్మశానవాటిక స్థలాన్ని కొంతమంది కబ్జా చేశారని వారిపై చర్యలు తీసుకుని తమ స్థలాన్ని ఇప్పించాలని కొరుతూ మంగళవారం గ్రామ మాదిగ కులస్థులు కలెక్టరేట్‌కు వచ్చారు. నగరానికి చెందిన ఒక వ్యక్తి తమ శ్మశాన వాటిక స్థలాన్ని కబ్జా నుంచి చేయాలని చూస్తున్నాడని కావునా కబ్జా నుంచి తమ స్థలాన్ని కాపాడాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

ఎనిమిదో రోజుకు చేరిన ఎస్పీఎం కార్మికుల సమ్మె

సుభాష్‌నగర్ : విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని నిర్వహిస్తున్న సమ్మె 8వ రోజుకు చేరింది. మంగవారం పవర్ హౌజ్ కాంపౌండ్‌లో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్పీఎంలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతు కేంద్రాల్లో పనిచేస్తున్న రిపేర్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని ఈఎస్ఐ, ఈపిఎఫ్ సంబందంలేకుండా క్రమబద్ధీకరించాలని అన్నా రు. రెగ్యూలరైజేషన్ చేయుచున్న 24వేల పోస్టుల్లో ఎస్పీఎంలను కలపాలన్నారు.



బంగారం ధరలు

బిస్కెట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,700
ఆర్నమెంట్ బంగారం	10 గ్రాములకు	రూ. 29,300
వెండి	10 గ్రాములకు	రూ. 410



సినిమా గైడ్ నిజామాబాద్

లలితమహల్ : డీజే - 11.15, 2.15, 6.15, 9.15
అశోక్ : దర్శకుడు 11.15, 2.15,6.15, 9.15
నటరాజ్ : జబ్ హారీ మీట్ సెజల్ (హిందీ)- 11.15, 2.15, 6.15, 9.15
విజయ్ : ఫిదా - 11.15, 2.15, 6.15, 9.15
శ్రీదేవి : నక్షత్రం - 11.15, 2.15, 6.15, 9.15
దేవి : గౌతమ్‌నంద - 11.15, 2.15, 6.15, 9.15
తిరుమల : జబ్ హారీ మీట్ సెజల్ (హిందీ)
(11.15, 2.15. 6.15, 9.15)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్
స్క్రీన్ 1 : నక్షత్రం-10.35,
ఫిదా - 1.35, 4.30, 7.25 10.20
స్క్రీన్ 2 : దర్శకుడు- 10.50, 4.35
నక్షత్రం - 1.30, 7.30, 10.30
స్క్రీన్ 3 - జబ్ హారీ మీట్ సెజల్
(10.40, 4.20,10.10)
గౌతమ్ నందా- 1.20, 07.15

- నిజామాబాద్ అర్బన్

ఎంపీడీవో కార్యాలయంలో రాఖీ పండుగ

నిజామాబాద్ రూరల్: మండల పరిషత్ కార్యాలయంలోని సిబ్బంది రాఖీ పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. మంగళవారం కార్యాలయ సిబ్బంది, ఐకేపీ, ఉపాధి హామీ సిబ్బంది ఎంపీడీవో సంజీవ్‌కుమార్, సూపరింటెండెంట్, ఈవోపీఆర్‌డీలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది అంతా ఒకే కుటుంబంలా మెలగాలని, సోదర భావంతో పనులు చేస్తూ ఆరోగ్యకర వాతావరణం నెలకొల్పాలని అధికారులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవ్, ఈవో పీర్డీ సుబ్రహ్మణ్యం, ఏపీఎం డి.పద్మ, సూపరింటెండెంట్, అకౌంటెంట్, కంప్యూటర్ ఆపరేట్లు, ఐకేపీ సిబ్బంది ఉన్నారు.

ఇంటర్వ్యూ

8900 మంది కూలీలకు జాబ్ కార్డులు



ఎన్.తులసీరాం, ఏపీవో, ధర్పల్లి

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎన్ని జాబ్ కార్డులను పంపిణీ చేశారు?

ఏపీవో: మండలంలో 8900 మంది కూలీలకు జాబ్ కార్డులను పంపిణీ చేయగా ప్రస్తుతం 5400 మంది కూలీలు పని చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి: కూలీలకు ప్రస్తుతం డబ్బులను ఏ విధంగా చెల్లింపులు చేస్తున్నారు?

ఏపీవో: పోస్టాఫీసులలో కూలీ డబ్బుల చెల్లింపుల్లో జాప్యం జరు గుతున్న నేపధ్యంలో కేంద్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా చెల్లించాలని నిర్ణయం తీసుకుంది. ఇకపై కూలీ డబ్బులను బ్యాంకు ద్వారా చెల్లించేందుకు ఆరు గ్రామాలను ఎంపిక చేశాం.

ఆంధ్రజ్యోతి: హరితహారం కింద ఎన్ని మొక్కలను నాటారు?

ఏపీవో: మూడో విడత హరితహారం పథకం కింద ఇప్పటి వరకు 4లక్షల 90 వేల మొక్కలను నాటాం. తమ మండలానికి 7లక్షల 20వేల మొక్కలు నాటేందుకు టార్గెట్ కాగా, టేకు మొక్కలు మండలానికి రాకపోవడంతో కొంతమేర జాప్యం జరిగింది. ఈ జాప్యాన్ని పూరించేందుకు అటవీప్రాంతంలో ఇతర మొక్కలను నాటుతున్నాం.

ఆంధ్రజ్యోతి: మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేస్తున్నారా?

ఏపీవో: రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలకు ట్రీ గార్డులను ఏర్పాటు చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వ్యక్తిగత మరుగుదొడ్లు ఎంత శాతం పూర్తయ్యాయి?

ఏపీవో: మండలంలోని 18 గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు 92 శాతం మేర పూర్తయ్యాయి. మిగతా నిర్మాణాలను త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. - ధర్పల్లి

పాఠశాలలకు యూనిఫాం పంపిణీ

నిజామాబాద్ రూరల్: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు యూనిఫాంలు పంపిణీ చేశారు. మంగళవారం రూరల్ మండల ఇన్‌చార్జి ఎంఈవో రాజగంగారెడ్డి రూరల్ మండల పాఠశాలల ఉపాధ్యాయులకు దుస్తులను అప్పగించారు. మండలంలోని 30 ప్రాథమిక పాఠశాలలకు, మోపాల్ మండలంలో 31 ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సరిపడా దుస్తులు పంపిణీ చేశారు. దుస్తులు అందజేసిన ఉపాధ్యాయులు ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు దుస్తులు అందజేస్తారని తెలిపారు.

పరిపాలనా భవనం ఎదుట కాంట్రాక్టు అధ్యాపకుల నిరసన

డిచ్‌పల్లి: తెలంగాణ విశ్వవిద్యాలయంలో పలు డిపార్ట్‌మెంట్‌లో పనిచేసిన కాంట్రాక్టు ఉద్యోగులను అన్యాయంగా తొలగించడం తగదని వెంటనే వారందరిని తిరిగి ఉద్యోగాల్లో తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తెలంగాణ యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట ధర్నా చేసి ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నియామకాల్లో అక్రమాలు జరిగితే తామెందుకు బాధ్యులమవుతామని ఉద్యోగాల్లో నుంచి అన్యాయంగా తొలగించడం వల్ల తమ కుటుంబాలు వీధినపడ్డాయని వాపోయారు. తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రిజిస్ట్రార్ విద్యావర్ధినికి వారు వినతిపత్రం అందజేశారు.



టీయూలో నిరసన తెలుపుతున్న కాంట్రాక్టు అధ్యాపకులు

పేదలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్: ఎమ్మెల్యే బాజిరెడ్డి

మోపాల్: పేదలకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నారని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ అన్నారు. మంగళవారం మోపాల్ మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం కింద మంజూరైన 51వేల రూపాయల చొప్పున 73 మందికి తన నివాసంలో చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మోపాల్ తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, ఆర్ఐ నారాయణ, మోపాల్ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్యామముత్యంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కళావతి, సునీత, సంజీవ్, సాయిరెడ్డి, గణపతి, ఎంపీటీసీలు రాములు, ముప్పశ్రీనివాస్‌రెడ్డి, దండునర్సయ్య, లక్ష్మి, సిర్పూర్ ఉపసర్పంచ్ సుమన్, మాజీ ఎంపీటీసీ రఘు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీనివాస్‌రావు, నగేశ్వర్‌రావు, ఉమాపతిరావు, రూరల్ టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్, ఆయా గ్రామాల కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

'సీఎం బహిరంగ సభను విజయవంతం చేయాలి'

నిజామాబాద్ రూరల్: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవం కోసం ఈ నెల 10న నిర్వహించనున్న బహిరంగ సభకు కార్యకర్తలను పెద్దఎత్తున సమీకరించాలని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ నాయకులకు సూచించారు. మంగళవారం బ్యాంక్ కాలనీలోని ఆయన నివాసంలో రూరల్, మోపాల్ మండల సర్పంచ్‌లు, పార్టీ అధ్యక్షులతో బాజిరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంతోష్, బాజిరెడ్డి జగన్, పాల్దా పవన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్

బెటాలియన్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు



బెటాలియన్‌లో హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలిస్తున్న కమాండెంట్

డిచ్‌పల్లి: తెలంగాణ ఏడో పోలీస్ బెటాలియన్‌లో మంగళవారం సాయంత్రం ఈ నెల 10న ముఖ్యమంత్రి రాక సందర్భంగా బెటాలియన్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను కమాండెంట్ సాంబయ్య, సీఐ తిరుపతి, ఎస్సై నరేందర్‌రెడ్డిలు పరిశీలించారు. బెటాలియన్‌లో హెలిప్యాడ్ ఏర్పాటు ద్వారా శాంతిభద్రతల సమస్య బాగుంటుందనే ఉద్దేశంతోనే అధికారులు బెటాలియన్ లో హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తుంది.

'ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలి'

మోపాల్: పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు మోపాల్ తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి శ్యాం మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ కొన్నేళ్ల నుంచి ఉద్యమాలు చేస్తున్న పాలకులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు ఉన్నారు.

ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన లింబాద్రి

డిచ్‌పల్లి: టీయూ రిజిస్ట్రార్‌గా పనిచేసిన ఆర్. లింబాద్రి ఇటీవలే ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్‌గా నియామకమైనట్లు తెలిసింది. మంగళవారం ఈ మేరకు ఉన్నత విద్యామండలి వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తనపై విశ్వాసంతో వైస్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన సీఎం కేసీఆర్ మంత్రి కడియం శ్రీహరిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్థిక మంత్రి ఈటలను కలిసిన ముదిరాజ్‌లు

ధర్పల్లి: ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను మంగళవారం జిల్లా ముదిరాజ్ మహాజన సంఘం అధ్యక్షుడు ఇమ్మడి గోపి ఆధ్వర్యంలో కలిశారు. జిల్లా కేంద్రంలో గల అతిథి గృహం లో ఈటెలను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ఈ సంద్భంగా మంత్రి దృష్టికి తెచ్చారు. చేపల చెరువుల్లో సభ్యత్వంతో పాటు ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి బీసీఏలోకి మార్చడంతో పాటు పలు సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించేందుకు కృతనిశ్చయంతో ఉందని మంత్రి హామీ ఇచ్చినట్లు ఇమ్మడి గోపి చెప్పారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు జిల్లాలోని ముదిరాజ్‌లు అందరూ తరలివెళ్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు విఠల్, గంగాదాస్, శ్రీనివాస్, రవి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం మంత్రి ఈటలకు వినతి

డిచ్‌పల్లి: మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘ సభ్యుల కోసం కల్యాణ మండపానికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను సంఘం ప్రతినిధులు మంగళవారం కోరారు. నిజామాబాద్‌లో ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఉన్న మంత్రిని ముదిరాజ్ సంఘం ప్రతినిధులు గోపి, విఠల్, చిన్నసాయిలు, అశోక్, చిన్నయ్య, బాబు, నరేష్, భూమన్న, సాయిలు కలిసి సన్మానించి సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందజేశారు. ముదిరాజ్‌ల అభ్యున్నతి కోసం పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వ అసైన్డ్‌మెంట్ భూములు ముదిరాజ్‌లకు అప్పగించే విధంగా చొరవ చూపాలని ముదిరాజ్ సంఘ ప్రతినిధులు మంత్రిని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు.



మంత్రి ఈటలను సన్మానిస్తున్న ముదిరాజ్ సంఘ సభ్యులు

'నాటిన మొక్కలను సంరక్షించాలి'

డిచ్‌పల్లి: మండలంలో హరితహారం కార్యక్రమంలో నాటిన మొక్కలను సంరక్షించాల్సిన బాధ్యత ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులపై ఎంతైనా ఉందని ఎంపీడీవో మర్రి సురేందర్ సూచించారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఎంపీడీవో మాట్లాడారు. మొక్కలకు నీరుపోయడంతో పాటు మొక్కలను మూగజీవాలు ధ్వంసం చేయకుండా ముళ్లకంచెలను నాటాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు మురికి కాలువల శుభ్రత, రక్షిత ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసే విధంగా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్, కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

.. విద్యార్థులకు అవగాహన

సిరికొండ : నాటిన మొక్కలను కాపాడి మానవ మనుగడకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరతూ సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు,మాటల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. కో ఆర్డినేటర్ రాజేందర్ నాయకత్వాన కళాకారులు సిరికొండ హైస్కూల్లో మంగళవారం ఏర్పాటు చేసి సమావేశంలో కళకారులు హరతహారం, మరగుదొడ్ల నిర్మాణాలు చేసుకుని ఉపయోగించడం వల్ల సమాజానికి వ్యక్తిగతంగా మనకు ఎతో మేలు చేసుకున్న వారమవుతామని ఈ విషయం తల్లిదండ్రులకు చెప్పాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం సీతాదేవీ పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్ జాతీయ పోటీలకు సిరికొండ విద్యార్థి ఎంపిక

సిరికొండ: ఈ నెల 9 నుంచి 11 వరకు నెల్లూర్ లో జరిగే జాతీయ సాఫ్ట్‌బాల్ పోటీలకు సిరికొండకు చెందిన జి.ప్రతాప్‌రెడ్డి ఎంపికయ్యారు. జాతీయ సాఫ్ట్‌బాల్ (అండర్-10) పోటీలలో జాతీయ స్థాయిలో జరిగే సాఫ్ట్ బాల్ క్రీడల పోటీలో పాల్గొనె రాష్ట్ర జట్లుకు ప్రతాప్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తారని సిరికొండ సత్యశోధక్ పాఠశాల ప్రిన్స్‌పాల్ ఆర్.నర్సయ్య తెలిపారు. తమ పాఠశాల విద్యార్థి జాతీయ పోటీలకు ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్ నర్సయ్యతో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టాలి'

నవీపేట: ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశ పెట్టాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కార్య దర్శి మానికోళ్లగంగాధర్ మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే వంద రోజుల్లో నే ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని బీజేపీ హామీ ఇచ్చిందని వెంటనే కేంద్రప్రభుత్వం తమ హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాములు, జీవన్, గంగాధర్, సతీష్, సాయిలు, రంగయ్య, రవిచందర్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

రోడ్లపై చిరుతిండ్లు తినడంతోనే అపెండిక్స్



డాక్టర్ రవీందర్, శస్త్రవైద్యనిపుణులు, ఏరియా ఆసుపత్రి, బోధన్

ఆంధ్రజ్యోతి: పిల్లల్లో అపెండిక్స్ రావడానికి కారణం ఏమిటీ?

డాక్టర్: అపెండిక్స్ పిల్లల్లో ఎక్కువగా వస్తుంది. సమయానికి భోజనం చేయకుండా మాంసపు పదార్థాలు, రోడ్లపై చిరు తిండ్లు ఎక్కువగా తినడం వల్ల అపెండిక్స్ వస్తుంది.

ఆంధ్రజ్యోతి: ఇటీవల కాలంలో ఎటువంటి ఆపరేషన్లు ఎక్కువ చేశారు?

డాక్టర్: ఇటీవల కాలంలో అపెండిక్స్ ఆపరేషన్లు ఎక్కువ అయ్యాయి. 9సంవత్సరాల నుంచి 15సంవత్సరాల లోపు పిల్లలకు అపెండిక్స్ ఎక్కువగా వస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి: శస్త్ర చికిత్సల విభాగంలో అత్యాధునిక పరికరాలు ఉన్నాయా?

డాక్టర్: శస్త్ర చికిత్స విభాగంలో సరిపడా అవసరమగు అత్యాధునిక పరికరాలున్నాయి.

ఆంధ్రజ్యోతి: శస్త్ర చికిత్స అనంతరం అత్యవసర మందులు ఉన్నాయా?

డాక్టర్: ఆసుపత్రిలో మందులు సరిపడ ఉన్నాయి. శస్త్ర చికిత్సల సమయంలో అత్యవసర మందులు అవసరమైతే కొనుగోలు చేస్తాం. -బోధన్ రూరల్

ఎస్సారెస్పీ పూర్వ వైభవానికే పునరుజ్జీవం



మాట్లాడుతున్న రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్

● లక్ష ఎకరాలకు నీటిని అందించడం కోసం వేలకోట్లు
● రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్

బోధన్: జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పూర్వ వైభవాన్ని తీసుకొచ్చేందుకే పునరుజ్జీవం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రిఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం బోధన్ పట్టణ శివారులోని ఏఆర్‌గార్డెన్స్‌లో నిర్వహించిన నియోజకవర్గ టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశానికి మంత్రి ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలోని పదిజిల్లాల్లో పంటలు పండించడంలో నిజామాబాద్ జిల్లాలో ముందంజలో ఉందన్నారు. తెలంగాణ సాధన ఉద్యమంలో నిజామాబాద్ జిల్లా కీలక పాత్ర పోషించిందన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నీళ్లతో నిండితే రెండు పంటలు పండుతాయన్నారు. ఇంజనీర్లకు రాని ఆలోచన ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వచ్చిందని అందుకే ప్రాజెక్టుల పునరుజ్జీవం కార్యక్రమం చేపడుతున్నారన్నారు. ప్రతి ఎకరానికి నీరు అందేలా తెలంగాణను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యే షకీల్, ఎమ్మెల్సీ వీజీ గౌడ్, జడ్పీచైర్మన్ దఫేదార్‌రాజు, డీసీసీబీ చైర్మన్ గంగాధర్‌పట్వారీ, మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య, సునీ తాదేశాయ్, వెంకటేశ్వర్ రావు దేశాయ్, అబీద్‌సోఫీ, ముంతాజ్‌కరీం, బుద్దె రాజేశ్వర్, సాలూరషకీల్, పాలే వార్‌సాయినాథ్, అశోక్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మంత్రి చేతులు మీదుగా చెక్కుల పంపిణీ

బోధన్: బోధన్ ఎమ్మెల్యే షకీల్ స్వగృహంలో మంగళవారం కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్ధిదారులకు మంత్రి ఈటల చెక్కుల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే షకీల్, డీసీసీబీ చైర్మన్ గంగాధర్ పట్వారీ, మున్సిపల్ చైర్మన్ ఆనంపల్లి ఎల్లమయ్య, సునీతా దేశాయ్, వెంకటే శ్వర్ రావు దేశాయ్, అబీద్ సోఫీ, ముంతాజ్‌కరీం, రాజేశ్వర్, అశోక్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'ముదిరాజ్‌లకు ప్రభుత్వం అండగా ఉంటుంది'

ఎడపల్లి: ముదిరాజ్‌లకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం బోధన్‌లో జరిగే కార్యక్రమానికి వెళ్తున్న ఆయనకు ఎడపల్లి, జానకంపేట గ్రామాలలో మండలంలోని వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ముదిరాజ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసు కెళ్లాలని ఆయనను కోరారు. ఏఎంసీ చైర్మన్ శేఖర్‌రాజు, టీఆర్ఎస్ నాయకులు ముదిరాజ్ సంఘం నాయకులు రాంచందర్, మల్లేష్, బొజారాం,పాల్గొన్నారు.

'నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని తెరిపించాలి'

బోధన్: నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులను ఆదుకోవాలని బోధన్ ఎమ్మెల్యే షకీల్ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్‌ను కోరారు. మంగళవారం బోధన్‌లోని ఏఆర్‌గార్డెన్స్‌లో నియోజకవర్గ టీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. నిజాంషుగర్స్ ఫ్యాక్టరీని తెరిపించి కార్మికులను ఆదుకోవాలన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే మంత్రి ఈటెలను కోరారు.

'ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

కోటగిరి: ప్రభుత్వ సంక్షేమ పథకాలను కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోటగిరి గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు, విండో ఉపాధ్యక్షుడు కూచిసిద్దు పేర్కొన్నారు. కోటగిరి మండల కేంద్రంలో నిర్వహించిన మంగళవారం టీఆర్ఎస్ పార్టీ గ్రామ విస్తృత స్థాయి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వసంక్షేమ పథకాల అమలును ఇంటింటికీ తీసు కెళ్లేందుకు కార్యకర్తలు ప్రచారం చేయాలన్నారు. సర్పంచ్ స్వరూప, బీ ర్యాగ్‌గంగాధర్, భీమాసాయిరెడ్డి, అరవింద్, లక్ష్మణ్, రాములు పాల్గొన్నారు.

బస్టాండ్ రోడ్డును బాగు చేయాలంటూ తహసీల్దార్‌కు వినతి

వర్ని: మండల కేంద్రంలోని బస్టాండ్ రహదారులను బాగుపర్చాలని కోరుతూ మంగళవారం కులవివక్ష వ్యతిరేకపోరాట సంఘం ఆధ్వర్యంలో వర్ని తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. బస్టాండ్‌లోకి వెళ్లేదారులు చినుకు పడితే చిత్తడిగా మారుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే బస్టాండ్ రహదారి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. కేవీపీఎస్ వర్ని మం డల శాఖ కన్వీనర్ అనిల్, నాగయ్య, సీఐటీయూ నాయకులు నన్నేసాబ్ పాల్గొన్నారు.

'ఫకీరాబాద్‌లో సీసీరోడ్ల నిర్మాణాలను చేపట్టాలి'

నవీపేట: మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని ఫకీరాబాద్‌లో సీసీరోడ్ల నిర్మాణాలకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలోని పలు వీధులు చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారుతున్నాయని అధికారులు స్పందించి గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అలాగే పలు వార్డులలో సీసీడ్రైనేజీల నిర్మాణాలు చేపట్టాలని గ్రామస్థులు కోరారు.

'వీఆర్వోల సమస్యలు పరిష్కరించాలి'

వర్ని: వీఆర్వోల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వర్ని తహసీల్దార్‌కు వర్ని మండల వీఆర్వోలు వినతిపత్రం అందజేశారు. వీఆర్వోల సంఘ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి,వర్ని మండల వీఆర్వోలు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వీఆర్వోల వినతి

ఎడపల్లి: వరంగల్ జిల్లాలో వీఆర్వోపై అధికారుల ఒత్తిడి కారణాన్ని నిరసిస్తూ ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం ఎడపల్లి తహసీల్దార్ లతకు వీఆర్వోలు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు ఫుల్‌సింగ్, సతీష్, బోజన్న, లక్ష్మణ్, తదితరులున్నారు.

'తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివి'

బోధన్‌రూరల్: తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటివని ఐసీడీఎస్ సీడీపీవో లలితాకుమారి అన్నారు. మంగళవారం బోధన్ మండలంలోని ఆచన్‌పల్లి గ్రామ పంచాయతీలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె తల్లిపాల అవశ్యకత గురించి వివరించారు. సర్పంచ్ వీరభద్రరావు, ఉపసర్పంచ్ నయీం, సాలూర పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

'నాటుసారా నిషేధానికి కృషి చేయాలి'

వర్ని: నాటుసారా నిషేధానికి గిరిజనవాసులు కృషి చేయాలని ఎక్సైజ్ సీఐ రాములు అన్నారు. వర్ని మండలంలోని అంతపూర్‌తండాలో సా టుసారా విక్రయాలు మానేసిన శోభ కుటుం బానికి ప్రభుత్వం ద్వారా మంజూరైన ఆటో ను ఆయన అందజేశారు. ఎక్సైజ్ ఎస్సై విజయ్, తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

బోధన్‌టౌన్: కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పల్లెగంగారెడ్డి అన్నారు. పట్టణంలోని ఈరిగేషన్ అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన బీజేపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బూత్‌లెవల్ స్థాయిలో ప్రతి కార్యకర్త బీజేపీ పార్టీని బలోపేతం చేయాలన్నారు.బీజేపీ రాష్ట్ర నాయకులు నరసింహారెడ్డి, డాక్టర్ శివప్ప, సుభాష్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

నీళ్లు లేనిచోట ప్రాజెక్టులు కట్టి కోట్లు దోచుకున్నారు



మాట్లాడుతున్న మంత్రి పోచారం

● కాంగ్రెస్, టీడీపీలపై మంత్రి పోచారం విమర్శలు

బోధన్: గత ప్రభుత్వాలు నీళ్ల లేనిచోట ప్రాజెక్టులు డిజైన్ చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారని రాష్ట్ర వ్యవసాయశాక మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్, టీడీపీలపై మండిపడ్డారు. మంగళవారం బోధన్ ఏఆర్‌గార్డెన్స్‌లో టీఆర్ఎస్ నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. పోచంపాడ్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునర్జీవన సభకు పెద్దఎత్తున రైతులు పార్టీనాయకులు, కార్యకర్తలు తరలి రావాలన్నారు. నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రపంచంలోనే మొట్టమొదటి సాగునీటి ప్రాజెక్టు అని 1932లో మంజీరనదిపై నిజాంపాలకులు నిర్మించారని గుర్తు చేశారు. నిజాంసాగర్ కింద రెండు పంటలు పుష్కలంగా గతంలో పండేవని నేడు ఆయకట్టు రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. గత ప్రభుత్వ హయంలో 9వేల కోట్లతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును ప్రారంభించారని 8వేల కోట్లను ఖర్చు చేశారని దీని వల్ల కాంట్రాక్టర్ల జేబులు నిండాయి కాని ఒక ఎకరానికి కూడా నీరందలేదన్నారు. తెలంగాణ వచ్చాక సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్ల ద్వారా సర్వే చేయించి నీరు పుష్కలంగా ఉండే చోట ప్రాణహిత నది నీటిని మళ్లించేందుకు కంకనం కట్టుకున్నారన్నారు. ప్రాజెక్టుల రీడిజైన్‌తో తెలంగాణ సస్యశ్యామలం కానుందన్నారు. గత ప్రభుత్వాలు సాగునీటి రంగాలను నిర్వీర్యం చేయడం వల్ల కరువలు, రైతు ఆత్మహత్యలు, వలసలు జరిగాయన్నారు. పోచంపాడ్ బహిరంగసభకు భారీ ఎత్తున రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మంత్రి ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే షకీల్, ఎమ్మెల్సీ వీజీగౌడ్, జడ్పీచైర్మన్ దఫెధర్‌రాజు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

'అన్ని రాష్ట్రాలకూ తెలంగాణ ఆదర్శం'

రుద్రూరు: భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు తెలంగాణ రాష్ట్రమే ఆదర్శమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రుద్రూరు మండల కేంద్రంలోని వైస్ ఎంపీపీ సంజీవ్ రెడ్డి నివాసంలో ఐదుగురు లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను మంత్రి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అన్ని రాష్ట్రాలు ఆదర్శవంతంగా తీసుకుంటున్నాయని అన్నారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నారోజిగంగారాం, కోటగిరి జడ్పీటీసీ శంకర్, కోటగిరి, రుద్రూరు మండలాల అధ్యక్షులు పత్తి లక్ష్మణ్, ఎజాజ్‌ఖాన్, మార్కెట్‌కమిటీ ఉపాధ్యక్షుడు మేకవీర్రాజు, రుద్రూరు సొసైటీ చైర్మన్ పత్తిరాము, టీఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు కొడెశంకర్, మైనార్టీ మండల అధ్యక్షులుసయ్యద్, నాయకులు షహబాజ్‌ఖాన్, మొద్దులనర్సయ్య పాల్గొన్నారు.

లెన్స్‌స్టోరీ

రహదారులపై మేకల సంచారాన్ని నివారించరూ..



రహదారిపై గుంపులుగా మేకల సంచారం

బోధన్‌టౌన్: బోధన్ పట్టణంలోని అనీసానగర్ వద్ద బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై మేకల సంచారం అధికమవుతుంది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేకల సంచారంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మేకల సంచారాన్ని నివారించాలని వాహనదారులు కోరుతున్నారు. -బోధన్ రూరల్

'తగ్గెల్లి గ్రామానికి బస్సు నడిపించాలి'

బోధన్‌రూరల్: బోధన్ మండలంలోని తగ్గెల్లి గ్రామానికి బస్సులను సమయానికి నడిపించాలని భారతీయ విద్యార్థిసేన ఆధ్వర్యంలో మంగళవారం డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బీవీఎస్ అధ్యక్షుడు లోకేష్‌గౌడ్ మాట్లాడుతూ తగ్గెల్లి గ్రామానికి బస్సులు సమయానికి రాకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అనంతరం ఆర్టీసీ డిపో సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. బీవీఎస్ నాయకులు సచిన్, రమేష్, భజరంగి, రంజిత్, గంగాధర్, అన్వేష్ పాల్గొన్నారు.

'గొర్రెలను విక్రయిస్తే చర్యలు తప్పవు'

కోటగిరి: ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న గొర్రెలను విక్రయిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ విఠల్ హెచ్చరించారు. కోటగిరి తహసీల్ కార్యాలయంలో మంగళవారం గొల్లకుర్మలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సబ్సిడీని రీకవరిచేస్తామని పేర్కొన్నారు. ఎండీవో అతరుద్దీన్, ఆర్ఐ.కృష్ణదత్తు, కుర్మెసంఘం నాయకులు ఈరుగొండ పాల్గొన్నారు.

13వ రోజుకు చేరిన మధ్యాహ్న భోజన ఏజెన్సీల దీక్ష

నిజామాబాద్ అర్బన్: తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన ఏజెన్సీలు చేస్తున్న రిలే దీక్షలు మంగళవారానికి 13వ రోజుకు చేరాయి. ఈ దీక్షకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తాహెర్ బిన్ హందాన్, నాయకులు ముప్ప గంగారెడ్డి, భోజన్న, బంటు బలరాం, మీసాల సుధాకర్‌రావు, సీఐటీ యూ నాయకులు రమేష్‌బాబు మద్దతు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా వెట్టి చాకిరి చేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ నాయకులు గంగాధరప్ప, చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

వర్షాలు సమృద్ధిగా కురవాలనే సుదర్శన మహా యజ్ఞం



కె.వినోద్‌కుమార్ ఆచార్యులు, అర్చకుడు, నిజామాబాద్

ఆంధ్రజ్యోతి: సుదర్శన మహా యజ్ఞ ఉద్దేశం ఏమిటి?

అర్చకుడు: శ్రీమహావిష్ణువు ఆయుధాల్లో సుదర్శనంకి ప్రత్యేక ఉంది. అలాంటి సుదర్శన యజ్ఞంతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో ప్రజలు చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ యజ్ఞాన్ని నిర్వహించడం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: ఏ రోజు నుంచి ఆలయంలో యజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ?

అర్చకుడు: చక్రంగుడి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈ నెల 10వ తేదీన అంకురార్పణం జరుగుతుంది. 11వ తేదీన అగ్ని ప్రతిష్ఠ సుదర్శన యజ్ఞ కార్యక్రమం ప్రారంభమవుతుంది.

ఆంధ్రజ్యోతి: ఎన్ని రోజులపాటు యజ్ఞ కార్యక్రమం జరుగుతుంది ?

అర్చకుడు: యజ్ఞ కార్యక్రమం 21 రోజుల పాటు జరుగుతుంది. ఇందులో భాగంగా మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు, సహస్త్ర కలశాభిషేకం, లక్ష్మి నృసింహస్వామి కల్యాణం జరుగుతుంది.

ఆంధ్రజ్యోతి: కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలంటే ఎలా ?

అర్చకుడు: కార్యక్రమంలో పాల్గొన దలచిన భక్తులు నేరుగా ఆలయానికి వచ్చి కార్యక్రమంలో పాల్గొనవచ్చు. సుదర్శన మహాయజ్ఞంతో భక్తులకు దుఖాలు తొలగిపోయి, కోరిన కోరికలు నెరవేరుతాయి. **- నిజామాబాద్ కల్చరల్**

'బీసీలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలి'

ఇందూరు: చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు, ప్రమోషన్‌లలో ఉద్యోగులకు రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బీసీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్ కల్పించనున్నారు. ఉద్యోగుల ప్రమోషన్‌లలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బీసీ కమిషన్‌కు చట్టబద్దత కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు లక్ష్మీనారాయణ, ప్రసాద్, వినోద్‌కుమార్, దేవేందర్, శంకర్, రేవంత్ పాల్గొన్నారు.



హౌసింగ్‌బోర్డు కాలనీలోని మట్టి రోడ్డు

జర దేఖో..



అధ్వానంగా మారిన మురుగు కాలువ

సమస్యల సుడిగుండంలో కంఠేశ్వర్ హౌసింగ్ బోర్డు కాలనీ

◆ అపరిశుభ్రతకు నెలవుగా మారిన కాలనీ ◆ దశాబ్దాలు గడుస్తున్నా మట్టిరోడ్లే దిక్కు

ఇందూరు: సమస్యలకు నిలయంగా శివారుకాలనీలు మారుతున్నాయి. కాలనీలు ఏర్పడి దశబ్దాలు గడుస్తున్నప్పటికి నగర శివారు కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన ఊసేలేదు. దీంతో ప్రజలు నిత్యం అవస్థలు పడుతున్నారు. కాలనీలో హౌసింగ్‌బోర్డు ద్వారా ఇళ్లు నిర్మించి ఇచ్చినప్పటికి కాలనీలో ప్రతీ నిత్యం అష్టకష్టాలు పడుతూ సమస్యలతో సావాసం చేస్తున్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఒకటో డివిజన్ పరిధిలోగల హౌజింగ్‌బోర్డు కాలనీలో మౌలిక సదుపాయాలైన రోడ్లు, మురుగు కాలువలు, వీధి దీపాలు, తాగునీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేటికి కాలనీలో పెద్దపెద్ద భవనాలు నిర్మాణం చేసుకుని నివాసం ఉంటున్నప్పటికీ మట్టిరోడ్లే దర్శనమిస్తున్నాయి. కాలనీలో తాత్కాలికంగా భవనయ జమానులు నిర్మించుకున్న మురికి కాలువలు తప్ప కార్పొరేషన్ తరపున మురికి కాలువల నిర్మాణం చేపట్టడం లేదు. దీంతో నివాస గృహాల నుంచి వెలువడుతున్న ము రుగునీరు ప్రవాహానికి అవసరమైన డ్రైనేజీలు లేకపోవడంతో కాలనీలో ఎక్కడికక్కడే మురికి నీరు నిలిచిపోతుంది. నిలిచిన నీటి మడుగులలో దోమలు, ఈగలు విషపూరిత కీటకాలు ఆవాసం ఏర్పర్చుకొంటున్నాయి. పరిసరాలు అపరిశుభ్రతకు నెలవుగా మారి, ప్రజలు రోగాల భారిన పడుతున్నారని కాలనివాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీలో పారిశుధ్య పనులు జరగక తాత్కాలికంగా ఏర్పాటు చేసిన కచ్చా కాలువలు సైతం చెత్తా చెదారంతో గుంతలుగా మారి వర్షాకాలంలో వాహనాలు, కాలనీవాసుల రాకపోకలకు ఆటంకం ఏర్పడుతున్నాయని వాపోతున్నారు. ఇళ్ల వద్ద పిచ్చిమొక్కలు మొలిచి పరిసరాలు అపరిశుభ్రంగా మారిన పట్టించుకునే వారు కరువయ్యారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. కాలనీలో కొన్నిచోట్ల వీధిలైట్లు సైతం వెలగడంలేదని రాత్రిపూట చీకటి మయంగా మారడంతో భయంభయం మధ్య భిక్కుభిక్కుమంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఇప్పటివరకు కార్పొరేషన్ ద్వారా కాలనీకి తాగునీరు అందించే పైప్ లైన్‌లు ఏర్పాటు చేయలేక పోవడంతో రక్షిత మంచినీరు అందని ద్రాక్షలా మారిందంటున్నారు. అధికారులు, పాలకులు పట్టించుకుని కాలనీలో సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.



కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాం..

కాలనీలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి తనవంతుగా ప్రయత్నిస్తున్నాం. కాలనీలో రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. ఎంపీ సహకారంతో రూ. 30 లక్షలతో మీటర్ రోడ్లు నిర్మించాం. కార్పొరేషన్ పరిధిలోకి గత కొన్ని సంవత్సరాల క్రితం వచ్చింది. గత ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ సహకారంతో 20 లక్షల పనులు చేయించారు. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు వేయించాను. మురికి కాలువలు నిర్మించడం జరిగింది. వివిధ ప్రాంతాల్లో అవసరమైన పనులు దశల వారీగా చేయించడానికి కృషి చేస్తాను.

- లావణ్యరెడ్డి, ఒకటో డివిజన్ కార్పొరేటర్



'దివ్యాంగుల సమస్యలను పరిష్కరించండి'

ఇందూరు: దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ మహిళా అధ్యక్షురాలు సుజాత సూర్యవంశీ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం కల్పించాలన్నారు. చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ శాఖలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. 3వేల రూపాయల పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంత్యోదయ పథకం ద్వారా వికలాంగులకు రేషన్‌కోటాను పెంచాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇస్తున్న మాదిరిగా దివ్యాంగులకు ఐదెకరాల సాగు భూమిని కేటాయించాలని కోరారు. కేజీ నుంచి పీజీ విద్యను వికలాంగులకు సైతం ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగుల సంక్షేమ శాఖలో ఏర్పడిన ఖాళీలను దివ్యాంగులతోనే భర్తీ చేయాలన్నారు. ప్రతీ ప్రభుత్వ కార్యాలయాల్లో బదిలీలు, అందులతో వికలాంగుల పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆరోపించారు. శారీరక వికలాంగులతో సైతం పోస్టులను భర్తీ చేయాలన్నారు. తమ హక్కుల సాధన కోసం ఐక్యమత్యంగా పోరాటం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట అరుణ్‌కుమార్, అడి మూలం సతీష్‌కుమార్, జి.రాములు నారాయణ, నాగయ్య, కె.రాములు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సుజాత సూర్యవంశీ

18న సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సభ



మాట్లాడుతున్న లక్ష్మణ్‌గౌడ్

ఇందూరు: తెలంగాణ ప్రాంత వీరులలో అగ్రగణ్యుడైన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలను ఈ నెల 18న నిర్వహించనున్నామని ఉత్సవ కమిటీ కన్వీనర్ చెరుకు లక్ష్మన్‌గౌడ్ అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 367వ జయంతిని జిల్లాకేంద్రంలోని న్యూఅంబేద్కర్ భవన్‌లో ఘనంగా జరుపుతామన్నారు. ఢిల్లీ సుల్తాన్‌లను, గోల్కొండ నవాబులను ఎదిరించి ప్రజల మాన ప్రాణాలను కాపాడిన ధైర్యశాలి పాపన్నగౌడ్‌ను ఆధర్శంగా తీసుకోవాలన్నారు. ఆయన జయంతిని ప్రభుత్వం అధికారికంగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ వీజీగౌడ్ హజరవుతారన్నారు. జిల్లాలోని గౌడ కులస్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కో-కన్వీనర్ శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌గౌడ్, రూరల్ గౌడ సంఘం అధ్యక్షుడు పర్షగౌడ్, మోపాల్ మండల అధ్యక్షుడు నర్సాగౌడ్, రాజాగౌడ్, శ్యాంసుందర్‌గౌడ్, నారాగౌడ్, మధుసూధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.